తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

RNI NO.TELTEL / 2013 /50370

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 31.05.2026 | సంపుటి : 12 సంచిక : 311 | పేజీలు : 12 వెల : రూ. 4/-

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698




రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను

## ఉదయంపూట నిర్వహించాలి

మండుటెండల నేపథ్యంలో అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

2లో



## ఇటు ఎండలు.. అటు వడగాలులు

**తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్**

**హైదరాబాద్(జనంసాక్షి):** తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో తెలంగాణలోని పలు జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో ఇవాళ తీవ్ర వడగాల్పులు వీచే అవకాశముందని హెచ్చరించింది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు నిజామాబాద్, సిద్దిపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఇవాళ ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

మోటర్లకు మీటర్లు బిగించం

# ఉచిత విద్యుత్ ఇవ్వకుంటే.. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చెయ్యం



ఇస్తే మీరు పోటీచేయకుండా ఉంటారా?

- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ సవాల్
- రైతుల ముసుగులో లబ్ధికి కేసీఆర్ రాజకీయ ఎత్తుగడలు
- ధాన్యం కొనుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం
- కొనకపోతే బీజేపీ ఎంపీల ఇళ్లముందు ధాన్యం పోస్తాం
- హరీశ్ భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదని ఎద్దేవా

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ది కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని సిఎం రేవంత్ సవాల్ విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం

మిగతా 2లో..


## మా బంధం బలమైనది

మహేశ్‌కుమార్‌ది, నాది సక్సెస్‌ఫుల్ జోడీ

**వచ్చే పదేళ్లూ ఇలానే కలిసి పనిచేస్తాం: సీఎం రేవంత్**

హైదరాబాద్ (జనంసాక్షి) : పీసీసీ అధ్యక్షుడు, తనది విజయవంతమైన కాంబినేషన్ అని, తమ నేతృత్వంలో అన్ని ఎన్నికలను గెలిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధిస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. మహేశ్ కుమార్ గౌడ్‌కు మంచి పదవి వస్తుందని రేవంత్ మనసులో మాట చెప్పారు. ఇక 2034

మిగతా 2లో..



# పేదవాడి ఇంటి వద్దకే ప్రజాప్రభుత్వ పథకాలు

**పట్టణ పేదలకు సీఎం రేవంత్ రెడ్డి కానుక ఇందిరమ్మ ఇళ్లు**

- తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం
- ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
- ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు మంత్రులుపొంగులేటి, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్‌లు శంకుస్థాపన



హైదరాబాద్(జనంసాక్షి): పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. శనివారం బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30-40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజకవర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మూడు కార్పొరేషన్ల

మిగతా 2లో..

# అన్నివర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది

- రేవంత్, రాహుల్‌లకు గుణపాఠం చెపుదాం: కేటీఆర్
- ఒక్క ఏడాది ఆగండి, కాంగ్రెస్‌కు మిత్తితో చెల్లిద్దాం
- బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపు



ముషీరాబాద్, మే 30 (జనంసాక్షి): తెలంగాణ నిరుద్యోగ విద్యార్థి యువతకు యూత్ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసంపై రాహుల్ గాంధీని నిలదీయాలని తెలంగాణ యువతకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ముషీరాబాద్ నియోజకవర్గానికి రాహుల్ గాంధీని తీసుకువచ్చి అడ్డగోలు హామీలిచ్చి, వారందరినీ మోసం చేసిన విషయాన్ని రేవంత్ రెడ్డికి కేటీఆర్ గుర్తు చేశారు. రాహుల్

మిగతా 2లో..

## రైతుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం



- రాష్ట్రంలో అధ్వానంగా ధాన్యం సేకరణ
- దళారీలు, అధికారులు, ప్రభుత్వం మధ్య రైతులు నలిగిపోతున్నారు : కిషన్‌రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాటమాడుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ధాన్యం సేకరణ అధ్వానంగా ఉందన్నారు. దళారీలు, అధికారులు, ప్రభుత్వం మధ్య రైతులు నలిగిపోతున్నారని

మిగతా 2లో..



రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పలగూడ నార్సింగ్ గ్రామాల పరిధిలోని ముష్కిన్ చెరువు ..

ఎఫ్‌టీఎల్ పరిధిలో జరిగిన ఆక్రమణలు తొలగిస్తున్న హైడ్రా సిబ్బంది



## హైడ్రా మరో భారీ ఆపరేషన్

**ముష్కిన్ చెరువులో కబ్జాలకు గురైన రూ. 5500 కోట్ల విలువైన భూమి కాపాడుతూ ఫెన్సింగ్ ఏర్పాటు**

రాజేంద్రనగర్, మే30(జనంసాక్షి): రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పలగూడ నార్సింగ్ గ్రామాల పరిధిలోని ముష్కిన్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో జరిగిన ఆక్రమణలను హైడ్రా శనివారం తొలగించింది. చెరువు మధ్యలో కట్ట నిర్మించి, అభివృద్ధి పేరుతో చెరువు ఎగువ భాగంలోని 35.10 ఎకరాల భూమిని ఆక్రమించే ప్రయత్నాలను అడ్డుకుంది. స్థానికుల ఫిర్యాదుల మేరకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టింది. గ్రామ రికార్డుల ప్రకారం చెరువు విస్తీర్ణం 59.11 ఎకరాలు కాగా, హెచ్ఎండీఏ లెక్కల ప్రకారం 52.20 ఎకరాలు ఎఫ్‌టీఎల్ పరిధిగా నిర్ధారించారు. చెరువు పరిధిలో మట్టి నింపడం, చెత్త వేరు చేసే షెడ్లు ఏర్పాటు చేయడం, గుడిసెలు

మిగతా 2లో..

# కర్ణాటక సీఎంగా డీకే ఎన్నిక లాంఛనమే..

- కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఎన్నిక
- జూన్ 3న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం..?



**బెంగుళూరు(జనంసాక్షి):** కర్ణాటకలో నాయకత్వ మార్పు ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది.

**జూన్ 3న డీకే ప్రమాణస్వీకారం..?**

కర్ణాటక తదుపరి ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ పేరు దాదాపు ఖరారైనట్లు కనిపిస్తోంది. జూన్ మూడున ఆయన సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం 4 గంటలకు విధాన సౌధలో సీఎల్పీ సమావేశం జరగనుంది. ఈ భేటీలో డీకేను శాసనసభా పక్ష నేతగా ఎన్నుకోనున్నారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. వచ్చే బుధవారం శివకుమార్ ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని సదరు వర్గాలు వెల్లడించాయి. ఇక, కొత్త మంత్రి వర్గంలో సిద్ధరామయ్య కుమారుడికి చోటు దక్కే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. కర్ణాటక లో నాయకత్వ మార్పుపై కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ.. సిద్ధరామయ్య ఆ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన రాజీనామాను రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్

మిగతా 2లో..

## ఏసీబీకి చిక్కిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆర్ఐ

- రూ.9 లక్షలు డిమాండ్
- రూ.4 లక్షలు తీసుకుంటుండగా పట్టివేత



హైదరాబాద్(జనంసాక్షి): లంచం కేసులో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. సైబర్ మోసం కేసులో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చకుండా ఉండేందుకు ఓ వ్యక్తిని ఆయన రూ.9 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితుడి నుంచి ఇప్పటికే రూ.5 లక్షలు నగదు తీసుకున్నారు. మిగిలిన రూ.4 లక్షల కోసం బెదిరింపులకు పాల్పడినట్లు ఆయనపై ఫిర్యాదు అందింది. ఈ క్రమంలోనే లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయన్ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఇంట్లో సోదాలు నిర్వహించారు.

## ఎంపీ అభిషేక్ బెనర్జీపై దాడి

**రాళ్లు, కోడిగుడ్లు, చెప్పలలతో దాడి ● ఇదంతా బీజేపీ పన్నాగమం అని ఎంపీ ఆగ్రహం**



కోల్‌కతా(జనంసాక్షి): మమతా బెనర్జీ మేనల్లుడు, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీపై దాడి జరిగింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెలరేగిన హింసాత్మక ఘటనల్లో బాధితులను పరామర్శించేందుకు సోనార్‌పుర్ వెళ్లిన ఆయనపై స్థానికులు రాళ్లు, కోడిగుడ్లు చెప్పులు విసిరారు. కొందరు ఆయనపై చేయి చేసుకున్నారు. అభిషేక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గో బ్యాక్ అంటూ దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. దాడి జరుగుతున్న సమయంలో అభిషేక్ బెనర్జీ హెల్మెట్ ధరించగా.. భద్రతా సిబ్బంది ఆయనకు రక్షణగా నిలిచారు. అనంతరం చిరిగిన చొక్కాతో ఆ ప్రాంతం నుంచి వెళ్లిపోయారు. ఈ క్రమంలో మీడియాతో

మిగతా 9లో..

## పాలకులే హంతకులుగా మారుతున్నారు

- అభిషేక్ బెనర్జీపై దాడిని ఖండించిన మమతా బెనర్జీ
- అభిషేక్ బెనర్జీపై దాడి హేయం
- తీవ్రంగా ఖండించిన ఖర్గే, అఖిలేష్

9లో

## బాల్క సుమన్‌కు 14 రోజుల రిమాండ్

**రెచ్చగొట్టే వ్యాఖ్యల కేసులో అరెస్టు**

**ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూనే ఉంటానన్న బీఆర్ఎస్ నేత**

**హైదరాబాద్(జనంసాక్షి):** సింగరేణి కార్యాలయాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ నమోదైన కేసులో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. సింగరేణి అధికారుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన నాంపల్లి పోలీసులు.. శనివారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వద్ద బాల్క సుమన్ అరెస్టు చేశారు. అనంతరం ఆరున్నర గంటల పాటు విచారించారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టు ముందు ప్రవేశపెట్టగా, జడ్జి రిమాండ్ విధించారు. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీ కీలక నేత బాల్క సుమన్‌ను పోలీసులు

మిగతా 9లో..

పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం

# మళ్లీ మొదటికి?

**ఇరాన్‌తో డీల్‌పై సంతకం చేసేందుకు ట్రంప్ నో**

### అమెరికాకు మళ్లీ యుద్ధం ప్రారంభించే సత్తా ఉంది: హెగ్సెత్

**టెహ్రాన్(జనంసాక్షి):** పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం ఇప్పుడప్పుడే ముగిసేలా కన్పించట్లేదు. ఇరాన్‌తో కాల్పుల విరమణ పొడిగింపు, హర్మూజ్‌లో దిగ్బంధనం ఎత్తివేతకు సంబంధించిన తాత్కాలిక ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయలేదు. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు మళ్లీ మొదటికొచ్చినట్లయ్యింది. ఇరాన్‌తో తాత్కాలిక ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకునేందుకు శ్వేతసౌధం సిచ్యువేషన్ రూమ్‌లో ట్రంప్ తన సలహాదారులతో సమావేశమయ్యారు. దాదాపు రెండు గంటలపాటు వీరి మధ్య చర్చలు జరిగాయి. అయినప్పటికీ.. ఒప్పందంపై ఎలాంటి పురోగతి లేదు. ఈ డీల్‌పై సంతకం చేయకుండానే ట్రంప్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ పరిణామాలపై వైట్‌హౌస్ అధికారి మాట్లాడుతూ.. ఇరాన్‌తో కుదిరే

మిగతా 9లో..



గ్రీన్‌కార్డు నిబంధనలపై అమెరికా

## యూటర్న్

దరఖాస్తు దారులకు ఊరట

9లో



# అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదు

- బాల్క సుమన్ అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

**రామకృష్ణాపూర్, మే 30 (జనంసాక్షి):** ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా అని పట్టణ బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బాల్క సుమన్ అక్రమ అరెస్టును ఖండిస్తూ బొక్కలగుట్ట జాతీయ రహదారిపై నాయకులు శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో 1600 కోట్ల బొగ్గు స్కాం జరిగితే ఈ ప్రాంతం కార్మికుల ఓట్లతో గెలిచిన సుమన్ కార్మికుల పక్షాన మాట్లాడితే అరెస్టులు చేయడం సిగ్గు చెటన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న రేవంత్ సర్కార్ కు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హితవు పలికారు. చెన్నూరు ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రొద్భలంతోనె బాల్క సుమన్ ను అక్రమంగా అరెస్ట్ చేశారని, చెన్నూరు ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ కుమార్, కౌన్సిలర్ వీనంక శ్రీనివాస్, నాయకులు రామిడి కుమార్, జాడీ శ్రీనివాస్, అలుగుల సత్తయ్య, చంద్రమౌళి, రాజు, సతీష్, మహేష్, పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల దోపిడీకి వత్తాసు పలుకుతున్న అధికార యంత్రాంగం

- తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ధ్వజం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోళ్ల తూకంలో తప్ప, తాలు పేరుతో తరుగును తీస్తూ రైతులను నిట్టనిలువునా దోపిడీకి గురి చేస్తూ రైతులను మోసం చేస్తున్న రైస్ మిలర్లపై అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలను తీసుకోకుండా వత్తాసు పలుకుతోందనీ తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు 5 నుంచి 8 కిలోల వరకు తరుగు తీయడం దారుణమనీ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైస్ మిలర్లతో కుమ్మక్కై అన్నదాతలను ఇష్టనుసారంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని ప్రగల్బాలు పలుకుతున్న అధికార యంత్రాంగం కేవలం ప్రకటనలకే పరిమితమవుతూ చేతల్లో రైస్ మిలర్ల దోపిడిని ఏమాత్రం అడ్డుకోకుండా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించకుండా నిమ్మకు నిరీత్తినట్లుగా వ్యవహరిస్తూ రైతుల కష్టాలను, నష్టాలను పట్టించుకోకుండా రైస్ మిలర్ల దోపిడీకి వత్తాసు పలకడం విచారకరమనీ శేర్ నర్సారెడ్డి ధ్వజమెత్తారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండడముతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, సకాలంలో గన్ని సంచులను, హమాలీలను, లారీలను సమకూర్చడములో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. అకాల వర్షాలతో తడిసిన వరి దాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. వరి ధాన్యం కొనుగోళ్లలో క్వింటాలుకు 5 నుంచి 8 కిలోల వరకు తరుగు పేరిట రైతులను దోపిడీకి గురి చేస్తున్న రైస్ మిలర్లపై చర్యలు చేపట్టెందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరా సంబంధాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకొని రైతులకు తగు న్యాయం చేయాలని తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కోరారు.

# గంజాయి విక్రయస్తున్న ముఠా అరెస్ట్

**నూగూర్ వెంకటాపురం మే 30(జనం సాక్షి ):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో నిషేధిత గంజాయి ముఠా ను అదుపు లోకి తీసుకుని అరెస్ట్ చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ప్రకారం స్థానిక ఎస్సై కె తిరుపతి రావు పక్క సమాచారం తో పోలీస్ సిబ్బంది, క్లూస్ టీం పంచుల అందరికి సమాచారం వివరించారు. శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల మధ్యలో ఆరుగురు వ్యక్తులు రెండు మోటార్ సైకిల్లా పై నిషేధిత గంజాయి ని భద్రాచలం నుంచి హైదరాబాద్ తీసుకోని వెళ్లుతున్నారని సమాచారం మేరకు వెంకటాపురం ఊరి బయట వాజేడు రూట్లో కంకల వాగు దగ్గర చూస్తున్నారు. ఇంతలో చర్ల వైపు నుండి రెండు ద్విచక్ర వాహనాలు వస్తూ అనుమాన స్పదంగా కనిపించడం తో వాటిని అపుటకు ప్రయత్నం చేయగా ముందు స్కూటీ పై ఉన్న వ్యక్తులలో వెనుక కూర్చున్న వ్యక్తి పోలీస్ వారిని గమనించి పామాయిలి తోటలోకి పారిపోయినాడని తెలిపారు. పోలీసులను చూసి వెంటనే అప్రమత్తం అయినా మొదటి మోటర్ సైకిల్ స్కూటీ పైన ఉన్న ఇద్దరు వ్యక్తులు వెనుకాల ఉన్న పల్సర్ మోటార్ సైకిల్ పై ఉన్న ముగ్గరు వ్యక్తుల పట్టుకొని విచారణ చేశారు. వారు పారిపోయిన వారి వద్ద నిషేధిత గంజాయి ఉందని అందుకే పోలీస్ వారిని చూసి పారి పోయారని తెలిపారు. ఎస్సై కె తిరుపతి రావు పోలీస్ పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి ఐదు గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వారి వద్ద 3.5 కిలోల గంజాయి, రెండు మోటార్ సైకిళ్ళు ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. నిషేధిత గంజాయి విక్రయస్తున్న వారి వివరాలు..1) వంగ భరత్ తండ్రి సంపత్ కుమార్, వయసు, 24 సంవత్సరాలు, కులం, పద్మ సాలి, వృత్తి,విద్యార్థి, గ్రామం రాయపర్తి, మండలం వరంగల్ జిల్లా.

2) బొడ్డు నవీన్ తండ్రి తిరుపతి, వయసు, 24సంవత్సరాలు, వృత్తి ప్రయివేట్ జాబ్, కులం, మున్నూరు కాపు, గ్రామం కొట్టవాడ, ఆటోనగర్, వరంగల్ జిల్లా.

3)ఎల్లబోయిన సన్నీ తండ్రి సంతోష్( లేటు ), కులం ముదిరాజ్,వృత్తి కూలి, వయసు 22 సంవత్సరాలు,గ్రామం కొట్టవాడ, ఆటోనగర్, వరంగల్ జిల్లా.

4)పొట్లూరి వేణుమాధవ్ఏసంతోష్ తండ్రిభువనేశ్వర్ రావు, వయసు 19 సంవత్సరాలు, కులం: కమ్మ,వృత్తి కూలి, గ్రామం చాల్వాయి, గోవిందరావు పేట మండలం, ములుగు జిల్లా.

5) కొండగొర్ల కోమరయ్య తండ్రి చిన్న లక్ష్మయ్య వయసు : 23 సంవత్సరాలు, కులం :నేతకాని, గ్రామం ఉప్పెడ్ విరాపురం, వెంకటాపురం మండలం,ములుగు జిల్లా, అని పారిపోయిన వ్యక్తి పేరు సచిన్ ఆర్యన్ నివాసం లింగంపల్లి, హైదరాబాద్ గా తెలిపారు. విరు ఒరిస్సా లోని అదం ఏగోపాల్ వద్ద నుండి తీసుకోని వస్తున్నామని తెలపడం జరిగిందని అన్నారు. మీ ప్రాంతం లో నిషేధిత గంజాయి అమ్మిన కొన్న వెంటనే పోలీస్ వారికీ సమాచారం అందించాలని కోరారు.

# సింగరేణి డిస్పెన్సరీ మూత సరికాదు

**ఖమ్మం, మే30 (జనంసాక్షి) :** రామవరం సింగరేణి డిస్పెన్సరీ మూసివేత కుట్రను యాజమాన్యం తక్షణమే విరమించుకోవాలని, ఆస్పత్రిని పునరుద్దరించాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రచార కార్యదర్శి వంగా వెంకట్ డిమాండ్ చేశారు. శనివారం అయన మీడియాతో మాట్లాడుతూ.. రామవరం ప్రాంతంలో నివసిస్తున్న వందలాది మంది సింగరేణి కార్మికులు, మాజీ కార్మికులు, వారి కుటుంబాలతో పాటు కాంట్రాక్టు కార్మికులకు ఈ వైద్యశాల ఎంతో కాలంగా వైద్య సేవలు అందిస్తోందని, ఈ ఆస్పత్రిలో కొత్త వైద్యుల నియామకం చేపట్టకుండా, కేవలం ఇద్దరు స్టాఫ్‌తో మందులు ఇచ్చేలా యాజమాన్యం కుట్రపూరితంగా మార్చిందని మండిపడ్డారు. ఇక్కడ పనిచేసే ఉద్యోగి పదవీ విరమణ పొందడంతో, కొత్తవారిని నియమించకుండా ఆస్పత్రిని ఏకంగా సీల్ చేయడం సరైంది కాదన్నారు. సింగరేణి యాజమాన్యం మొండివైఖరి వీడి తక్షణమే ఇక్కడ వైద్యులను, సిబ్బందిని నియమించి ఆస్పత్రిని యధావిధిగా కొనసాగించాలన్నారు.

# సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కీలక నిర్ణయాలు

- 11 ఎజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించి గ్రీన్ సిగ్నల్
- సిఎంసి భవన నిర్మానానికి 161 కోట్లు మంజూరు




**హైదరాబాద్, మే30 (జనంసాక్షి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన, నగర అభివృద్ధికి సంబంధించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ అధ్యక్షతన, సీఎంసీ కమిషనర్ సృజన ఆధ్వర్యంలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో మొత్తం 11 ఎజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా పలు ప్రధాన రోడ్ల అభివృద్ధి పనులకు స్టాండింగ్ కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జె.జె.నగర్ నుంచి కొంపల్లి వరకు 30 మీటర్ల రోడ్డు అభివృద్ధి పనులకు, అలాగే అమీన్‌పూర్ కమాన్ నుంచి బండం కొమ్ము చెరువు వరకు 45 మీటర్ల రోడ్డు ప్రాజెక్టుకు ఆమోదం తెలిపారు. ఇక సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి ఏఎస్బీఐ సేవల ప్రతిపాదనను కమిటీ ఉపసంహరించుకుంది. ఈ సమావేశంలో అన్నిటికంటే ముఖ్యంగా సీఎంసీ శాశ్వత కార్యాలయ భవన నిర్మాణానికి కమిటీ ఆమోదం తెలిపింది. ఖానామెట్‌లో నిర్మించబోయే ఈ భవనానికి రూ. 161 కోట్లు మంజూరు చేశారు. అలాగే ఖైత్లాపూర్ లో జీ ప్లస్ 8 అంతస్తులతో అధునాతన కార్యాలయ భవనాన్ని నిర్మించనున్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా దీనిని జీ ప్లస్ 12 అంతస్తుల వరకు విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజా సమస్యలు, దరఖాస్తుల వేగవంతమైన పరిష్కారం కోసం టౌన్ ప్లానింగ్ ,ఇంజినీరింగ్ విభాగాలను బలోపేతం చేయాలని కమిటీ నిర్ణయించింది. ఫీల్డ్ తనిఖీలను వేగవంతం చేయడానికి టౌన్ ప్లానింగ్‌లోనూ, మౌలిక సదుపాయాల పనుల పర్యవేక్షణకు ఇంజినీరింగ్ విభాగంలోనూ అదనపు సిబ్బందిని నియమించనున్నారు. పరిపాలనా సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు వీలుగా కన్‌స్టలెన్సీ సపోర్ట్ సర్వీసుల వినియోగానికి కూడా కమిటీ ఆమోదం తెలిపింది. కొత్తగా విలీనమైన యూఎల్బీల్లో దోమల నియంత్రణెళి లక్ష్యంగా ఎంటమాలజీ పైలట్ ప్రాజెక్ట్‌ను చేపట్టనున్నారు. దీని కోసం ఫాగింగ్ మిషన్లు, ఇతర పరికరాల కొనుగోలుతో పాటు సిబ్బంది నియామకానికి ఓకే చెప్పారు. అలాగే నగరంలో చెట్ల నిర్వహణ, ప్రజా భద్రత కోసం 14 బకెట్ ల్యాడర్లను ఏర్పాటు చేయనున్నారు. నగర పచ్చదనం, బయోడైవర్సిటీని పెంచేందుకు రూ. 5.70 కోట్లతో అర్బన్ బయోడైవర్సిటీ కార్యక్రమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.నగరంలో క్రీడా సౌకర్యాల లీజు ధరలు, వాటి కాలపరిమితి సవరణలకు కూడా స్టాండింగ్ కమిటీ ఆమోదం ముద్ర వేసింది.

# విజయవాడ హైవేపై బస్సు దగ్ధం

- తృటిలో తప్పిన పెద్ద ప్రమాదం
- బస్సులో ఉన్న ప్రయాణికులు సురక్షితం



**నల్లగొండ, మే30 (జనంసాక్షి) :** హైదరాబాద్-విజయవాడ హైవేపై మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి సమీపంలో శనివారం తెల్లవారుజామున ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నికి ఆహుతైంది. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న రెయిన్‌బో ట్రావెల్స్‌కు చెందిన బస్సులో మంటలు చెలరేగగా.. ప్రమాద సమయంలో 36 మంది ప్రయాణికులు బస్సులో ఉండగా.. అందరూ సురక్షితంగా బయటపడటంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రయాణ మధ్యలో బస్సు ఇంజన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పరిస్థితిని వెంటనే గుర్తించిన డ్రైవర్ అప్రమత్తమై బస్సును రోడ్డుపక్కన నిలిపివేసి ప్రయాణికులను వెంటనే దిగిపోవాలని హెచ్చరించాడు. దీంతో ప్రయాణికులంతా సురక్షితంగా బయటకు వచ్చారు. అయితే కొద్దిసేపటికే మంటలు బస్సు అంతటా వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించింది. బస్సులో మంటలు చెలరేగడానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.

# వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి


- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి మే 30, (జనంసాక్షి) :** రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎసిసి ప్రాంతంలో గల హనుమాన్ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం దిగుమతి, నిల్వ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ధాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వాసవి, అంబికా సాయి, సప్తగిరి రైస్ మిల్లులతో పాటు సారంగపల్లి, పొన్నారం గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ సతీష్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, ధాన్యం దిగుమతి, సి ఎం ఆర్ ప్రక్రియలను పరిశీలించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసి తరలించిన మొక్కజొన్నలను సైతం గోదాములలో నిలువ చేయాలని తెలిపారు. అనంతరం నస్పూర్ మండలంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహసిల్దార్ సంతోష్ కుమార్ తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖాన స్థలాన్ని కబ్జా చేసి భవన నిర్మాణం

- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం



**మహబూబాబాద్ ప్రతినిధి,మే 30 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని ప్రభుత్వ హాస్పిటల్‌కు చెందిన భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి భవన నిర్మాణం చేపడుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు స్థానిక తహసీల్దార్‌తో పాటు జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని వారు వాపోతున్నారు. గిరిజన సంఘాల ఫిర్యాదుల నేపథ్యంలో కొంతకాలం పాటు నిర్మాణ పనులు నిలిపివేసినప్పటికీ, ప్రస్తుతం రాత్రి వేళల్లో రహస్యంగా తిరిగి నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ భూమిని యథేచ్ఛగా కబ్జా చేస్తుండగా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ హాస్పిటల్ స్థలం ఆక్రమణకు గురికావడం ఆందోళన కలిగించే విషయమని స్థానికులు పేర్కొంటున్నారు. అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి, ప్రభుత్వ భూమిని రక్షించడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడుతారా? అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకుంటారా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

# మక్కల కొనుగోళ్లలో రాష్ట్రంలోనే నిర్మల్ అగ్రస్థానం

- ప్రతిగింజను కొనుగోలు చేస్తాం
- నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**నిర్మల్ బ్యూరో, మే30 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించిన మక్కలు, వరి, జొన్నల కొనుగోళ్లు మరియు రవాణా ప్రక్రియలు వేగంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మే 30 నాటికి జిల్లాలో 1.61 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను కొనుగోలు చేసి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచామని పేర్కొన్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.2,400 ఉండటంతో రైతులు పెద్దఎత్తున కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చారని తెలిపారు. ఇప్పటికే 1.34 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను గోదాములకు తరలించగా, మిగిలిన మక్కలను కూడా త్వరలోనే రవాణా పూర్తి చేయనున్నట్లు చెప్పారు. వర్షాల కారణంగా మకులు దెబ్బతినే అవకాశం ఉన్నందున వాటి రవాణాకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. జిల్లాలో 1.80 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1.08 లక్షల మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేశారు. రోజుకు 6 నుంచి 7 వేల మెట్రిక్ టన్నుల వరి రవాణా కొనసాగుతోందని, మక్కల రవాణా పూర్తైన తర్వాత వరి రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. వర్షాల నేపథ్యంలో ధాన్యం రక్షణ కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని, ఇప్పటివరకు ఒక్క బస్తా ధాన్యం కూడా తడవలేదని తెలిపారు. భారీ వర్షాలు కురిసినా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. అలాగే జిల్లాలో జొన్నల కొనుగోళ్ల కోసం 13 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్వింటాలుకు రూ.3,700 మద్దతు ధరతో 35 నుంచి 40 వేల మెట్రిక్ టన్నుల జొన్నలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. జొన్నల నిల్వ కోసం తగిన గోదాములను సిద్ధం చేశామని, జూన్ 10 లేదా 11 నాటికి కొనుగోళ్లు, రవాణా ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నారు. భారీ స్థాయిలో పంట కొనుగోళ్లు జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలో 1.90 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను అందుబాటులో ఉంచామని, రైతుల పంట భద్రతకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా స్పష్టం చేశారు.



# పదవీ విరమణ పొందిన అధికారులకు సన్మానం

**నిర్మల్, మే 30 (జనంసాక్షి) :** జిల్లా పోలీసు శాఖలో దీర్ఘకాలం విశిష్ట సేవలందించి ఈ నెల 31న పదవీ విరమణ పొందనున్న పోలీసు అధికారులు, గోజ్జ గంగాధర్, సుదర్శన్, గణేశ్ తోపాటు పలువురిని జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల వారిని శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏవో యూనస్ అలీ, ఆర్ఐ రామ్ నిరంజన్ రావు, పోలీసు సిబ్బంది, పదవీ విరమణ పొందుతున్న అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం సభ ఏర్పాట్లపై ఎస్పీల సంయుక్త పరిశీలన



**రెబ్బెన, మే 30( జనం సాక్షి) :** జూన్ 1న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో కెరమెరి మండలం కొత్తగూడలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, రెబ్బెన మండలం కాగజ్ నగర్ రోడ్డు వద్ద నిర్వహించనున్న సభా ఏర్పాట్లను ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం, పార్కింగ్ స్థలాలు, ఎంట్రీ-ఎగ్జిట్ మార్గాలు, భద్రతా ఏర్పాట్లు మరియు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను డ్రోన్ సాయంతో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పర్యటన, సభా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ప్రజల కథే నా ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ



**కాసిపేట మే 30 (జనం సాక్షి) :** మాజీ గవర్నర్ మాజీ కేంద్ర మంత్రి వర్యులు బండారు దత్తాత్రేయ గారి ప్రజల కథే నా ఆత్మకథ, పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని సిసి సింగరేణి గెస్ట్ హౌస్ లో శనివారం నిర్వహించారు. బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా కాసిపేట బిజెపి మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ పుస్తకాన్ని స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ దత్తాత్రేయ రాజకీయ జీవితం సామాన్య ప్రజలతో ఆయనకున్న అనుబంధాన్ని ప్రజాసేవ ఈ ఆత్మీయ పుస్తకాన్ని రూపొందించినట్టు తెలిపారు

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
31 మే 2026

# అన్నదాతకు అన్యాయం

సంపాదకీయం

తెలంగాణ అన్నపూర్ణగా ఎదుగుతున్న తరుణంలో, కేంద్ర ప్రభుత్వ ధాన్యం సేకరణ విధానం రాష్ట్ర రైతాంగంపై తీవ్ర ఆందోళనను నింపుతోంది. తెలంగాణలో పండే ధాన్యంలో కేవలం 38 శాతానికి మించి సేకరించబోమని కేంద్రం తీసుకున్న నిర్ణయం, ఈ ప్రాంత సాగు రంగానికి కోలుకోలేని దెబ్బగా పరిణమిస్తోంది. ఒకవైపు 'ఒకే దేశం-ఒకే మార్కెట్' అని నినదిస్తూనే, మరోవైపు ధాన్యం సేకరణలో రాష్ట్రాల మధ్య చూపిస్తున్న ఈ వివక్షత రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధం. ఉత్తరాది రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా వంటి ప్రాంతాలలో పండే పంటలో నూటికి నూరు శాతం కేంద్రం కొనుగోలు చేస్తూ, తెలంగాణ విషయంలో మాత్రం ఆంక్షలు విధించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు.

దేశ ఆహార భద్రతలో తెలంగాణ పాత్ర కీలకం. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి, నిరంతర విద్యుత్ అందిస్తూ రైతులను ప్రోత్సహిస్తుంటే, కేంద్రం మాత్రం కనీస మద్దతు ధర విషయంలోనూ, సేకరణ లక్ష్యాల విషయంలోనూ మొండి వైఖరిని ప్రదర్శిస్తోంది. పంజాబ్, హర్యానా రైతుల ప్రయోజనాలు కాపాడటం ఎంత ముఖ్యమో, తెలంగాణ రైతుల కష్టం కూడా అంతే విలువైనది. దేశంలో పండించే ప్రతి గింజకూ కేంద్రమే బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది. కేవలం ఒక ప్రాంతానికి అధిక ప్రాధాన్యతనిచ్చి, మరో ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల సమాఖ్య వ్యవస్థ బలహీనపడుతుంది.

ఈ వివక్ష వల్ల రాష్ట్రంలోని రైతులు ప్రైవేటు వ్యాపారుల చేతుల్లోకి వెళ్లి, కనీస మద్దతు ధర లేక నష్టపోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. పెట్టుబడులు పెట్టి, కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం అంటే, అది రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. కేంద్ర ప్రభుత్వం తన విధానాలను సమీక్షించుకోవాలి. ఉత్తరాది రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ నుంచి కూడా పంటను సేకరించాలి. రైతుల మధ్య ప్రాంతీయ విభేదాలు సృష్టించే రాజకీయాలు మానేసి, అన్నదాతను ఆదుకోవడమే ప్రభుత్వాల ప్రాథమిక ధర్మం. తెలంగాణకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని పాలకులు గుర్తించి, సత్వరమే కేంద్రంపై ఒత్తిడి పెంచి రైతుల హక్కులను కాపాడాలి. లేనిపక్షంలో, ఇది దేశవ్యాప్తంగా ఆహార భద్రతపై ప్రభావం చూపడమే కాకుండా, రైతాంగ అసంతృప్తికి దారితీసే ప్రమాదం ఉంది.

## మహనీయులు మార్క్స్ ఎంగెల్స్

చూపినట్టి బాటరా
కార్మిక వర్గ రాజ్య స్థాపనకై
నడుము బిగించిన నోళ్లు వాళ్లు
జీవితాన్ని పణంగా పెట్టిన త్యాగధనులు
వారి పిలుపు ధ్వనించిన వేళయందు
సోషలిజం శాంతి కోసం కలగన్నవారు
జర్మనీ దేశం
ట్రాయారు నగరము మందు
న్యాయవాది కడుపులో
న్యాయమూర్తిగా పుట్టి
ప్రపంచమందు వెలుగొందిన శాంతి స్వప్నికుడా
ఓ కారల్ మార్క్స్.. ఓ ఎంగెల్స్
ప్రపంచ స్థితిగతుల మార్చుటకై
నిత్యం అనునిత్యం ఆలోచించి
ఆలోచనలను పదునెక్కించి కమ్యూనిస్టు
ప్రణాళికను ప్రజలకు అందజేసిన
ఓ ప్రపంచ అక్షర శ్రామికుడా
రష్యాలో ఉదయించి చైనాలో నడయాడి క్యూబా
వియత్నం లో
ప్రజరీల్లి ప్రపంచా శ్రామిక జనానికి విముక్తి
హోదా కల్పించినావు
ఓ మాహానియుడా

రచయిత
**దామరపల్లి నర్సింహ్మా రెడ్డి**

# కార్పొరేట్ లాభాల కోసం దేశ ఆర్థిక వ్యవస్థను బలిపీఠంపై పెట్టారా?

దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని కేంద్ర ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నా, నేలమీద కనిపిస్తున్న వాస్తవాలు మాత్రం పూర్తిగా భిన్నమైన చిత్రాన్ని చూపుతున్నాయి. మార్కెట్‌లోకి వెళ్లిన సాధారణ మనిషికి ధరల దెబ్బ కనిపిస్తున్నది. ఉద్యోగాల కోసం తిరుగుతున్న యువతకు అభివృద్ధి నినాదాల అసలు రూపం అర్థమవుతున్నది. చిన్న వ్యాపారులు మూతపడుతుంటే, రైతులు అప్పుల కష్టాల్లో కూరుకుపోతుంటే, మధ్యతరగతి కుటుంబాలు రోజువారీ ఖర్చులను తగ్గించుకుంటూ బతుకుతుంటే – "భారత్ ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ" అనే ప్రచారం కేవలం గణాంకాల మాయాజాల మా అనే ప్రశ్న తలెత్తడం సహజం.

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభానికి కేవలం అంతర్జాతీయ పరిస్థితులనే కారణంగా చూపించడం వాస్తవాలను దాచిపెట్టడమే. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతున్నాయన్నది నిజమే. కానీ భారత్‌లో ఆర్థిక బలహీనతలు ఈ యుద్ధాలకు ముందే ప్రారంభమయ్యాయి. నోట్ల రద్దు, తడబాటు జీఎస్టీ అమలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, వ్యవసాయం నుంచి చిన్న పరిశ్రమల వరకు కార్పొరేట్ ఆధిపత్యాన్ని పెంచే విధానాలు – ఇవన్నీ కలిపి దేశీయ డిమాండ్‌ను బలహీనపరిచాయి. ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. అదే ఇప్పుడు ఆర్థిక వ్యవస్థకు పెద్ద ప్రమాదంగా మారింది.

దేశంలో నిరుద్యోగం అత్యంత ఆందోళనకర స్థాయిలో ఉంది. ముఖ్యంగా పట్టభద్రులలో, యువతలో ఉద్యోగ సంక్షోభం తీవ్రమైంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) వంటి సంస్థల అంచనాల ప్రకారం యువ నిరుద్యోగం అనేక రాష్ట్రాల్లో 20 శాతం దాటుతున్నది. ఐటీ రంగంలో నియామకాలు మందగించాయి. తయారీ రంగం ఆశించిన స్థాయిలో విస్తరించలేదు. "మేక్ ఇన్ ఇండియా" నినాదం పెద్ద ఎత్తున వినిపించినా, తయారీ రంగం జీడీపీలో వాటా ఆశించినంతగా పెరగలేదు. కోట్లాది ఉద్యోగాలు వస్తాయని చెప్పినా, వాస్తవానికి కాంట్రాక్టు ఉద్యోగాలు, గిగ్ వర్క్, తాత్కాలిక ఉపాధే పెరిగింది.

ఇక ధరల పెరుగుదల ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్నది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, దాని ప్రభావం అన్నిరంగాలపై పడుతున్నది. వంటనూనెలు, పప్పుధాన్యాలు, కూరగాయలు, పాల ఉత్పత్తులు, విద్యుత్ చార్జీలు – అన్నీ సామాన్యుడి సామర్థ్యానికి మించి వెళ్లాయి. ప్రభుత్వం ప్రకటించే రిటైల్ ద్రవ్యోల్బణం ఒక సంఖ్య మాత్రమే. కానీ కుటుంబ బడ్జెట్‌ను నడిపే గృహిణికి అసలు ద్రవ్యోల్బణం మార్కెట్‌లోనే కనిపిస్తున్నది. ఆదాయం పెరగకపోయినా ఖర్చులు పెరుగుతుండటంతో మధ్యతరగతి అప్పులపాలవుతున్నది.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్‌లకు భారీ పన్ను రాయితీలు ఇస్తూనే, సంక్షేమ ఖర్చులను క్రమంగా తగ్గిస్తున్నదన్న విమర్శలు పెరుగుతున్నాయి. 2019లో కార్పొరేట్ పన్ను తగ్గింపుతో లక్షల కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు తగ్గిపోయింది. కానీ అదే సమయంలో విద్య, ఆరోగ్యం, ఉపాధి హామీ వంటి రంగాలకు తగిన స్థాయిలో నిధులు పెరగలేదు. ప్రభుత్వ బ్యాంకుల్లో వేల కోట్ల రూపాయల రుణాలు రైట్ ఆఫ్ అవుతుంటే, రైతు రుణ మాఫీలపై మాత్రం ఆర్థిక క్రమశిక్షణ పేరుతో ఉపన్యాసాలు వినిపిస్తున్నాయి. ఈ విరుద్ధ వైఖరి ఆర్థిక విధానాల అసలు స్వరూపాన్ని బయటపెడుతున్నది.



దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతున్నదన్నది అంతర్జాతీయ సంస్థల నివేదికలతో కూడా స్పష్టమవుతున్నది. ఒకవైపు కోట్లాది మంది ఉచిత ధాన్యంపై ఆధారపడుతుంటే, మరోవైపు కొద్దిమంది బిలియనీర్ల సంపద విపరీతంగా పెరుగుతున్నది. ఇది అభివృద్ధి సమానంగా జరగడం లేదనే సంకేతం. ఆకలి, నిరుద్యోగం, అసమానతలు పెరుగుతున్న సమయంలో స్టాక్ మార్కెట్ సూచీలు పెరగడం మాత్రమే ఆర్థికాభివృద్ధికి సూచిక కాదు.

విదేశీ మారక నిల్వలు తగ్గడం, రూపాయి విలువ పడిపోవడం కూడా ఆర్థిక వ్యవస్థలోని ఒత్తిడిని సూచిస్తున్నాయి. దిగుమతులపై అధిక ఆధారపడటం, ముఖ్యంగా ఇంధన అవసరాల కోసం విదేశాలపై ఆధారపడటం వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో చిన్న మార్పు వచ్చినా దేశీయ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్నది. "ఆత్మనిర్భర్ భారత్" అనే నినాదం వినిపించినా, కీలక రంగాల్లో దిగుమతులపై ఆధారపడే పరిస్థితి మారలేదు.

ప్రభుత్వం ప్రతి సమస్యకు అంతర్జాతీయ పరిస్థితులను కారణంగా చూపుతూ తప్పించుకోవడం ఇక సాధ్యం కాదు. ఎందుకంటే ప్రజలు తమ జీవితాల్లో ఎదుర్కొంటున్న కష్టాలను నేరుగా అనుభవిస్తున్నారు. ఉద్యోగం లేకుండా ఉన్న యువకుడికి జీడీపీ వృద్ధి కథనాలు ఉపయోగం లేవు. పెరిగిన గ్యాస్ ధరతో మళ్లీ కట్టెల పొయ్యి వాడుతున్న మహిళకు అభివృద్ధి ప్రకటనలు ఉపశమనం ఇవ్వవు. రైతుకు పంటకు గిట్టుబాటు ధర లేకపోతే, చిన్న వ్యాపారికి కొనుగోలుదారులు లేకపోతే, ఆర్థిక వ్యవస్థలో ఎక్కడో తీవ్రమైన లోపం ఉన్నట్టే. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలంటే కార్పొరేట్ కేంద్రిత విధానాల నుంచి ప్రజాకేంద్రిత విధానాల వైపు మళ్లాల్సిన అవసరం ఉంది. ప్రజల చేతిలో డబ్బు పెరిగితేనే డిమాండ్ పెరుగుతుంది. డిమాండ్ పెరిగితేనే పరిశ్రమలు విస్తరిస్తాయి. ఉపాధి కల్పన, వ్యవసాయ బలోపేతం, చిన్న మధ్యతరగతి పరిశ్రమలకు రక్షణ, ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం, విద్యా-ఆరోగ్య రంగాల్లో భారీ పెట్టుబడులు – ఇవే స్థిరమైన ఆర్థికాభివృద్ధికి పునాదులు. లేకపోతే ప్రకటనల్లో మాత్రమే వెలిగే అభివృద్ధి, నేలమీద ప్రజల జీవితాల్లో చీకట్లను మరింతగా పెంచే ప్రమాదం ఉంది.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

## ఇంతకంటే..!

మీకు ఏసమస్యలొచ్చినా
రాంభజనలుచేసుకోండి!
రాముడు దేవుడు
ఆయనే పరిష్కరిస్తాడు!
మేము చట్టసభల్లో
సుంకాలువేసే పనిలో
నిమగ్నమై ఉంటాము
రాముడిగుళ్ళుకడతాం!
ఏ సమస్యలు ఉండవు
అంతా రామమయం!
గుళ్ళలో అన్నదానాలు!
స్వీకరించండిప్రసాదాలు!
భక్తితోపెట్టేది పట్టెడైనా
సుఖసంతోషదాయకం!
ఆకలుండదుదాహముండదు
భక్తిలో మునిగిపోతే!
కూలీనాలీచేసుకోండి!
అవసరమైతేముష్టెత్తండి!
శరీరాలు అమ్ముకోండి!
రాముణ్ణినమ్ముకోండి!
మీకైనామాకైనారాముడే!
పొదుపుగా జీవించండి!
పన్నులుమాత్రంచెల్లించండి!
మేముదేశాలన్నీతిరుగుతాం .
మీకోసం అప్పులుతెస్తాం
ప్రజాస్వామ్యం వద్దు
మతరాజ్యం ముద్దు
రాజ్యాంగమే రద్దు!
చిల్లరి వేషాలువేస్తాం !
పాముల్ని ఆడిస్తాం !
ఎలకల్ని పడతాం
మోళీచేసి బ్రతకేస్తాం !
అందరికి చదువెందుకు?
సూద్రులకు ఆసలొద్దు!
స్త్రీలకు వంటిల్లు చాలు
ఇదే మన భారతీయం!
ఇలా బ్రతికేయండి
పైన రాముడున్నాడు
క్రింద మేమున్నాము-మా
ఆశీర్వచనాలున్నాయి !
జీవితమూన్నాళ్ళముచ్చట
ఇంతకంటే ఏం కావాలి!
కడుపునిండాలన్నాపండాలన్న
నవగ్రహాలున్నాయి!
నిండిస్తాం పండిస్తాం
మాకు చాకిరీలు చేస్తే
పుణ్యలోకాలుపంపిస్తాం!
ఏంకావాలి?ఇంతకంటే!

-తమ్మినేని అక్కిరాజు, హైదరాబాద్

# బ్యాంకులు స్టాక్ మార్కెట్ లేని నూతన వ్యవస్థ ఆవశ్యకత

*బ్యాంకులు లేనపుడు రాజ్యాలు ప్రభుత్వాలు నడిచాయి. స్టాక్‌మార్కెట్ సంకెళ్ల నుండి మానవ శ్రమకు విముక్తితోనే దోపిడీ, ధరల పెరుగుదల పూర్తిగా తగ్గిపోతుంది.*



ప్రపంచంలో ఇంత సైన్స్ టెక్నాలజీ, ఉత్పత్తి, మార్కెటింగ్, కమ్యూనికేషన్, రవాణా సౌకర్యాలు పెరిగినప్పటికీ మూడింట రెండు వంతుల ప్రజానీకం పేదరికం లో ఎందుకు బతకాల్సి వస్తున్నది? ప్రపంచ వ్యాప్తంగా ఎందరో మేధావులను ఈ వాస్తవం కలవర పెడుతున్నది. ఎవరికి తోచిన పరిష్కారాలు వారు ప్రచారం చేస్తున్నారు . ప్రపంచ ప్రఖ్యాత ఆర్థిక మేధావి సి.కె. ప్రహ్లాద్ 2007లో రాసిన "ది ఫార్చ్యూన్ ఎట్ ది బాటమ్ ఆఫ్ ది పిరమిడ్" పుస్తకంలో ఒక చేదు నిజాన్ని ప్రపంచం ముందుంచారు. ప్రస్తుత ప్రపంచ మార్కెట్ వ్యవస్థ, టెక్నాలజీ మరియు ఆర్థిక ప్రమాణాలు ఇలాగే కొనసాగితే, ఎంత అభివృద్ధి జరిగినా ప్రపంచ జనాభాలో మూడింట రెండొంతుల మంది శాశ్వతంగా పేదరికంలోనే మగ్గిపోతారు అని ఆవేదన చెందారు. తక్కువ లాభాలు, కాస్త తక్కువ క్వాలిటీతో ఎక్కువ ఉత్పత్తి చేస్తే పిరమిడ్ అట్టడుగున వున్న ప్రజలకు కూడా అవి అందుబాటులోకి వస్తాయని ప్రతిపాదించారు.

ప్రస్తుత 'ఫైనాన్స్ క్యాపిటలిజం' (ఆర్థిక పెట్టుబడిదారీ విధానం) శ్రమను గౌరవించదు. అది కేవలం డబ్బుతో డబ్బును సృష్టించే ఊహాజనిత వ్యాపారం. బ్యాంకులు, స్టాక్ మార్కెట్లు ,ద్వారా డబ్బును సృష్టించి, సమాజంలోని అత్యధిక శాతం ప్రజల శ్రమను కొద్దిమంది క్రోనీ క్యాపిటలిస్టుల చేతుల్లోకి చట్టబద్ధంగా బదిలీ చేస్తున్నాయి.

దీనికి అంతిమ పరిష్కారమే "సార్వభౌమ విశ్వసనీయ నమూనా" . ఈ నమూనా ఏ ఒక్క పౌరుడిని కూడా మార్కెట్ లోభత్వానికి బలి కానివ్వదు. దేశ ఆర్థిక ప్రగతిని స్టాక్ మార్కెట్ సూచీలతో కాకుండా, పౌరుల నిజమైన జీవన ప్రమాణాల ఆధారంగా కొలుస్తుంది. ఈ విప్లవాత్మక నమూనాను సామాన్యుడికి సైతం సులభంగా అర్థమయ్యేలా నాలుగు సమగ్ర అంశాలపై ఇక్కడ చర్చిద్దాం.

**1: విశ్వవ్యాప్త గృహ నిర్మాణం**

నేడు సమాజంలో 'ఇల్లు' అనేది మనిషి ప్రాథమిక అవసరం కాదు, అదొక పెద్ద వ్యాపార వస్తువు. బ్యాంకు లు సృష్టించే కృత్రిమ అప్పుల వల్ల భూముల ధరలు, ఇళ్ల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఒక సాధారణ మధ్యతరగతి లేదా పేదవాడు ఇల్లు కొనాలంటే తన జీవితకాల సంపాదనను బ్యాంకులకు ఈఎంఐ ల రూపంలో, వడ్డీల రూపంలో దోచిపెట్టాలి. ముప్పై ఏళ్ల పాటు బ్యాంకుకు బానిసగా బతకాలి. ఇల్లు లేని వారు అద్దెలు కట్టలేక నగరాల శివార్లలో, మురికివాడల్లో మగ్గిపోతున్నారు. టెక్నాలజీ ఎంత పెరిగినా ఇళ్ల ధరలు ఎందుకు తగ్గడం లేదు? ఎందుకంటే మార్కెట్ లాభం కోసం కృత్రిమ కొరతను సృష్టిస్తోంది.

**2. సార్వభౌమ నమూనా పరిష్కారం (ది సొల్యూషన్):**

ఈ నమూనాలో గృహాన్ని ఒక మార్కెట్ సరుకుగా చూడరు. ప్రతి పౌరుడికి/కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించడం సార్వభౌమ వ్యవస్థ (రాజ్యం) యొక్క ప్రాథమిక బాధ్యత.

లాభాపేక్ష లేని వికేంద్రీకృత నిర్మాణాలు: ప్రైవేట్ బిల్డర్లు, దోపిడీ రియల్ ఎస్టేట్ మాఫియా స్థానంలో స్థానిక సహకార సంఘాలు , ప్రభుత్వ ఇంజనీరింగ్ విభాగాలు రంగం లోకి దిగుతాయి. లేని డబ్బును అప్పుగా ఇచ్చే బ్యాంకులు ఉండవు కాబట్టి, కృత్రిమంగా భూముల ధరలు పెరిగే అవకాశమే లేదు.

ఆధునిక సాంకేతికత – ఉమ్మడి సంపద: అత్యాధునిక నిర్మాణ సాంకేతికతను ఉపయోగించి, అత్యంత వేగంగా, తక్కువ ఖర్చుతో, భూకంపాలను తట్టుకునే నాణ్యమైన ఇళ్లను ప్రభుత్వం నిర్మిస్తుంది. టెక్నాలజీ ఇక్కడ బిల్డర్ల లాభాల కోసం కాదు, ప్రజల వ్యయాన్ని తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

యాజమాన్య హక్కుల సరళీకరణ: ఇల్లు అనేది కేవలం నివసించడానికి మరియు కుటుంబ భద్రతకు మాత్రమే. దానిని తిరిగి మార్కెట్లో అమ్ముకుని ఊహాజనిత లాభాలు గడించడానికి (Speculation) వీల్లేదు. ఒక కుటుంబానికి ఒక గౌరవప్రదమైన ఇల్లు శాశ్వతంగా కేటాయించబడుతుంది. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండటం వల్ల, వారి నెలవారీ ఆదాయంలో సగానికి పైగా ఆదా అవుతుంది. అద్దెలు, ఈఎంఐల భయం లేకపోవడం వల్ల ఆ సంపద పిల్లల చదువుకు, ఆరోగ్యంపై ఖర్చు అవుతుంది. పిరమిడ్ అడుగున ఉన్న వ్యక్తికి నివాస భద్రత లభించిన రోజే సమాజంలో సగభాగం పేదరికం నశిస్తుంది.

**సంపూర్ణ ఆహార భద్రత మరియు సార్వభౌమ వ్యవసాయం :**

ప్రస్తుత మార్కెట్ వ్యవస్థలో ఆహారం కూడా ఒక వ్యాపారంగా మారింది. గ్లోబల్ కార్పొరేట్ సంస్థలు విత్తనాలు, ఎరువులు మరియు ఆహార సరఫరా గొలుసును నియంత్రిస్తూ ధరలను శాసిస్తున్నాయి. పంట పండించే రైతు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నాడు. కొనే వినియోగదారు డు అధిక ధరలతో సగం కడుపుతో పడుకుంటున్నాడు. మధ్యలో ఉన్న క్రోనీ క్యాపిటలిస్టులు, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలు కోట్ల లాభాలు అర్జిస్తున్నాయి. సూపర్ మార్కెట్లలో ఆహారం కుళ్లిపోయినా పారేస్తారు కానీ, ఆకలితో ఉన్న పేదవాడికి ఇవ్వరు. ఎందుకంటే మార్కెట్ నియమం ప్రకారం 'లాభం' రానిదే సరుకు కదలదు.

**సార్వభౌమ ధాన్య శాలలు**

ప్రతి గ్రామం మరియు నగరంలో అత్యాధునిక శీతల గిడ్డంగి వసతులు ఉంటాయి. ఏ ఒక్క పౌరుడూ ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో 'యూనివర్సల్ ఫుడ్ సెక్యూరిటీ' విధానం ద్వారా ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం, పాలు, కూరగాయలు నిరంతరాయంగా అందుబాటులో ఉంచబడతాయి. ఆహార రంగం నుండి సరుకు బ్రాండింగ్, ప్యాకేజింగ్ పేరిట జరిగే మోసాలు మరియు కృత్రిమ మార్కెట్ ధరల నియంత్రణ తొలగిపోతుంది. సమాజంలో మాల్‌న్యూట్రిషన్ (పోషకాహార లోపం) అనే మాటే వినిపించదు. ఆరోగ్యకరమైన ఆహారం లభించడం వల్ల సమాజం శారీరకంగా పటిష్టంగా మారుతుంది.

**గ్యారంటీ ఉపాధి మరియు శ్రమ సార్వభౌమత్వం**

టెక్నాలజీ మానవ శ్రమ భారాన్ని తగ్గించడానికే, ఉద్యోగాలు తీసేయడానికి కాదు. కార్ల్ మార్క్స్ నాడే చెప్పినట్లు పెట్టుబడిదారీ విధానానికి ఎప్పుడూ కొంతమంది నిరుద్యోగులు (=వంవతీజవ చాతీఎం శీట ఝఎశీతీ) కావాలి. నిరుద్యోగం ఎంత ఎక్కువ ఉంటే, ఉన్న ఉద్యోగులను అంత తక్కువ జీతాలతో, ఎక్కువ గంటలు పనిచేయించుకుని దోపిడీ చేయవచ్చు. నేడు ఐటీ రంగం నుండి ఉత్పాదక రంగం వరకు ప్రతిచోటా వస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) మరియు ఆటోమేషన్ సాంకేతికతను కార్మికులను తొలగించడానికి, కంపెనీల ఖర్చులు తగ్గించుకోవడానికి వాడుతున్నారు. ఫలితంగా టెక్నాలజీ పెరిగేకొద్దీ నిరుద్యోగం, సంపద అసమానతలు పెరుగుతున్నాయి. మానవ శ్రమకు విలువ లేకుండా పోతోంది.

బదులుగా, ఆ టెక్నాలజీ వల్ల మనుషుల పని భారం తగ్గుతుంది. ఉదాహరణకు: రోజుకు 8 గంటలు పనిచేసే చోట, ఆటోమేషన్ వస్తే పని గంటలను 4 గంటలకు తగ్గిస్తారు, కానీ జీతం/ఆదాయం తగ్గదు. సృజనాత్మకతకు సమయం: తగ్గిన పని గంటల వల్ల కార్మికుడికి విశ్రాంతి, కుటుంబంతో గడపడానికి సమయం, మరియు కళలు, సాహిత్యం, శాస్త్ర సాంకేతిక రంగాలలో తన సృజనాత్మకతను నిరూపించుకునే అవకాశం దొరుకుతుంది. నిరుద్యోగం అనే మాటే సమాజంలో ఉండదు. ప్రతి ఒక్కరి శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయి. డబ్బు అనేది కేవలం వస్తు మార్పిడికి ఉపయోగపడే చలామణి సాధనంగానే మిగులుతుంది తప్ప, ఒకరిని లొంగదీసుకునే లేదా బానిసలుగా మార్చే ఆయుధంగా మారదు.

**జీవితకాల సామాజిక రక్షణ మరియు ఉచిత ప్రజా వసతులు**

– భయం లేని సమాజం, కార్పొరేట్ దోపిడీ లేని జీవితం లక్ష్యం. ప్రస్తుత క్రోనీ క్యాపిటలిజంలో విద్య, వైద్యం, మరియు వృద్ధాప్య రక్షణ అనేవి అత్యంత ఖరీదైన వ్యాపారాలుగా మారాయి. ఒక సాధారణ కుటుంబంలో ఎవరికైనా పెద్ద జబ్బు వస్తే, వారు కార్పొరేట్ హాస్పిటల్స్ పాలబడి, ఆస్తులు అమ్ముకుని, జీవితాంతం కోలుకోలేనంత పేదరికంలోకి నెట్టబడతారు. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారు. సి.కె. ప్రహ్లాద్ చెప్పిన మూడింట రెండొంతుల మంది పేదలుగా మిగిలిపోవడానికి ప్రధాన కారణం- వారి రెక్కల కష్టం అంతా ఈ ప్రాథమిక వసతుల కోసమే ఖర్చయిపోవడం. ఇన్సూరెన్స్ కంపెనీలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రజల భయాన్ని పెట్టుబడిగా మార్చుకుని లాభాలు గడిస్తున్నాయి.

వైద్యం, విద్య, రవాణా అనేవి లాభాలు గడించే రంగాలు కావు. అవి సమాజ ప్రగతికి అవసరమైన "ఉమ్మడి సంపద"

పని చేయలేని స్థితిలో ఉన్న వృద్ధులకు, వికలాంగులకు, అనారోగ్య బాధితులకు సమాజమే పూర్తి బాధ్యత వహిస్తుంది. వారికి గౌరవప్రదమైన జీవన భృతి మరియు అత్యుత్తమ సంరక్షణ లభిస్తుంది. రేపు నా వృద్ధాప్యం ఎలా అనే భయం పౌరుడికి ఉండదు. ఉచిత ప్రజా వసతుల నెట్‌వర్క్: రవాణా, కమ్యూనికేషన్, ఇంటర్నెట్ వంటి మౌలిక వసతులను లాభాపేక్ష లేని ప్రభుత్వ సేవల కిందకు తీసుకువస్తారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు ఎటువంటి బ్యాంక్ ఛార్జీలు, హిడెన్ ఫీజులు లేకుండా పూర్తిగా ఉచితంగా నిర్వహించబడతాయి. మనిషికి రేపటి గురించి, పిల్లల చదువుల గురించి, ఆరోగ్యం గురించి ఉండే ప్రాథమిక భయం పూర్తిగా తొలగిపోతుంది. భయం లేని సమాజంలోనే నిజమైన మానవీయ విలువలు, శాస్త్రీయ ఆలోచనలు వికసిస్తాయి.

ముగింపు: పిరమిడ్ విచ్ఛిన్నం – ఒక సమతల నూతన ప్రపంచం

సి.కె. ప్రహ్లాద్ గారు ఆందోళన చెందినట్లు, ప్రస్తుత మార్కెట్ వ్యవస్థ పరిధిలో ఉంటూ టెక్నాలజీని ఎంత పెంచినా పేదరికం పోదు. దానికి ఏకైక మార్గం ఈ "సార్వభౌమ విశ్వసనీయ నమూనా".

ప్రతి పౌరుడికి ఇల్లు, ఆహారం, ఉపాధి, మరియు సామాజిక రక్షణ అనే నాలుగు స్తంభాలు ఎప్పుడైతే లాభాపేక్ష లేని సార్వభౌమ వ్యవస్థ ద్వారా గ్యారెంటీగా అందుతాయో... అప్పుడు సమాజం "పిరమిడ్" ఆకారాన్ని కోల్పోతుంది. అక్కడ అడుగు భాగం (దీశీశీఎ), పై భాగం (ుశీజూ) అనే తేడాలు ఉండవు. సమాజం అంతా ఒకే స్థాయి కలిగిన సమతలం (ఎశీతీఅఓశీఝశ్రీ ఖఅఐ జునఝశ్రీ ూశీఎఅవ్ఎ) గా మారుతుంది. బ్యాంకులు , స్టాక్ మార్కెట్ వ్యవస్థ డబ్బు ను సంపదనుదోపిడి చేసి తరలించుకు పోయే వ్యవస్థలు. వాటి ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఎలా నడుతున్నదో మిగతా రంగాలన్ని నడుస్తాయి. పొదుపు చేసుకోవడానికి పోస్టాఫీసులు, ఎల్ ఐ సీ , పి ఫ్ , ప్రభుత్వ ట్రెజరీ సేవలు అందిస్తాయి. లేని డబ్బును సృష్టించే బ్యాంకర్ల సంకెళ్ల నుండి దేశ ఆర్థిక వ్యవస్థను విముక్తం చేసి, మానవ శ్రమకు నిజమైన విలువను ఇచ్చే ఈ నమూనానే రేపటి ప్రపంచానికి దిక్సూచి!



- బి ఎస్ రాములు
సామాజిక తత్వ వేత్త
ఫో: 8331966987

## రూపాయి పతనం - పెరుగుతున్న జీవన వ్యయం!

భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ప్రచారం పొందుతోంది. అంతర్జాతీయ వేదికలపై భారతదేశం ప్రాధాన్యం పెరుగుతోంది. విదేశీ పెట్టుబడులు, భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, డిజిటల్ విప్లవం, అంతరిక్ష విజయాలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న పాత్ర వంటి అంశాలు దేశ పురోగతికి సూచికలుగా చెప్పబడుతున్నాయి. అయితే మరోవైపు సామాన్య ప్రజల దైనందిన జీవితాన్ని పరిశీలిస్తే భిన్నమైన చిత్రం కనిపిస్తోంది. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రూపాయి విలువ క్షీణత, వ్యవసాయ సంక్షోభం, పరిశ్రమల మందగమనం, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం వంటి అంశాలు దేశ ఆర్థిక వ్యవస్థలోని అంతర్గత బలహీనతలను బయటపెడుతున్నాయి.

దేశ అభివృద్ధిని కేవలం జీడీపీ వృద్ధి శాతంతో మాత్రమే కొలవలేం. ఆ అభివృద్ధి ఫలితాలు సామాన్య ప్రజల జీవితాల్లో ఎంతవరకు ప్రతిబింబిస్తున్నాయన్నదే అసలు ప్రమాణం. ప్రస్తుతం దేశంలో రాజకీయంగా స్థిరత్వం కనిపిస్తున్నప్పటికీ ఆర్థికంగా అనేక సవాళ్లు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభా కలిగిన దేశంగా భారత్‌కు ఇది అత్యంత కీలకమైన దశ.

భారతదేశ జనాభాలో అధిక శాతం యువతే. ఈ యువశక్తి దేశ అభివృద్ధికి గొప్ప ఆస్తి. కానీ అదే సమయంలో ఉపాధి అవకాశాలు లేకపోతే అది పెద్ద సవాలుగా మారే ప్రమాదం ఉంది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్య పూర్తిచేసుకొని ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నారు. ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ, సాంకేతిక విద్య పూర్తి చేసిన యువత సంఖ్య పెరుగుతున్నా వారికి తగిన ఉద్యోగాలు అందుబాటులో రావడం లేదు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం లక్షల మంది పోటీ పడుతున్న దృశ్యాలు సాధారణమయ్యాయి. ఒక చిన్న ఉద్యోగానికి వేలాది దరఖాస్తులు రావడం దేశంలో ఉపాధి పరిస్థితిని స్పష్టంగా తెలియజేస్తోంది. నిరుద్యోగం అనేది కేవలం ఉద్యోగం లేకపోవడం మాత్రమే కాదు. తక్కువ వేతనాలు, అస్థిరమైన ఉపాధి, నైపుణ్యాలకు తగ్గ అవకాశాలు లేకపోవడం కూడా నిరుద్యోగ సమస్యలో భాగమే. దేశంలోని పెద్ద సంఖ్యలో యువత అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. వీరికి ఉద్యోగ భద్రత లేదు. పెన్షన్ లేదు. ఆరోగ్య భద్రత లేదు. వేతనాలు కూడా తక్కువగానే ఉంటాయి. ఉద్యోగం ఉన్నప్పటికీ ఆర్థిక భద్రత లేకపోవడం మరో పెద్ద సమస్యగా మారింది.

యువతలో పెరుగుతున్న నిరాశ దేశ భవిష్యత్తుపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. చదువుకు చే పెట్టుబడికి తగిన ఫలితం రాకపోవడం, సంవత్సరాల పాటు ఉద్యోగాల కోసం ఎదురుచూడ రావడం, నియామకాల్లో ఆలస్యం వంటి కారణాలు యువతలో అసంతృప్తిని పెంచుతున్నాయి. దేశానికి ఉన్న డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను సద్వినియోగం చేసుకోవాలంటే భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు సృష్టించాల్సిన అవసరం ఉంది. పారిశ్రామిక రంగం బలపడకుండా ఉపాధి సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యం కాదు. ప్రపంచ దేశాల అభివృద్ధి చరిత్రను పరిశీలిస్తే పరిశ్రమలే ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తిగా నిలిచాయి. చైనా, దక్షిణ కొరియా, జపాన్, జర్మనీ వంటి దేశాలు తయారీ రంగాన్ని బలోపేతం చేసి కోట్లాది ఉద్యోగాలు సృష్టించాయి. భారత్‌లో కూడా "మేక్ ఇన్ ఇండియా" వంటి కార్యక్రమాలు ప్రారంభమైనప్పటికీ తయారీ రంగంలో ఆశించిన స్థాయిలో విప్లవాత్మక మార్పులు కనిపించడం లేదు.

చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. కానీ పెరిగిన ఉత్పత్తి వ్యయాలు, ముడి సరుకు ధరలు, రుణాల సమస్యలు, పన్నుల భారం కారణంగా అనేక పరిశ్రమలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు విస్తరించకపోవడంతో యువత పట్టణాలకు వలస వెళ్తున్నారు. ఫలితంగా నగరాలపై ఒత్తిడి పెరుగుతోంది. ప్రాంతీయ అసమానతలు కూడా పెరుగుతున్నాయి. రూపాయి విలువలో క్షీణత కూడా దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. దిగుమతులపై అధిక ఆధారపడే ఆర్థిక వ్యవస్థల్లో కరెన్సీ విలువ తగ్గితే జీవన వ్యయం పెరుగుతుంది. ముఖ్యంగా చమురు దిగుమతుల వ్యయం పెరిగినప్పుడు రవాణా ఖర్చులు పెరిగి దాని ప్రభావం అన్ని రంగాలపై పడుతుంది.

విద్యా వ్యవస్థలో కూడా సమూల మార్పులు అవసరం. డిగ్రీలు ఇవ్వడం మాత్రమే కాదు, ఉపాధి కల్పించే నైపుణ్యాలను అందించే విద్యా విధానం అవసరం. ప్రస్తుతం పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు మరియు విద్యార్థులు నేర్చుకుంటున్న అంశాల మధ్య అంతరం పెరుగుతోంది. సాంకేతిక విద్య, డిజిటల్ నైపుణ్యాలు, పరిశ్రమలతో అనుసంధానమైన శిక్షణ కార్యక్రమాలు విస్తరించాలి.

ప్రపంచం ప్రస్తుతం కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాలు, బయోటెక్నాలజీ వంటి రంగాల వైపు వేగంగా అడుగులు వేస్తోంది. భారత్ కూడా ఈ భవిష్యత్ రంగాల్లో పెట్టుబడులు పెంచాలి. యువతను కొత్త సాంకేతికతలకు సిద్ధం చేయాలి. పరిశోధన, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాలి. భారత్ ప్రపంచానికి ఒక పెద్ద మార్కెట్‌గా మాత్రమే కాకుండా ప్రపంచ ఉత్పత్తి కేంద్రంగా ఎదగాలి. దేశీయ పరిశ్రమలు బలపడాలి. ఎగుమతులు పెరగాలి. గ్రామీణ పారిశ్రామికీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఉపాధి సృష్టి కేంద్రంగా ఆర్థిక విధానాలు ఉండాలి. దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు సాగితేనే దేశానికి ఉన్న యువశక్తి ఆర్థిక శక్తిగా మారుతుంది.

ఏది ఏమైనా, రాజకీయ విజయాలు దేశానికి అవసరమే. కానీ ఆర్థిక బలం లేకుండా రాజకీయ బలం నిలవదు. రూపాయి విలువ, ప్రజల కొనుగోలు శక్తి, ఉపాధి అవకాశాలు, రైతు ఆదాయం, పరిశ్రమల వృద్ధి, విద్యా నాణ్యత, ఆరోగ్య భద్రత వంటి అంశాలే దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. కాబట్టి తాత్కాలిక ప్రచారాల కంటే దీర్ఘకాలిక ఆర్థిక సంస్కరణలపై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది. భారతదేశం వద్ద ఉన్న యువశక్తి, సహజ వనరులు, మార్కెట్ సామర్థ్యాన్ని సమర్థంగా వినియోగిస్తే ప్రపంచ ఆర్థిక మహాశక్తిగా ఎదగడం సాధ్యమే. లేకపోతే పెరుగుతున్న నిరుద్యోగం, అసమానతలు, జీవన వ్యయం దేశ భవిష్యత్తుకు పెద్ద సవాలుగా మారే ప్రమాదం ఉంది.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# ఏడాదైనా అమలుకు నోచుకోని భూ భారతి చట్టం

- అసహనంలో రైతులు
- భూ సమస్యల వైపు కన్నెత్తి చూడని రెవెన్యూ అధికారులు
- దశాబ్దాల కాలం నుంచి పరిష్కారానికి నోచుకోని వైనం..
- ఖరీఫ్ ఖాతాలోకి పట్టా భూములు
- పంపకాలకు అమ్మకాలకు నోచుకోని పట్టా భూములు
- అధికారులు చేసిన తప్పులకు కొత్త పట్టా పాస్ బుక్కులు అందని రైతులు



**బంట్వారం, మే 30 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలిపి, 'భూభారతి చట్టం ద్వారా ప్రతీ రైతు భూ సమస్యను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. భూభారతి వ్యవస్థను ప్రవేశపెట్టి ఏడాది గడుస్తున్నా, మర్పల్లి మండలంలోని రైతుల భూ సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే మిగిలిపోయాయి. అధికారులు మారుతున్నా, వ్యవస్థలు మారుతున్నా తమ తలరాతలు మారడం లేదనీ ఇక్కడి రైతాంగం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. అసైన్మెంట్గా మారిన పట్టా భూములు, మండలంలో ప్రధానంగా ఖరీఫ్ ఖాతా, సొంత పట్టా భూములు కూడా రికార్డుల్లో తప్పుల తడకగా మారి అసైన్మెంట్ (ప్రభుత్వ) భూములుగా నమోదవుతున్నాయి. దీనివల్ల తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములపై రైతులకు హక్కులు కోల్పోయే పరిస్థితి వచ్చింది. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పంపిణీ చేసిన భూములకు ఇప్పటివరకు ఆన్లైన్ రికార్డుల్లో చోటు దక్కకపోవడం గమనార్హం. అధికారులు చేసిన తప్పులకు అవసరానికి అమ్ముకోలేక.. అప్పు పుట్టక. భూ పంపకాలు జరగక, ఆన్లైన్ సమస్యల కారణంగా కనీసం అత్యవసర సమయాల్లో (పిల్లల చదువులకు, పెండ్లిలకు, వైద్య ఖర్చులకు భూములు అమ్ముకుందామన్నా కుదరని పరిస్థితి నెలకొంది. బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకుందామన్నా ఆన్లైన్ రికార్డులు సరిగ్గా లేకపోవడంతో బ్యాంకర్లు నిరాకరిస్తున్నారు. ముఖ్యంగా తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న దళిత రైతుల భూ సమస్యలు దశాబ్దాలుగా నలుగుతూనే ఉన్నాయి కానీ తార్కాణానికి నోచుకోవడం లేదు అనే ఆరోపణలు ఉన్నాయి .ఇప్పటికైనా ఉన్నతాధికారులు, రెవెన్యూ యంత్రాంగం వెంటనే స్పందించి, మండలంలో ఏడాది క్రితం ప్రత్యేక రెవెన్యూ సదస్సుల లో వచ్చిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక రైతులు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి సమస్యనూ పరిశీలించి, లోపాలను సవరించి మర్పల్లి మోమిన్ పెట్ బంట్వారం మండలాలన్నీ "భూ సమస్యలు లేని మండలాలుగా తీర్చిదిద్దాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## రైల్వే అసిస్టెంట్ లోకో పైలెట్ ఉద్యోగాలకు టి-సాట్ డిజిటల్ కంటెంట్

- జూన్ ఒకటవ తేదీ నుండి సెప్టెంబర్ వరకు ప్రసారాలు
- సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి



**హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) :** రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు త్వరలో భర్తీ చేసే అసిస్టెంట్ లోకో పైలెట్ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు టి-సాట్ డిజిటిల్ కంటెంట్ అందించనుందని సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు 11,127 అసిస్టెంట్ లోకో పైలెట్ ఉద్యోగాల భర్తీ కోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసిందని వాటిలో సికింద్రాబాద్ మరియు ఈస్ట్ కోస్టు రైల్వే డివిజన్ పరిధిలో 1,420 పోస్టులు భర్తీ చేయనున్నట్లు రైల్వే శాఖ స్పష్టం చేసిందన్నారు. మన రాష్ట్ర యువతకు ఉద్యోగాలు సాధించేందుకు వీలుగా పరీక్షకు సంబంధించిన కంటెంట్ ను డిజిటల్ లెసన్స్ ద్వార అందించాలని నిర్ణయించామన్నారు. మాథమెటిక్స్, మెంటల్ ఎబిలిటీ అండ్ జనరల్ సైన్స్ కు సంబంధించిన సబ్జెక్టులలో సుమారు 300 గంటల కంటెంట్ రోజుకు రెండు గంటల చొప్పున ప్రసారం చేయాలని నిర్ణయించామన్నారు. టి-సాట్ విద్య ఛానల్ లో ఉదయం ఆరు గంటల నుండి ఎనిమిది గంటల వరకు అవే పాఠ్యాంశాలు నిపుణ ఛానల్ లో రాత్రి తొమ్మిది గంటల నుండి 11 గంటల వరకు రెండు గంటల పాటు ప్రసారమౌతాయని వేణుగోపాల్ రెడ్డి వివరించారు. పదవ తరగతి, ఐటిఐ తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి 18 నుండి 30 వయస్సు కలిగి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు డిజిటల్ కంటెంట్ ఉపయోగపడుతుందన్నారు. రైల్వే అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాలకు అక్టోబర్ లో నిర్వహించే పరీక్ష కోసం సెప్టెంబర్ వరకు డిజిటల్ లెసన్స్ ప్రసారమౌతాయన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లు అమలైతే బానిసత్వం



**హయత్‌నగర్, మే 30 (జనం సాక్షి) :** హయత్ నగర్ సర్కిల్ పరిధిలోని హయత్ నగర్ డిపో వద్ద సిఐటియు కార్యాలయం లో సిఐటియు నాయకులు పబ్బ సత్యనారాయణ అధ్యక్షతన సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, హయత్ నగర్ సర్కిల్ సిఐటియు కన్వీనర్ చింతపల్లి కృష్ణయ్య లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు ఆవిర్భవించి నేటికీ 56 సంవత్సరాలు కావస్తున్నదని, ఈ 56 సంవత్సరాల కాలంలో సిఐటియు దేశవ్యాప్తంగా కార్మికుల సంక్షేమం, కార్మికుల ఉద్యోగ భద్రత కోసం, (ఈపీఎఫ్, ఈఎస్ఐ) అనేక పోరాటాలు చేసి కార్మికులకు రక్షణగా నిలబడిందని వారు గుర్తు చేశారు. దేశవ్యాప్త సమ్మెలకు సిఐటియు పిలుపునిచ్చి 29 కార్మిక చట్టాలను రద్దు చేసే క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల అమలు అయితే కార్మికులు బానిసత్వంలోకి వెళ్లిపోతారని, వారికి ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని,(టర్మ్ ఎంప్లాయిమెంట్ పాలసీ) కార్మికులకు సంఘం చేసే హక్కు ఉండదని, సమ్మె చేసే హక్కు ఉండదని వారు తెలియజేశారు. కావున సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సర్కిల్ కమిటీ నాయకులు భూరెల్లి భాస్కర్, జక్కిడి అనిల్ రెడ్డి, చెన్నారం మల్లేశం, రాసూరి బిక్షపతి, మూర్తి, చిట్యాల నరసింహారెడ్డి, చిట్యాల జనార్దన్ రెడ్డి, సత్తయ్య గౌడ్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు తగిన గుర్తింపు, న్యాయం జరగాలి

- తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం

**ముషీరాబాద్, మే 30 (జనం సాక్షి) :** ఉద్యమకారులకు తగిన గుర్తింపు, న్యాయం జరగాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఉద్యమకారుల చర్చాగోష్టి నిర్వహించారు. ఈ చర్చాగోష్టి లో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, కేకే కమిటీ సభ్యులు మోతే శోభన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కాచం సత్యనారాయణ మాట్లాడుతూ... 2014లో ఉద్యమకారుల సంక్షేమ సంఘాన్ని స్థాపించామని, ఉద్యమకారుల సంక్షేమమే తమ సంఘం ఏకైక లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఇతర సంఘాలతో కలిసి పోరాటం చేయడంలో ముందుంటామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆంధ్ర పాలకుల వివక్ష నుంచి పుట్టిందే తెలంగాణ ఉద్యమమని, 2001 నుంచి 2014 వరకు అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తుచేశారు. ఎల్బీ నగర్లో శ్రీకాంత్ చారి ఆత్మాహుతి తర్వాత ఉద్యమం వేగం అందుకుందని తెలిపారు. డిసెంబర్ 9న యూపీఏ ప్రభుత్వం తెలంగాణపై ప్రకటన చేసినప్పటికీ, ఆంధ్ర నాయకుల కుట్రలతో వెనక్కు వెళ్లిందని విమర్శించారు. అనంతరం జేఏసీ ఆధ్వర్యంలో మళ్లీ ఉద్యమం బలపడిందన్నారు. ఉద్యమంలో పాల్గొన్న వారు ప్రభుత్వ సహాయం కోసం కాకుండా గుర్తింపు కోసం పోరాడారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల మేరకు గుర్తింపు కమిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతించినా, న్యాయం కోసం జుడీషియల్ కమిటీ అవసరమని సూచించారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం, గుర్తింపు కార్డు, బస్ పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఫ్యూచర్ సిటీలో 1000 ఎకరాలు కేటాయించాలని కోరారు. హామీల అమలులో ఆలస్యం చేస్తే మళ్లీ ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ గుర్తింపు కమిటీలో అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 4న అన్ని పార్టీలతో సమావేశం నిర్వహించి సూచనలు తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లలో ఉద్యమకారులను పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడిన వారిని అణచివేసే ప్రయత్నాలు జరిగాయని అన్నారు. మిలియన్ మార్చ్ సందర్భంగా ట్యాంక్ బండ్‌కు అనుమతి ఇవ్వలేదని గుర్తుచేశారు. తెలంగాణలో మార్పు కోసం చేసిన పోరాట ఫలితంగా ఇప్పుడు మాట్లాడే అవకాశం వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ అందరికీ న్యాయం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మళ్లీ



ఉద్యమ ఆశయాల సాధన కోసం అవసరమైతే పోరాటం కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. ఉద్యమకారులందరినీ కలుపుకుని పనిచేస్తామని తెలిపారు. తొలిదశ ఉద్యమకారులపై నమోదైన కేసులు, ఎఫ్ఐఆర్‌లు లేనివిషయాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి న్యాయం చేయాలని కోరారు. కుటుంబాలు తమ పూర్వీకుల పోరాటాన్ని గుర్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాములు నాయక్, పాశం యాదగిరి, ముక్కాల సాంబశివరావు, కె.వి. రంగారెడ్డి, పల్లె వినయ్ కుమార్, శ్రవణ్ కుమార్ గుప్తా, బిరెల్లి వెంకటరెడ్డి, కొత్త రవికుమార్, మహేందర్ యాదవ్, కూర రమేష్, వెంకటాచారి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి, మలిదశ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహిళా శక్తి భవనాల నిర్మాణం

- సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి
- ఎల్లారం గ్రామంలో మహిళా శక్తి భవనం ప్రారంభం



**సదాశివపేట, మే 30 (జనం సాక్షి) :** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసమే మహిళా శక్తి భవనాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి అన్నారు. శనివారం సదాశివపేట మండల పరిధి ఎల్లారం గ్రామంలో మహిళా శక్తి భవనాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళ సాధికారతకు అనేక ప్రోత్సాహాలను అందిస్తుందని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంగా స్వయం ఉపాధికి బ్యాంకు లింకేజి, వడ్డీ లేని రుణాలు అందిస్తుందని, మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఏదోగడానికి కావలసిన ఆర్థిక వనరులను సమకూర్చడమే కాకుండా తగిన శిక్షణ అందిస్తుందన్నారు. అందులో భాగంగానే గ్రామస్థాయిలో మహిళా భవనాలను చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, ఎల్లారం గ్రామ సర్పంచ్ చాట్ల మల్లేష్, ఆయా గ్రామాల సర్పంచులు విజయలక్ష్మి శివానంద్ గౌడ్, మల్లేశం, దేవి సింగ్, భారతమ్మ బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యూసుఫ్, బసవరాజ్, ఎల్లారం గ్రామ ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు పట్నం శెట్టి శేఖర్, బేకరీ మల్లన్న, కోహ్లీ రాంశెట్టి, బండి అంజన్న, జాయ్ యేసు రత్నం, మేస్త్రి యాదయ్య, చాకలి రాజు, బోయిని బసవరాజ్, దేవయ్య రామయ్య, రవి,నాయకులు భవాని ప్రసాద్, షాట్ల నరేందర్,గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

## దళారులు అంటూ మేస్త్రీలను అవమానించడం తగదు



**జవహర్ నగర్, మే 30 (జనంసాక్షి) :** భవన నిర్మాణ రంగంలో కీలక బాధ్యతలు నిర్వహించే తాపీ మేస్త్రీలను 'బ్రోకర్లు', 'దళారులు'అని అనడం తీవ్ర అవమానకరమని జవహర్ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం మండిపడింది. మేస్త్రీలపై ఇటీవల సెంట్రింగ్ మేస్త్రీలు చేసిన అనుచిత వ్యాఖ్యలను సంఘం తీవ్రంగా ఖండిస్తూ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. జవహర్ నగర్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు కొయ్యడ వెంకటేష్, అధ్యక్షులు నాగునూరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్ తదితర నాయకులు మాట్లాడారు. ఇటీవల ఇంటి నిర్మాణ వ్యయాలకు సంబంధించిన అంశాల్లో తాపీ మేస్త్రీలు, సెంట్రింగ్ మేస్త్రీల మధ్య ఏర్పడిన మనస్పర్థల నేపథ్యంలో కొందరు తాపీ మేస్త్రీలను 'దళారులు', 'బ్రోకర్లు'గా సంబోధించడం కార్మిక వర్గ గౌరవాన్ని దెబ్బతీసిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఇంటి నిర్మాణంలో మేస్త్రీ పాత్ర అత్యంత కీలకమైనది. ఇంటి యజమానికి మార్గనిర్దేశం చేస్తూ నిర్మాణ పనులను సమన్వయం చేసే మేస్త్రీని దళారితో పోల్చడం బాధాకరం. ఇటువంటి వ్యాఖ్యలు కార్మికుల ఆత్మగౌరవాన్ని కించపరిచేవి" అని ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా సంఘం మూడు ప్రధాన డిమాండ్లను ప్రకటించింది. మేస్త్రీలపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, కార్మికుల మనోభావాలను దెబ్బతీసినందుకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో గౌరవ అధ్యక్షులు కొయ్యడ వెంకటేష్ మాట్లాడుతూ, తాపీ మేస్త్రీలు, సెంట్రింగ్ మేస్త్రీలు పరస్పర సహకారంతో పనిచేస్తేనే నిర్మాణ రంగం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. చిన్న చిన్న విభేదాలను పక్కనపెట్టి కార్మికుల ఐక్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు వై. మల్లేష్‌తో పాటు సంఘం ఉపాధ్యక్షులు సి.హెచ్. రమణారెడ్డి, మరాఠి బాబు, కోశాధికారి కోట్ల చెన్నారెడ్డి, సంయుక్త కార్యదర్శులు దుబాయి శ్రీను, బోడ శ్రీనివాస్, వి. మురళి, శాంతయ్య, ప్రచార కార్యదర్శులు ఆర్. రాములు, కావూరి కుమార్, టి. రామస్వామి, రమేష్ మేస్త్రీ, సలహాదారులు కొయ్యడ ఐలయ్య, సోడె కుమారస్వామి, ఎం. మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం



**వనపర్తి బ్యూరో, మే 30 (జనంసాక్షి) :** ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, వనపర్తి బిజెపి నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి పెద్దిరాజు విమర్శించారు. వనపర్తి జిల్లా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ద్వారా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంటపల్లి పురుషోత్తం రెడ్డి ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యా సేకరణకు గన్ని బ్యాగులు డబ్బుడం, సుత్తిలి, ధాన్యం రవాణాకు పూర్తిగా డబ్బులు కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఒక నోడల్ ఏజెన్సీగా పనిచేస్తూ సింగిల్ విండో, ఐకెపి మరియు మెప్మా ద్వారా అధికారులను కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను సమన్యాయం చేస్తూ సకాలంలో ధాన్యాన్ని తూకం వేసి దానిని సంబంధం మిల్లులకు చేర్చవలసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సరిపడా టార్పాలిన్ కవర్లు అందజేయాల్సిన బాధ్యత ఉన్న అధికారులు కొనుగోలుదారుల సమన్వయం లేక రైతు నెలల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే బిక్కుబిక్కుమంటూ కాంటా కొరకు ఎదురు చూస్తున్నారని ఈ మధ్యనే శాసనసభ్యులు మేఘా రెడ్డి ఎద్దుల బండ్లతో హంగామా సృష్టించి ర్యాలీ తీశారన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ఆధ్వర్యంలో ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతుగోసా బిజెపి భరోసా పేరుతో రైతన్నల కష్టాలను స్వయంగా పరిశీలించి మొద్దు నిద్రపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మెట్టికాయలు వేస్తే ఆలస్యంగా నిద్రలేచిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నారని యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరణ చేయకపోతే రైతన్నలతో కలిసి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్టపల్లి పురుషోత్తం రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజులు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి




**మెదక్, మే 30 (జనం సాక్షి) :** భారతీయ జనతా పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కార్యకర్తలు సంఘటితంగా పనిచేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు పిలుపునిచ్చారు. శనివారం మెదక్ వినాయక కన్వెన్షన్లో నిర్వహించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ మెదక్ జిల్లా ప్రశిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమని అన్నారు. స్వామి వివేకానంద బోధనలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి కార్యకర్త కనీసం పది మందిని పార్టీ వైపు ఆకర్షించేలా సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజలతో మమేకమవుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. శిక్షణ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్ దాస్ మల్లేష్ గౌడ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మురలీధర్ యాదవ్, పరిశీలకులు, ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ రాగానే 111 జీవో ఎత్తివేస్తాం

- టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత

**మొయినాబాద్, మే 30 (జనం సాక్షి) :** తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 111జీవోను రద్దు చేస్తామని, తెలంగాణ రాష్ట్ర సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. శనివారం మొయినాబాద్ కేంద్రంలో రంగారెడ్డి జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు కుమ్మరి శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ముందుగా చిలుకూరి బాలాజీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొయినాబాద్ కేంద్రంలోని టిఆర్ఎస్ వర్గం నాయకులు బేగరి రాజు సభా అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ వస్తే అన్ని సమస్యలు పోతాయనుకుంటే అది జరగలేదని, ఆ లక్ష్యాలను సాధించడానికి తెలంగాణ హక్కులను తెలంగాణ రక్షణ సేన పరిరక్షిస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో చూస్తే ఎకరాకు వందకోట్ల రూపాయలు పలుకుతున్న పరిస్థితి మనం చూస్తున్నమని, ఐతే 120 గ్రామాలకు సంబంధించి 111 జీవోను ఎత్తివేస్తే ఇక్కడి రైతులకు మేలు జరుగుతుందన్నారు. పిల్లల పెళ్లిళ్ల కోసం ఒక పావు ఎకరం అమ్ముకున్న మంచి ధర వచ్చే పరిస్థితి ఉంటుందని కానీ 111 జీవో ఎత్తివేస్తామని అన్ని పార్టీల వారు చెబుతున్నారు. అధికారంలోకి వచ్చాక పట్టించుకోవటం లేదన్నారు. తెలంగాణ రక్షణ సేన కచ్చితంగా అధికారంలోకి వస్తుంది. 111 జీవో ఎత్తివేస్తామని ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇస్తానని అన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉంటారని, ఈ గుంపుమేస్త్రీ నాకు రియల్ ఎస్టేట్ వ్యాపారమే బాగా తెలుసు అని చెప్పాడు. కానీ ఆ వ్యాపారాన్ని కూడా ఊడగొట్టిండు. అందుకే గుంపు మేస్త్రీ పై పోరాటం చేయాల్సి ఉందన్నారు. చేవెళ్ల, మెయినాబాద్ ప్రజలు ఈ ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధంగా ఉండాలని మన పార్టీలోకి పెద్ద ఎత్తున మైనార్టీలు చేరారు. వాళ్ల చేరికతో మరింత బలపడ్డాం. ఇక్కడున్న గంగా, జమునా తెహజీబ్ సంస్కృతిని చెడగొట్టే వాళ్లకు సరైన బుద్ధి చెప్పాలి తెలిపారు. తెలంగాణ వస్తే మన ఆడబిడ్డల జీవితాలు మారుతాయని అనుకున్నాం కానీ అలా జరగలేదు. ఆడబిడ్డలకు కచ్చితంగా మంచి చేసేందుకు నేను పార్టీ పెట్టానని తెలిపారు. ఒక ఆడబిడ్డ, మీ సోదరిగా నాకు మీ సమస్యలన్నీ తెలుసుమన యువతకు.... కూడా ఉద్యోగాలు రావాల్సి ఉంది. కచ్చితంగా తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తుంది. అప్పుడు యువతకు అవసరమైన ఉద్యోగాలు కల్పిస్తాం ఎలాంటి గ్యారంటీ లేకుండా వారికి 2 లక్షల నుంచి 20 కోట్ల



వరకు రుణాలు అందిస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండురంగారెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర నాయకులు ముస్తఫా మొయినాబాద్ మున్సిపాలిటీ తెలంగాణ రక్షణ సేన ఇంచార్జి ఎండీ అన్వార్ ఖాన్, తెలంగాణ రక్షణ సేన మొయినాబాద్ మండల ఇంచార్జి మేకగూడెం బిక్షపతి,ఎండీ నూర్ భాయ్,తెలంగాణ ఉద్యమకారులు వెంకటేష్ గౌడ్,చాకలి విక్రమ్,బొక్క సురేందర్ రెడ్డి,కావాలి శ్రీను ముదిరాజ్, ఎండీ యూనిస్, బొక్క రవీందర్ రెడ్డి, గాండ్ల సంతోష్ కుమార్, సంజీవ రెడ్డి, సంగరి నగేష్,కుమ్మరి శ్రీశైలం, బొడ్డ భాస్కర్, కుమ్మరి జనార్దన్, నాగరాం కృష్ణ యాదవ్, అమరేందర్ యాదవ్, గోపాల్, సారి కుమార్, ప్రవీణ్, మల్లేష్, మహిళలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
31 మే 2026

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- వరి కొనుగోలు కేంద్రాల తనిఖీ
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**ఉప్పునుంతల, మే 30 (జనంసాక్షి) :** మండలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై క్షేత్రస్థాయి పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. శనివారం ఉదయం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండలంలోని మామిళ్ళపల్లి, లక్ష్మాపూర్ గ్రామాలను సందర్శించిన కలెక్టర్ వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించారు. ముందుగా మామిళ్ళపల్లి గ్రామంలోని చెరువు కట్టపై కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి, పనుల నాణ్యత, కార్మికుల హాజరు, వేతనాల చెల్లింపులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణాల పురోగతి, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులో పూర్తి చేసి అర్హులైన కుటుంబాలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న జనాభా గణన ప్రక్రియను కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పనలో జనాభా గణాంకాలు కీలకమని సిబ్బందికి సూచించారు. జూన్ 1వ తేదీ నాటికి జిల్లాలో మొదటి విడత జనగణన ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మామిళ్ళపల్లి, లక్ష్మాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకం, చెల్లింపుల విధానంపై వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించడంతో పాటు రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు, నిల్వ ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు తమ పంటకు గిట్టుబాటు ధర పొందేలా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ఎంపిక చేసిన మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచాలని సూచించారు.అంతకుముందు మామిళ్ళపల్లి గ్రామంలోని పురాతన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించిన కలెక్టర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యతపై ఆలయ అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌లు, రైతులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



**కృష్ణ, మే 30 (జనం సాక్షి) :** చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు.ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తామని తాసిల్దార్ శ్రీనివాస్, అర్ ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తంగిడీ గ్రామంలో సందర్శించి ప్రతి నెల చివర పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు , ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహిస్తామని అన్నారు. అన్ని కులాలకు చెందిన వారిని గ్రామాలలో సమావేశం నిర్వహించి చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించారు. పౌర హక్కుల దినం నిర్వహించారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యశీగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో, రెవెన్యూ అధికారులు, యాదగిరి, భరత్, పోలీసులు, సర్పంచ్ కంప్లి లింగప్ప, ఉప సర్పంచ్ , కె కిరప్ప, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే బాల్య వివాహాల నిర్మూలన

- జిల్లా కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 30 (జనం సాక్షి) :** అందరి సహకారంతోనే బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమని అందరి కృషితో నారాయణపేటను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. బాలికల చదువుతోనే బాల్య వివాహ లను నిర్మూలించడం సాధ్యం అవుతుందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వయోజన విద్య అమ్మకు అక్షర మాల, స్నేహ సంఘాల ద్వారా మాక్ పార్ల మెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కిశోర బాలికల సంఘాలను ఏర్పా టు చేయడం జరిగింద న్నారు. బాలికలు ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకో వాలని సూచించారు. ఈ సారి పది ఫలితాలలో జిల్లా లో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు అమ్మా యిలే కావడం గర్వించదగ్గ విషయం అన్నారు. అమ్మకు అక్షర మాల ద్వారా వయోజనులకు చదువు చెప్పే వీ వో లకు ఈ సంద ర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో మహిళా అక్షరాస్యత పెరగాలని ఆమె సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ జిల్లా లో బాల్య వివాహల నిర్మూలన కు మిషన్ మోడ్ లో పనిచేయాలన్నారు. ప్రభుత్వ శాఖల నుంచి సహకారం ఉంటుందని చెప్పారు. బాలికలు తమ కోసం తాము ఫైట్ చేయా లని, తమ తోటి స్నేహితు రాలి కోసం కూడా ఫైట్ చేయాలన్నారు. మహిళలు చదువుకుంటే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. కాగా అంతకు ముందు బాల్య వివాహల నిరోధక చట్టం పై మాక్ పార్ల మెంట్ నిర్వహించిన కిశోర బాలి కలను జిల్లా కలెక్టర్,ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. విధుల నిర్వహణ లో ఉత్తమ ప్రతిభ చాటిన సి సి లు, సిబ్బందికి కలెక్టర్, ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజే శారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ వెంకట్ రాములు, జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్ర మోహన్, డీ ఈ ఓ గోవింద రాజులు, డీ పీఎం, ఏ పీ ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి
- ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మరమ్మత్తులు చేపట్టండి
- బుధేరాలో ఉర్దూ మీడియం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్షా సమావేశం



**సంగారెడ్డి ప్రతినిధి, మే 30 (జనం సాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మైనర్, మేజర్ మరమ్మత్తులు చేపట్టడంతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణం, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణం, పాఠశాల భవనాలకు ఆకర్షణీయమైన రంగులు వేయడం వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాలలను విద్యార్థులు చూసిన వెంటనే చదువుపై ఆసక్తి పెరిగేలా, పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలురు, బాలికల వసతి గృహాల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన వాతావరణం కల్పించాలని తెలిపారు.ముఖ్యంగా బాలికల వసతి గృహాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ భద్రత, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలు మరియు ఇతర అవసరమైన వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుధేరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియం ప్రారంభానికి సంబంధించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని మంత్రి ఆదేశించారు.విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో విద్యాసంస్థలు, వసతి గృహాలు కీలక పాత్ర పోషిస్తున్నందున సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సంగీత, పాండు , సంబంధిత శాఖల అధికారులు, ఆర్‌సీవోలు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి,టి జి ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా వరిధాన్యం కొనుగోలు చేయాలి



**మహమ్మదాబాద్ / గండీడ్, మే 30 (జనంసాక్షి) :** రైతులకు ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని,తాసిల్దార్ మల్లికార్జునరావుకు, బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేత. రైతులు ఆరు గాలాలపాటు.ఎంతో కష్టపడి వరి ధాన్యం పండిస్తే.కాంగ్రెస్ ప్రభుత్వం వరిధాన్యం కొనాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. శనివారం నాడు గండీడ్ మండల తాసిల్దార్ మల్లికార్జునరావుకు బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా,గండీడ్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెంట్యానాయక్,మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు దిండికాడి గోపాల్,గాధిర్యాల్ మాజీ సర్పంచ్ పి వెంకట్రాంరెడ్డి,మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాలలో 20,రోజుల నుంచి వరి ధాన్యం తూకం చేయడం లేదని.బి ఆర్ ఎస్ నాయకులు మండిపడ్డారు. రైతులకు సరిపడే గన్ని బ్యాగులు లేక తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడే గన్ని బ్యాగులు,అందించి.లారీల కోత లేకుండా వరిధాన్యాన్ని, తరలించేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు లేదంటే రైతులతో కలిసి. ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో,గోపాల్ రెడ్డి,రామ్ రెడ్డి,తిరుమల్ రెడ్డి,కేశవులు,రామచంద్రరెడ్డి,రమేష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- అడిషనల్ కలెక్టర్ నాగేష్



**చిలప్‌చేడ్, మే 30 (జనంసాక్షి) :** వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి, లేబర్ హమాలీలను పెంచాలని అడిషనల్ కలెక్టర్ నాగేష్ అధికారులను ఆదేశించారు. శనివారం నాడు చిలప్ చేడ్ మండలంలోని గౌతపూర్ గ్రామ శివారులోని దక్కన్ ఆగ్రో రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోదాంను సందర్శించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని నర్సాపూర్ లోని రెండు గోదాములకు పంపిస్తామని, మిగతావన్నీ ఆగ్రో దక్కన్ గోదాంలోనే ధాన్యం బస్తాలను ఖాళీచేస్తామన్నారు. లేబర్‌ను పెంచి తొందరగా లారీలలో ఉన్న ధాన్యాన్ని ట్రాక్టర్ లో ఉన్న ధాన్యాన్ని దించుకోవాలని ఇన్చార్జ్ తాహసిల్దార్ కు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ జహీర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపీ వివోఏల వినూత్న నిరసన



**పెద్ద శంకరంపేట, మే 30 (జనం సాక్షి) :** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 12వ రోజు పెద్ద శంకరంపేట లోని ఐకెపి కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిల్చని ఐకెపి వివో ఏలు శనివారం వినూత్న నిరసన చేపట్టారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వివోఏలకు కనీస వేతనాలు చెల్లించాలని. పదోన్నతులు ఇవ్వాలని. తదితర సౌకర్యాలు కల్పించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వివో అధ్యక్షురాలు కలాలి రాజేశ్వరి. బాధ్యులు స్వరూప స్వప్న అనిత విజయ ఉమారాణి సంతోష్ గంగయ్య శంకర్ శ్రీశైలం ఆయా గ్రామాల ఐకెపి వివోఏలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల శాశ్వత భవనానికి చర్యలు ముమ్మారం



**మక్తల్, మే 30 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలో డిగ్రీ కళాశాల శాశ్వత భవనానికి అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ అధికారులు బస్టాండ్ సమీపంలోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద పూర్తిగా కొలతలు తీసుకొని, ఆవరణ స్థలం ఇతర అన్ని పరిశీలించారు. దీంతోపాటు డిగ్రీ కాలేజీ భవనం నుంచి శాశ్వత దారి కోసం స్థల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాశ్వత భవనం కోసం మంత్రి వాకిటి శ్రీహరి ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో ప్రతిపాదించారని, అక్కడ ఇరిగేషన్ కార్యాలయాన్ని మరో చోటుకు తరలించి బస్టాండ్ సమీపంలో ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులకు పూర్తి అనుకూలంగా ఉంటుందని ప్రతిపాదించారని అన్నారు. రాబోయే రోజుల్లో డిగ్రీ కాలేజ్ తోపాటు పీజీ కాలేజీ సైతం ఏర్పాటు చేసే అవకాశం ఉందని అందుకు తగినట్లుగా ఒకసారి భవన నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యల రూపొందించినట్లు తెలిపారు. పరిశీలించిన వారిలో పీఆర్ ఏఈ అరుణ్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, కోఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాలం తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలు బాల్య వివాహాలను వ్యతిరేకించాలి

- రక్తహీనతపై అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, మే 30 (జనంసాక్షి) :** అమ్మాయిలు బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ, సమాజంలో అన్ని అంశాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్నేహా (కిషోర బాలికల సంఘాలు)కు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బాలికలు ప్రధాన మంత్రి, స్పీకర్, ఎంపీల పాత్రలను ఎంతో ఉత్సాహంగా పోషిస్తూ పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించారు. మహిళా సంక్షేమం, మహిళల ఆరోగ్యం, అభివృద్ధి, వరి కొనుగోలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పలు సామాజిక అంశాలపై చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ కిషోర బాలికల కోసం ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. సమాజంలో ఐక్యత చాలా ముఖ్యమని, బాలికల కోసం మాక్ పార్లమెంట్ నిర్వహించడం మంచి సాధనగా అభివర్ణించారు. సమావేశంలో విద్యార్థినులు మహిళల్లో రక్తహీనత, సమాజంలో జరుగుతున్న పలు సమస్యలపై ప్రశ్నలు అడగడం అభినందనీయమని అన్నారు. పార్లమెంట్‌లో చర్చించినట్లుగా ప్రతి ఒక్కరూ రక్తహీనత పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యంగా బలంగా ఉండాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా స్ఫూర్తి పొంది పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, వాటిపై గళం వినిపించాలని అన్నారు. ఉన్నత విద్య పూర్తి చేసిన తర్వాతే వివాహం చేసుకోవాలని సూచించారు. గత మూడు సంవత్సరాల్లో జిల్లాలో 60 బాల్య వివాహాలు జరిగినట్లు తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహ సమాచారం తెలిసినా వెంటనే 1098 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థినులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి మాట్లాడుతూ బాలికలు మధ్యలో చదువులు మానేయకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. బాలికలకు విద్యనే అత్యంత ప్రాధాన్యత కావాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యాలను సాధించాలని అన్నారు. ప్రస్తుత కాలంలో బాలికలకు అనేక సవాళ్లు ఉన్నాయని, వాటిని అవగాహనతో అధిగమించాలని సూచించారు. యాంటీ సోషల్ ఎలిమెంట్స్ వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరికీ పోక్సో చట్టంపై అవగాహన ఉండాలని తెలిపారు. ప్రతి విషయాన్ని ప్రశ్నించే అలవాటు పెంపొందించుకోవాలని, ఏ రంగంలో ఉన్నా ఉత్తమ స్థానాన్ని సాధించాలని అన్నారు. అలాగే అవసరమైన సందర్భాల్లో ధైర్యంగా “నో” చెప్పే అలవాటు కూడా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన కమిషన్ చెక్కులను, ఎఫ్ పి ఓ సంఘాలకు సంబంధించిన చెక్కులను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా బాలికల సంరక్షణకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, డీఎస్పీ బాలాజీ నాయక్, డి సి ఓ రాణి, డి ఐ ఓ జ్యోతి, డి డబ్ల్యు ఓ సుధారాణి, డిఎంహెచ్వో సాయినాథ్ రెడ్డి, డి ఐ ఈ ఓ నరేంద్ర, కేజీబీవీ అధికారిని, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, విద్యార్థులు, స్నేహ సంఘాల బాలికలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు ఎంపిక జాబితా విడుదల

**జూన్ 4లోగా అడ్మిషన్లు పూర్తి చేయాలి**



కుంటాల,మే 30(ప్రజా పక్షం):పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల ఎంపిక జాబితాను గ్రూపుల వారీగా పాఠశాల నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు. ఈ మేరకు పాఠశాల అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంపికైన విద్యార్థులు జూన్ 4వ తేదీలోగా అవసరమైన ధ్రువపత్రాలతో పాఠశాలలో హాజరై అడ్మిషన్లు పొందాలని అధికారులు సూచించారు. గడువులోగా ప్రవేశం పొందని విద్యార్థుల సీట్లను ఇతరులకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆన్లైన్ దరఖాస్తు ఫారం, టెన్త్ ఆన్లైన్ మెమో, బోనఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒరిజినల్ టెన్త్ టీసీతో పాటు రెండు ఫొటోలు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ పత్రాలు తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పాఠశాలలో సంప్రదించి పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం విద్యార్థులు 9666663309 నంబర్ను సంప్రదించాలని సూచించారు. ఈ నంబర్ ద్వారా ప్రవేశాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందవచ్చు.

## వరి ధాన్యం తరలింపులో నిర్లక్ష్యం

- లారీ గుత్తేదారులపై అధికారుల చర్యలేవి.?
- రైతుల ధాన్యాన్ని మిల్లులకు ఎందుకు తరలించడంలేదని రైతుల ఆవేదన



**మహదేవపూర్, మే 30 (జనంసాక్షి) :** మండలంలో రైతులు పండించిన వరి ధాన్యానం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తరలించి వడ్ల నిల్వలు చేసి బస్తాలు నింపి నిలువలు ఉన్నవని గత కొద్ది రోజులుగా రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో తరలించి వేచి చూడడం జరుగుతుంది.పోసిన ధాన్యం సంచుల్లో నింపి రోజులు గడుస్తున్నప్పటికీ కేంద్రాల్లో పనిచేసే బాధ్యులు కాంటవేసి లారీలురాక కొనుగోలు కేంద్రాల్లో ఉన్నవని. ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయడానికి గుత్తేదారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని లారీలు లేని గుత్తేదారులకు అధికారులు సీక్రెట్ గా ఒక్కరికే ఎందుకు ఇస్తున్నారు. ఇవ్వడంలో మతలబు ఏమిటి.గత 12 సంవత్సరాలుగా ధాన్యాన్ని ట్రాన్స్పోర్ట్ చెయ్యడములో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేసినప్పటికీ గాను అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. గుత్తేధార్ కాంట్రాక్ట్ పట్టే ముందు లారీల ఆర్సీలు ఇన్ని ఉన్నాయని లెక్క చూపించి కాంట్రాక్ట్ తీసుకోవడం జరుగుతుంది. కానీ వాస్తవంగా చూపెట్టిన ఆర్సీలు డూప్లికేట్ఉంటవి. గుత్తేదార్ వద్ద ట్రాన్స్పోర్ట్ కు సరిపోను లారీలు లేవు. అలాగే ఇంకా రెండు రోజులో జూన్ నెల వర్షాకాలం ప్రారంభం కానున్నందున కళ్ళములో నింపిన వడ్ల సంచులు మిల్లులకు తరలించకపోవడంతో రైతులకు ఒక రకమైన ఆందోళన చెందుతున్నారు. కొంతమంది రైతులు వడ్లు అమ్మి డబ్బులు వస్తే రైతు రుణాలు బ్యాంకుల్లో కట్టాల్సిన సమయం దాటితే వడ్డీ రేటు ఎక్కువపడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీలతో ధాన్యం బస్తాలను మిల్లుల వద్దకు తీసుకువెళ్లిన దిగుమతి చేయకుండా కొంతమంది మిల్లర్లు జాప్యం చేయడం జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతులను ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు తరలించాలని రైతులు కోరారు.

## మహిళా సంఘాలకు రుణమేళా



**నూగూర్ వెంకటాపురం మే 30(జనం సాక్షి ):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన( 99) రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో సెర్ప డీ ఆర్ డీ ఏ ద్వారా స్వయం సహాయ సంఘాలకు రుణ మేళా కార్యక్రమం నిర్వహించారు. వెంకటాపురం గ్రామీణ బ్యాంక్ 29 మహిళా సంఘాలకు 2 కోట్ల, 48లక్షలు, స్టేట్ బ్యాంకు 18,సంఘాలకు 1కోటి, 5లక్షల బ్యాంకు రుణాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడివో,బ్యాంకు మేనేజర్లు, ఏ పి ఎం, మాట్లాడుతూ.. మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు జీవనోపాధి పెంపుదలకు వాడుకోవాలని తెలిపారు. సక్రమంగా యూనిట్లు నెలకొల్పి ఆదాయం పెంచుకొని నెల వారిగా సక్రమంగా రుణాలు చెల్లించాలని తెలియజేసారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాలు మే 25నుంచి 30వరకు జరగాయని ఈ రోజు చివరి షెడ్యూల్ అని తెలిపారు.మండలంలో అన్ని గ్రామాలలో మహిళా సంఘ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘం సభ్యులకు ఇచ్చే సంక్షేమ పథకాలు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, కోటి మంది మహిళలకు కోటి చీరలు, ప్రతి మండలానికి బస్సు, అక్షర మాల, తెలంగాణ ప్రగతి గురించి ప్లాకార్డ్స్ ప్రదర్శించి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎంపిడివో జమ్మిలాల్, ఏ పి ఎం అప్పారావు, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి, గ్రామీణ బ్యాంకు మేనేజర్ రత్నాకర్, స్టేట్ బ్యాంకు మేనేజర్ నిమ్మ బుచ్చయ్య, సిసి శంకరమ్మ, వెంకటనర్సమ్మ, సమ్మయ్య, ఎం ఎం ఎస్ కోశాధికారి పూనెం ఉషారాణి, మండల సమాఖ్య సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## చలపర్తి మెగా ఉచిత వైద్య శిబిరం

- 400 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు



**వరంగల్ ప్రతినిధి, మే 30 (జనంసాక్షి) :** సమాజసేవే కర్తవ్యం గా భావిస్తూ పరోపకారం ఇదం శరీరంతో నిరుపేద రోగులకు వైద్య సేవలు అందించాలని తలంపుతో కీర్తిశేషులు కోలం నరసయ్య వీరలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం తన కుమారుడు కోల వెంకటేశ్వర్లు సమాజ సేవ కోసం పరితపిస్తూ చలపర్తి గ్రామంలో శనివారం 400 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ సహకారంతో ప్రముఖ వైద్యుల చేత అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించడంతో వైద్య శిబిరం విజయవంతం అయింది. శనివారం మండలంలోని చలపర్తి గ్రామంలో కోల నరసయ్య వీరలక్ష్మి జ్ఞాపకార్థం లైన్స్ క్లబ్ నర్సంపేట గ్లోరీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 400 మంది రోగులకు వివిధ విభాగాల ప్రత్యేక వైద్యులు చికిత్స అందించి మందులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ వరంగల్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడారు.. తల్లిదండ్రుల గుర్తుగా ఉచిత శిబిరాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.. శిబిరంలో వైద్య సేవలు అందించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు సుధాకర్ రెడ్డి రమణారెడ్డి, మోతే సమ్మిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వేములపల్లి రాజు వైద్యులు డాక్టర్ మోహన్ రావు డాక్టర్ హరి రమాదేవి డాక్టర్ భరత్ రెడ్డి డాక్టర్ రమేష్ డాక్టర్ శంకర్ , మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీపక్, దుగ్గొండి ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి, సర్పంచ్ కోటగిరి భాస్కర్, డ్వాక్రా సిసి పొగాకు సుజాత, కోల నరసయ్య వీరలక్ష్మి మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ కోల వెంకటేశ్వర్లు, జ్యోతి సతీష్, భరత్ భగత్ పాల్గొన్నారు

# పుష్కర స్నానం పుణ్యఫలం



**కాళేశ్వరం , మే 31 (జనంసాక్షి) :** కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ అంత్య పుష్కరాలు పదకొండవ రోజుకు చేరుకున్నాయి.శనివారం పదవరోజు పుష్కర స్నానానికి దాదాపు 30 వేల మంది భక్తులు తరలి వచ్చారు.శని , ఆది వారాలు సెలవు దినాలు కావడంతో భక్తుల రద్దీ కొద్దిగా పెరిగింది.సరస్వతీ నదిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు నదిమ తల్లికి దీప దానాలు, వాయినాలు వదిలారు. అనంతరం తమ పెద్దలకు పితృతర్పణాలు పిండ ప్రదానాలు చేసి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. ప్రముఖులు ఎవరు పుణ్య స్నానాలకు రానప్పటికీ భక్తుల వాహనాలను ఘాట్ ల వద్దకు అనుమతించలేదు. దీంతో భక్తులు పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు నుంచి ఎడ్లబండ్లను, ఆటోలను ఆశ్రయించారు. పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమ సరస్వతీ తీరానికి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా మహారాష్ట్ర,చత్తీస్ గడ్ వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తున్నారు .సరస్వతీ అంత్య పుష్కరాలు మరో రెండు రోజుల్లో ముగియనుండటంతో పుష్కర పుణ్య స్నానాలు ఆచరించే భక్తుల తాకిడి పెరిగి త్రివేణి సంగమ తీరం భక్తజన సందడిగా మారింది. భక్తులు కాళేశ్వర ముక్తీశ్వర ఆలయానికి చేరుకుని స్వామి వారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు.రూ.300 లతో స్వామి వారి స్పర్శ దర్శనం ,రూ.100 ప్రత్యేక దర్శనాల భక్తులతో ఆలయం సందడిగా మారగా సర్వ దర్శనం క్యూలైన్లు భక్తులతో బారులు తీరాయి.శివనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారు మోగగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కర్ణాటక శివమొగ్గ జిల్లా లోని భీమనికట్టె మట్టానికి చెందిన శ్రీ శ్రీ రఘువరేంద్ర తీర్థ స్వామీజీ శనివారం ఉదయం పుష్కర స్నానం ఆచరించి ఆలయం లో కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆశీర్వచన మండపంలో సరస్వతి అమ్మవారి ప్రతిమ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు అనుగ్రహ భాషణం చేస్తూ ఈ క్షేత్రాన్ని దర్శించడం , సరస్వతి నది పుణ్య స్నానం ఆచరించడం అత్యంత ఆనందాన్ని కలిగించిందని అన్నారు. గ్రామానికి చెందిన ఒక బ్రాహ్మణుడి ఇంట్లో బస చేసిన ఆయన భక్తుల పాదపూజలు అందుకున్నారు.కర్ణాటక రాష్ట్రంలోని శివమొగ్గ జిల్లా, తీర్థహళ్లి సమీపంలో తుంగ నది ఒడ్డున ఉన్న ప్రసిద్ధ మాధ్వ పీఠం ఇది . దీనిని భీమసేతు మునివృంద మఠం అని కూడా పిలుస్తారు. శ్రీ మధ్వాచార్యుల గురు పరంపరలో ఇది ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక కేంద్రం.పాండవుల అజ్ఞాతవాస సమయంలో భీమసేనుడు తుంగ నదికి అడ్డుగా రాత్రికే రాత్రి రాతి ఆనకట్టను నిర్మించాడని, అయితే శ్రీకృష్ణుడు ఒక కోడి కూత కూయించడం వల్ల ఆ నిర్మాణం అసంపూర్ణంగా మిగిలిపోయిందని స్థానిక పురాణ గాథ. ఆ ఆనకట్ట ఇప్పటికీ ఈ మఠం వెనుక భాగంలో చూడవచ్చు. శనివారం మంథని ముత్తారం వాస్తవ్యులు తాటిపల్లి రాజయ్య శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ డైరెక్టర్గా ప్రమాణస్వీకారం చేసారు. ఆలయ ఈవో మహేష్ ,చైర్మన్ మోహన్ శర్మ ఆధ్వర్యంలో కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి సభ్యులు అయినను అభినందించారు. స్థానిక ఎమ్మెల్యే , రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా శనివారం ఉదయం ఆలయ చైర్మన్ పాలకమండలి సభ్యులు కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయం బయట భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్ శర్మ సభ్యులు గంధసిరి సత్యనారాయణ , సుంకరి సీతయ్య , కుంభం పద్మ , మంచినీళ్ల దుర్గయ్య , మండల బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగని అశోక్ , మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పవన్ శర్మ , స్థానిక కాంగ్రెస్ నాయకుడు రేవేల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. నదిహారతి వీక్షించడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. హారతి అనంతరం భక్తులు ఆలయ దర్శనానికి వస్తుండడంతో ప్రధాన రహదారిపై రాత్రిపూట వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్ జాము ఏర్పడుతుంది. భక్తుల సౌకర్యం కోసం ఆలయాన్ని ఉదయం నాలుగు గంటల నుండి రాత్రి 11 గంటల వరకు తెరిచి ఉంచుతున్నారు.

## చెన్నారావుపేటలో 29 గ్రామాలకు పంచాయతీ కార్యదర్శుల నియామకం




**చెన్నారావుపేట, మే 30 ( జనం సాక్షి):** చెన్నారావుపేట మండలంలో 30 గ్రామాలు ఉండగా 29 గ్రామాలకు సంబంధిత జిల్లా పంచాయతీ అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఎట్టకేలకు నియమించారు. ఒక్క గ్రామమైన అమృతండా గ్రామ పంచాయతీకే కార్యదర్శిని నియమించక పోవడంతో ఖాళీగా ఉంది. 'జనం సాక్షి' దినపత్రికలో గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులను నియమించరూ... ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శులతో ఇక్కట్లు... అనే వార్తను కూడా ప్రచురించడం జరిగింది. ఎట్టకేలకు శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాధారణ బదిలీల్లో భాగంగా అమృతండా గ్రామ పంచాయితీ మినహా 29 గ్రామాలకు పంచాయతీ కార్యదర్శుల నియామకం పూర్తయింది. గత రెండు సంవత్సరాలుగా చెన్నారావుపేట మండలంలో 5 గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు లేకపోవడంతో ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శులతో నెట్టుకొచ్చారు. అంతేకాక చెన్నారావుపేట మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా సుప్రజ, జల్లి మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా మల్లికార్జున్, అమీనాబాద్ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా సుమలత నియామకమయ్యారు. అదేవిధంగా చెరువు కొమ్ము తండా గ్రామపంచాయతీ కార్యదర్శిగా ప్రియాంక, 16 చింతల తండా గ్రామపంచాయతీ కార్యదర్శిగా స్వరాజ్యంలు నియమితులయ్యారు. సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా పంచాయతీ అధికారులు అన్ని గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులను నియమించడం పట్ల మండల ప్రజలు, గ్రామాలలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక జిల్లా పంచాయతీ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకటాపురం మండలానికి రెండు ఎంపీపీఎస్లు మంజూరు

**నూగూర్ వెంకటాపురం మే 30(జనం సాక్షి):** వెంకటాపురం మండలానికి 2006 – 2007 విద్యా సంవత్సరానికి రెండు పూర్వ ప్రాథమిక పాఠశాలలు మంజూరైనట్లు మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ ప్రకటనలో పేర్కొన్నారు. వెంకటాపురం, పాత్రాపురం గ్రామాలలో ఈ పాఠశాలలు మంజూరయినట్లు తెలియజేశారు. మూడు సంవత్సరాలు నాలుగు సంవత్సరాలు నిండిన విద్యార్థినులు ఈ పాఠశాలలో విద్య అభ్యసించవచ్చని తెలిపారు. ఈ పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఆయా గ్రామాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలల పరిధిలోని నిర్వహణ ఉంటుందని అన్నారు. ఈ పూర్వ ప్రాథమిక పాఠశాలలో మంజూరు పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. ఇప్పటికే బెస్త గూడెం ఏదిరా గ్రామాలలో పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలలో కూడా నర్సరీ ఎల్కేజీ యూకేజీ తరగతులు అందుబాటులోకి వస్తున్నాయని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులకు తెలిపారు.

## అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

- ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు
- జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి



**ములుగు ప్రతినిధి, మే 30(జనంసాక్షి) :** మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహించడం అదృష్టంగా భావించాలని, ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ కాదని ఆరోగ్యరీత్యా విరమణ అని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మామిడాల ప్రకాష్ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా వీడ్కోలు సమావేశం లో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ 61సంవత్సరాలు పూర్తి చేసుకున్న అనంతరం జిల్లా స్థాయి నుండి అటెండర్ స్థాయి వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ పొందాల్సి ఉంటుందని, పదవీ విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. గతంలో పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు కొంతమేరకే లబ్ది పొందే అవకాశం ఉండేదని నేడు పలు రకాలుగా లబ్ధి పొందే అవకాశం లభించిందని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా అధికారి వరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయమని, అవే ప్రభుత్వ ఉద్యోగికి గౌరవం సంతృప్తి ఇస్తుందని అన్నారు. అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని అన్నారు. పదవి విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి నిజమైన జీవితం ప్రారంభమవుతుందని, ఆరోగ్యం ఐశ్వర్యం జీవితంలో ముఖ్యమైన అని అన్నారు. క్రింది స్థాయి ఉద్యోగం నుండి ఉన్నత స్థాయి ఉద్యోగం పొందడానికి ఉద్యోగం చేసే సేవలే గుర్తింపునిస్తాయని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కష్టంతో ఇష్టంగా ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు వారి జీవితాలు ఆరోగ్యకరంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నల్లబెల్లి, మే 30 (జనంసాక్షి):** మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ముచ్చింపుల, కొండాపూర్, రేలకుంట గ్రామాలలో మహిళ సమైక్య భవన నిర్మాణాలకు శంకుస్థాపన, బోల్లోని పల్లి, బుచ్చిరెడ్డిపల్లి, ఓల్లే నర్సయ్య పల్లె గ్రామాలలోపి అంగన్వాడి కేంద్రాల భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ మహిళలు, మహిళా సంఘాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోత్ చరణ్ సింగ్, జిల్లా నాయకులు చిట్యాల తిరుపతిరెడ్డి, మాలోత్ రమేష్, మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కిషోర బాలికల మాక్ పార్లమెంట్

- ప్రజాస్వామ్య విలువల పెంపుకు దోహదం
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ బ్యూరో, మే 30 (జనం సాక్షి) :** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం జీడబ్ల్యూఎంసీ కౌన్సిల్ హాల్లో స్నేహ సంఘ కిషోర బాలికలతో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమం పిల్లలను ఆకట్టుకుంది.మాక్ పార్లమెంట్లో విద్య, ఆరోగ్యం, భద్రత, ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, రవాణా, మౌలిక వసతులు, కిషోర బాలికల్లో రక్తహీనత, స్నేహ సంఘాల అవసరం, బాలికల సాధికారత వంటి అంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు ఆసక్తికరంగా సాగింది. స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకులు, పాలకపక్ష సభ్యులు, రిపోర్టర్లు, తీర్మానాల కమిటీ సభ్యుల పాత్రలను బాలికలు సమర్థంగా పోషిస్తూ పార్లమెంట్ విధానాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని బాలికలను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలు భాగంగా మహిళా వారోత్సవాలలో భాగంగా శనివారం స్నేహ మా పార్లమెంట్ నిర్వహించడమైనది ఈ స్నేహ గ్రూపుల ద్వారా పార్లమెంట్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 'కిషోర బాలికల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయి. విద్య, ఆరోగ్యం, భద్రత, మౌలిక వసతులు వంటి కీలక అంశాలపై బాలికలు నిర్భయంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం అభినందనీయమన్నారు. ఈ గ్రూప్ ద్వారా పిల్లలకు అవేర్నర్స్ కల్పించడం కూడా జరిగింది మన జిల్లాలో ఫ్లాగ్షిప్ ప్రోగ్రాం గా చేయడంతో పాటు దేశవ్యాప్తంగాబాలికల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. బాలికలు విద్యతో పాటు ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలి." వారి ఈ సందర్భంగా పిల్లలనుద్దేశించి మాట్లాడారు.ఈ మాక్ పార్లమెంట్ ద్వారా మంచి విషయాలను నేర్చుకున్నారన్నారు. పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా ప్రస్తావించడంతో పాటు వాటి పరిష్కారాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు, ధైర్యంగా మాట్లాడే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.మాక్ పార్లమెంట్లో ప్రతిపాదించిన తీర్మానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించడాన్ని అందరినీ ఆనందాన్ని వెల్లివెరిసేల చేశారు. ఈ సందర్భంగా 'ఉల్లాస్-అమ్మకు అక్షరమాల' కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వాలంటీర్లు, లెర్నర్లను సన్మానించారు. అనంతరం వైద్య శాఖ సహకారంతో కిషోర బాలికలు, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.తదుపరి రాణి రుద్రమదేవి జిల్లా మహిళా సమాఖ్య ప్రత్యేక సాధారణ సమావేశం నిర్వహించి, మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రాం రెడ్డి, డీఎంహెచ్ఓ సాంబశివరావు, డీఈఓ రంగయ్యనాయుడు, డీడబ్ల్యూఓ రాజమణి, డీపీఎంలు, ఏపీఎంలు, సిబ్బంది, వివిధ గ్రామాల వీఓఏలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ఫోర్స్ మెరుపు దాడి

**హన్మకొండ ప్రతినిధి, మే 30 (జనం సాక్షి) :** హనుమకొండ నగరంలోని హంటర్ రోడ్లోని లోటస్ రెసిడెన్సీలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ మెరుపు దాడి నిర్వహించారు. గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న జూదానికి టాస్క్ ఫోర్స్ పోలీసులు చెక్ పెట్టి 11 మంది పేకాటరాయులను అరెస్ట్ చేసి హనుమకొండ నగరంలోని సుబేదారి పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది పట్టుబడ్డ జూదరుల నుంచి రూ.31,440 నగదు, 11 సెల్ఫోన్లు, 5 వాహనాల స్వాధీన పరుచుకోవడం జరిగింది పక్కా సమాచారంతో వల పన్ని నిందితులను పట్టుకోవడం జరిగిందని ఏసీపీ మధుసూదన్ తెలిపారు

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
31 మే 2026

# గోల్డెన్ అవర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి

- రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు బాధ్యతగా పని చేయాలి
- స్కూల్ బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించాలి
- మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి, మే 30 (జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదాల నుండి ప్రజల ప్రాణాలను కాపాడటానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, దీనిలో అన్ని శాఖల అధికారులు బాధ్యత తీసుకుని రోడ్డు భద్రత చర్యల్లో భాగస్వామ్యం అవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు సూచించారు.శనివారం కలెక్టరేట్ లో జిల్లాలోని ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవే అధికారులు, ఆర్ అండ్ బి, రైల్వే అధికారులు, ఇరిగేషన్, ఆర్టీవో, ఎడ్యుకేషన్, డిఎంహెచ్ఓ, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం సంబంధించి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా ఎస్పీ కె నరసింహతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగి ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా ప్రజలకు అవగాహన కల్పించడానికి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలలో జిల్లా యంత్రాంగం బాధ్యతగా తీసుకొని ప్రజలను, విద్యార్థులను, యువతను చైతన్యవంతం చేయాలని సూచించారు.రహదారులపై లోపాలను గుర్తించి సవరించాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను ఆదేశించారు.గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి రోడ్డు భద్రత అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.పాఠశాల, కళాశాల విద్యార్థులను భాగస్వామ్యం చేసి రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ గ్రామాలలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలని, గ్రామ శివార్లలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.స్కూల్ జోన్ లలో రూల్స్ పాటించాలని, స్కూల్ బస్సులో ఫిట్నెస్ గా ఉండాలని, ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయటం జరుగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, అన్ని కార్యాలయాల వద్ద నో హెల్మెట్ నో ఎంట్రీ అని బోర్డ్ పెట్టాలని సూచించారు.గోల్డెన్ అవర్ గురించి అవగాహన కల్పించి రోడ్డు ప్రమాద ఘటనల్లో క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించి ప్రాణాలు కాపాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్,డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డీఈవో అశోక్, ఆర్టిఓ జయప్రకాశ్ రెడ్డి, డిపిఓ యాదగిరి, డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ఆకృతి డెవలపర్స్ పై డిజిపికి ఫిర్యాదు
- ఫిర్యాదు చేసిన న్యాయవాది ఎన్. మహేష్



**భువనగిరి, మే 30 (జనం సాక్షి) :** నకిలీ సర్వే మ్యాపులు, తప్పుడు సర్వే నివేదికలు సృష్టించి ప్రజలను మోసం చేసిన ఆకృతి డెవలపర్స్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిజిపి సివి ఆనంద్ కు అడ్వకేట్ నరాల మహేష్ ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఫిర్యాదు వివరాలను విలేకరులకు వెల్లడిస్తూ భువనగిరి మున్సిపల్ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 81, 82, 89, 90 లకు సంబంధించిన హెచ్ఎండిఎ లేఔట్ అనుమతి ఎల్‌పి నెంబర్ 000400/ఎల్వో/పీఎల్జీ/హెచ్ఎండిఏ/2021 ను చూపించి ఆ అనుమతితో సంబంధం లేని సర్వే నెంబర్లు 83,88 లలో భూమిని ప్లాట్లుగా మార్చారని ఆరోపించారు. ఈ నకిలీ పత్రాలను నిజమైనవిగా నమ్మించి సుమారు 150 ప్లాట్లను అమాయకు ప్రజలకు విక్రయించారని ఆరోపించారు. ఈ విషయంలో గత సంవత్సరం జూలైలో భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ వారు ఎలాంటి క్రిమినల్ కేసు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని పేర్కొన్నారు. చట్టబద్ధమైన తన భూ హక్కులను కాపాడి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు.

## వరి కొయ్యలను కాల్చొద్దు



**సూర్యాపేట ప్రతినిధి, మే 30 (జనంసాక్షి) :** రైతులు వరి పంట కోసిన తర్వాత పొలంపై ఉన్న వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని,అందువల్ల ఎవరు వరి కొయ్యలను తగలబెట్టవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విజ్ఞప్తి చేశారు.శనివారం సూర్యాపేట మండలం కాసారాబాద్ గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టవద్దని ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నరసింహతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరికోయ్యలు తగలబెడితే భూమి సారవంతం కోల్పోతుందని, అనంతరం దుక్కి దున్నినప్పటికీ గుల్లగా మారదని, దీనివల్ల పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు.సాంద్రత పెంచుకునేందుకు అధిక ఎరువులు వాడాల్సి వస్తుందని,ఆ భారం కూడా రైతుల పైన పడుతుందని తెలిపారు.వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు, రహదారులపై వెళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు.వరి కొయ్యల వల్ల పక్కన ఉన్న చెట్లు, ఇతర విలువైన వస్తువులు పరికరాలు తగలబడే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఎట్టి పరిస్థితులలో వరి కోయ్యలను తగలబెట్ట వద్దన్నారు. రైతులు వరికొయ్యలను తగలబెట్టకుండా ఉండేందుకుగాను వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ వరి కొయ్యలను పొలం పైన తగలబెట్టడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా, భూములు సారవంతం కోల్పోతాయని, అందువల్ల ఎవరు తగలబెట్టవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్న కుమార్, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ బాలకృష్ణ, ఎడిఏ జ్ఞానేశ్వరి, ఏఓ కృష్ణ సందీప్, గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు, రెగ్యులర్ ఎంఈఓలకు పదోన్నతులు కల్పించాలి

**ముషీరాబాద్, మే 30 (జనం సాక్షి) :** పటిష్టమైన విద్యా వ్యవస్థకు పరిపాలన పర్యవేక్షణకు అత్యంత కీలకమైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ లకు పదోన్నతులు లేకపోవడం వల్ల విద్యా వ్యవస్థ పర్యవేక్షణ కొంటుపడిందని, వెంటనే గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు రెగ్యులర్ ఎంఈఓ లకు పై స్థాయి పదోన్నతులు కల్పించాలని తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు హైదరాబాద్ ఇంద్ర పార్క ధర్నా చౌక్ వద్ద టీఎస్జిహెచ్ఎంఏ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు కోదండరాం, మల్కా కొమరయ్య, శ్రీపాద రెడ్డి అరుణ్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఎస్టియు అధ్యక్షుడు సదానంద గౌడ్, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి, పలు సంఘాల నాయకులు హాజరై మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, స్టేట్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రాజా గంగారెడ్డి లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి కాలం చెల్లిన ఇంటిగ్రేటెడ్ సర్వీస్ రూల్స్ పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి అనుగుణంగా ప్రత్యేక విద్యా సేవ నిబంధనలను ప్రవేశపెట్టాలనీ కోరారు. చాలాకాలంగా నిలిచిపోయిన ప్రమోషన్లు, హెడ్మాస్టర్ ల బదిలీలు, నిర్ణీత కాలపరిమితిలోగా పూర్తి చేయాలన్నారు. ఈ డిమాండ్లు పరిష్కారం అయితే విద్యా వ్యవస్థలను ప్రధాన ఉపాధ్యాయులకే కాకుండా ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్స్ కు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఉన్న ప్రధానోపాధ్యాయులకు, సెకండరీ గ్రేడ్ టీచర్లకు ప్రయోజనం కలుగుతుందని, దాంతో పాటుగా విద్యావ్యవస్థలో చలనం వస్తుందని , ఒక సంచలనాత్మకమైన మార్పుకు దారి తీసి గుణాత్మకమైన విద్యను అందించేందుకు కారణమవుతుందన్నారు. రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్లకు అనుగుణంగా ప్రతి నాలుగు, ఐదు మండలాలకు కలిపి వికేంద్రీకృత విద్యా డివిజన్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఇంచార్జ్ సంస్కృతిని వీడి కొత్త డివిజన్లో నిర్వహించడానికి 100% పదోన్నతుల ద్వారా రెగ్యులర్ డివిజనల్ విద్యాధికారులను నియమించాలన్నారు. గత 24 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న మండల విద్యాధికారి పోస్టును మండల సాయి విద్యాధికారిగా అప్డేట్ చేసి, ఆ పోస్టుకు స్కూల్ హెడ్ మాస్టర్ కంటే ఉన్నత హోదా కల్పించాలన్నారు. విద్యాసంస్థల్లో స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ జిల్లా విద్యాశిక్షణ సంస్థలు, కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ లలో ఖాళీగా ఉన్న సీనియర్ లెక్చరర్ పోస్టులను తక్షణమే అర్హులైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులతో భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల లోకల్ బాడీ మధ్య చిచ్చుపెట్టి వారి సర్వీస్ రూల్స్ సమస్యను కోర్టు కేసుల పేరుతో



కాలయాపన చేస్తున్నారని, దశాబ్దాల కాలంగా అనుభవజ్ఞులైన ప్రధానోపాధ్యాయుల సేవలను వాడుకోకపోవడం విద్యా వ్యవస్థకు తీరని నష్టమన్నారు. ప్రభుత్వం పదోన్నతుల సమస్యల వెంటనే పరిష్కరించి విద్యావ్యవస్థను కాపాడాలని కోరారు. లేనిపక్షంలో ప్రభుత్వ బడులపై ఆధారపడిన లక్షలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని, అంతిమంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇకనైనా తక్షణమే ప్రభుత్వ స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ మహా ధర్నాలో టీఎస్ జిహెచ్ఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ గిరిధర్ గౌడ్, కోశాధికారి తుకారం, మురళీకృష్ణ, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట, మే 30 (జనంసాక్షి) :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం నుండి తుర్కపల్లి మండల కేంద్రం వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య . పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా సైకిల్ యాత్ర చేపట్టారు. ప్రజలపై పెరుగుతున్న ఇంధన భారం తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలం పరిధిలోని మల్లాపూర్, దత్తాయిపల్లి, వెంకటాపురం గ్రామాల మీదుగా తుర్కపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వలు అధికంగా ఉండటం, లారీల సమస్య, రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని, జూన్ 2వ తేదీ వరకు ఏ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కనిపిస్తే అధికారుల పై చర్యలు తప్పవన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదేశించారు. వెంటనే లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని గోదాములకు తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే హమాలీ కార్మికులను ఇతర ప్రాంతాల నుండి తుర్కపల్లి మండలానికి తరలించి ధాన్యం లోడింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. అనంతరం దత్తాయిపల్లి నుండి వెంకటాపురం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే అక్కడ మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్‌కు నాలుగు నుండి ఐదు చోట్ల లీకేజీలు ఉన్న



విషయాన్ని గుర్తించారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీమతి సీతక్క గారితో ఫోన్‌లో మాట్లాడి సమస్య తీవ్రతను వివరించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా, వృధా అవుతున్న నీటిని అరికట్టేందుకు, వెంటనే మరమ్మతుల పనులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి సీతక్క తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పర్యటన సందర్భంగా ప్రజలు తమ గ్రామాలలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## నిమ్స్‌లో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహణ



**ఖైరతాబాద్, మే 30 (జనం సాక్షి) :** ప్రపంచ అత్యవసర వైద్య దినోత్సవం సందర్భంగా నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ట్రా మా బ్లాక్‌లో శనివారం ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహిం చారు.ఈ కార్యక్రమాన్ని హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం సంయుక్తం గా నిర్వహించాయి.హైదరాబాద్ జిల్లా అగ్నిమాప క శాఖ అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఈ మాక్ డ్రిల్‌లో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వైద్యు లు, నర్సులు, సాంకేతిక సిబ్బంది, భద్రతా సిబ్బంది ఎలా స్పందించాలి, రోగులను సురక్షిత ప్రాంతాలకు ఎలా తరలించాలి, అత్యవసర పరిస్థితులను సమ ర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై ప్రదర్శన నిర్వహించారు.రోగులకు ఎటువంటి అసౌ కర్యం కలగకుండా డమ్మీ పేషెంట్ల సహాయంతో డ్రిల్ నిర్వహించినట్లు నిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ తెలిపారు. కార్యక్ర మంలో ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సునీల్తో పాటు ట్రామా బ్లాక్‌కు చెందిన వైద్య, నర్సింగ్, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన, సమన్వయ చర్యలపై సిబ్బందికి ఈ మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. హైదరాబాద్ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఈ మాక్ డ్రిల్‌లో అగ్నిప్రమాదం సంభవిం చినప్పుడు వైద్యులు, నర్సులు, సాంకేతిక సిబ్బంది, భద్రతా సిబ్బంది ఎలా స్పందించాలి, రోగులను సురక్షిత ప్రాంతాలకు ఎలా తరలించాలి, అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎలా ఎదుర్కో వాలి అనే అంశాలపై ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సునీల్తో పాటు ట్రామా బ్లాక్‌కు చెందిన వైద్య, నర్సింగ్, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన, సమన్వయ చర్యలపై సిబ్బందికి ఈ మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు.

## లబ్ధిదారుల ఇందిరమ్మ చీరలతో వీవోఏల ధర్నా

- మాడుగులపల్లిలో వివాదాస్పదంగా మారిన నిరసన ప్రదర్శన



**మాడుగులపల్లి, మే 30 (జనం సాక్షి) :** మాడుగులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వివోఏ) చేపట్టిన నిరసన దీక్ష తీవ్ర వివాదానికి దారితీస్తోంది తాము ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల వల్ల టెంటు ఖర్చులు భరించలేక, ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ చీరలతో ధర్నా స్థలాన్ని డెకరేషన్ (పందిరి) చేశామని వివోఏల మండల అధ్యక్షురాలి ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నప్పటికీ దీని వెనుక అసలు నిజం వేరే ఉందంటూ స్థానికంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి గతంలో ప్రభుత్వం పేద మహిళలకు పంపిణీ చేయడం కోసం మాడుగులపల్లి మండలానికి ఇందిరమ్మ చీరలను కేటాయించింది ఆయా గ్రామాల్లోని అర్హులైన పేద మహిళలకు ఆ చీరలను పూర్తిస్థాయిలో పంపిణీ చేయాల్సిన బాధ్యత వివోఏలపైనే ఉందిఎఅయితే, అప్పట్లో లబ్ధిదారులకు రకరకాల కారణాలు చెప్తూ పూర్తిస్థాయిలో చీరలు ఇవ్వకుండా, పెద్ద మొత్తంలో చీరలను వివోఏలు పక్కనబెట్టారనే ఆరోపణలు వస్తున్నాయిఎపేద మహిళల చేతుల్లోకి వెళ్లాల్సిన ఆ ప్రభుత్వ చీరలను తమ వద్దే దాచి ఉంచుకుని ఈరోజు వారు నిర్వహిస్తున్న ధర్నా స్థలాన్ని డెకరేషన్ చేయడానికి, ఎండ తగలకుండా పందిరిగా కట్టడానికి వాడుకోవడం గమనార్హం మాకు అందాల్సిన చీరలను అప్పట్లో స్టాక్ లేదంటూ, సాంకేతిక కారణాలు చెప్తూ ఇవ్వలేదు కానీ ఈరోజు బస్టాండ్ సెంటర్‌లో వివోఏల ధర్నా స్థలంలో వందలాది ఇందిరమ్మ చీరలు పందిరి రూపంలో ప్రత్యక్షమవ్వడం చూసి షాక్‌కు గురయ్యాం అని పలువురు గ్రామస్థులు, లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమ డిమాండ్ల కోసం నిరసన తెలిపే హక్కు ఉన్నప్పటికీ పేదలకు చెందాల్సిన ప్రభుత్వ ఆస్తులను (ఇందిరమ్మ చీరలను) లబ్ధిదారులకు ఇవ్వకుండా దాచి, ఇలా తమ స్వార్థానికి, టెంటు ఖర్చులు మిగుల్చుకోవడానికి ప్రదర్శనగా వాడుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, పేదలకు అందాల్సిన చీరలను పక్కదారి పట్టించి, వాటితో ధర్నా స్థలాన్ని అలంకరించిన వివోఏలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరపాలని, లబ్ధిదారులకు న్యాయం చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అశ్వారావుపేటలో జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత పర్యటన

**అశ్వరావుపేట, మే 30 (జనం సాక్షి) :** అశ్వారావుపేట పర్యటనలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు, తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అశ్వారావుపేటలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పనుల నాణ్యత, పురోగతి, భవనాల నమూనా మ్యాపులను పరిశీలించారు. విద్యార్థులకు భవిష్యత్తులో అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించేలా అన్ని ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాల ప్రాంగణానికి అనుసంధాన రహదారులు, అంతర్గత రోడ్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తోందన్నారు. ప్రపంచ స్థాయి విద్యను అందించి విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేసే లక్ష్యంతో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అశ్వారావుపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతి, సాదా బైనామా, భూ సర్వేలకు సంబంధించిన దరఖాస్తులు, వాటి పరిష్కార పురోగతిని తహసీల్దార్ కిషోర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్కరించి సకాలంలో సేవలు అందించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. అలాగే అశ్వారావుపేట మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించే ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలు, ఫిర్యాదులను తెలుసుకున్నారు. ప్రజల వినతులను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాల పురోగతి, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అశ్వారావుపేట మండలంలో మొత్తం 957 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 926 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అధికారులు వివరించారు. వీటిలో 123 ఇండ్లు బేస్ లెవల్‌లో, 189 ఇండ్లు రూఫ్ లెవల్‌లో, 403 ఇండ్లలో స్లాబ్ పనులు పూర్తికాగా, 200 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇంకా 31 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదని తెలిపారు. మున్సిపాలిటీ



పరిధిలో 136 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 129 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమై, 52 ఇండ్లు పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పూర్తయిన మరియు చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జూన్ 2వ తేదీన గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభం కాని ఇండ్లను వెంటనే గ్రౌండింగ్ చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా సహకారం అందిస్తూ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేయడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న విద్యా, గృహ నిర్మాణ, రెవెన్యూ సేవల కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ కిషోర్, మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, హౌసింగ్ ఏఈ మదన్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ఇండిగో నష్టం రూ.2,537 కోట్లు

**న్యూఢిల్లీ:**దేశీయ అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో, జనవరి- మార్చి త్రైమాసికానికి రూ.2,537 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ క్షీణించడం, కార్మిక చట్టంలో మార్పులు, కార్యకలాపాల నిర్వహణలో సవాళ్లు ఇందుకు కారణమయ్యాయి. 2024-25 ఇదే కాలంలో సంస్థ రూ.3,067.50 కోట్ల నికర లాభాన్ని ఆర్జించడం గమనార్హం. ఏడాది వ్యవధిలో మొత్తం ఆదాయం రూ.23,097.50 కోట్ల నుంచి 3% పెరిగి రూ.23,830.70 కోట్లకు చేరింది. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికీ ఇండిగో రూ.2,393.60 కోట్ల నష్టాన్ని చవిచూసింది. 2024-25లో రూ.7,502.50 కోట్ల నికర లాభాన్ని సంస్థ నమోదు చేసింది. అయితే గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం 6.4% పెరిగి రూ.89,513.40 కోట్లకు చేరింది. నష్టం ఎందుకంటే..: 2025-26లో విదేశీ మారకపు ద్రవ్యం రూపంలో రూ.8,100 కోట్ల నష్టం వచ్చిందని కంపెనీ తెలిపింది. 2025 డిసెంబరులో విమాన సర్వీసుల్లో ఏర్పడిన భారీ అంతరాయాల వల్ల, రూ.580 కోట్ల ప్రతికూల ప్రభావం పడిందని వెల్లడించింది. కొత్త కార్మిక చట్టాల అమలుకు సంబంధించిన వ్యయాలు రూ.1,200 కోట్లుగా నమోదయ్యాయి. '2025-26లో చాలా సవాళ్లతో కూడిన పరిస్థితిని ఎదుర్కొన్నాం. ఈ పరిణామాలే లాభదాయకతపై ప్రభావం చూపాయి. అయితే మా సీట్ల సామర్థ్యం 9.5% పెరిగింద'ని ఇండిగో ఎండీ రాహుల్ భాటియా తెలిపారు.

## దేశంలో నంబర్ వన్ 'క్రిటికల్ కేర్ ఆస్పత్రి'గా రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్

**ముంబై:**ముంబయిలోని సర్ హెచ్ఎన్ రిలయన్స్ ఫౌండేషన్ ఆస్పత్రి అరుదైన ఘనతను సాధించింది. 'టైమ్స్ ఆఫ్ ఇండియా' నిర్వహించిన ఆల్ ఇండియా క్రిటికల్ కేర్ హాస్పిటల్ ర్యాంకింగ్ సర్వే-2026లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఇది తమకు అత్యంత గర్వించదగిన క్షణమని పేర్కొంటూ రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్ ఇన్‌స్టాలో ఓ వీడియోని పోస్టు చేసింది. ఇది ప్రతి భారతీయుడికీ ప్రపంచ స్థాయి వైద్య సేవల్ని అందుబాటులో ఉంచాలనే తమ సంస్థ వ్యవస్థాపకురాలు నీతా అంబానీ గొప్ప సంకల్పం, నిబద్ధతకు దక్కిన గౌరవంగా పేర్కొంది.కేవలం క్రిటికల్ కేర్ మాత్రమే కాకుండా వైద్య రంగంలోని ప్రధాన స్పెషాలిటీల్లో కూడా తమ ఆసుపత్రి జాతీయ స్థాయిలో అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్నట్లు తెలిపింది. కార్డియాక్ సైన్సెస్, గ్యాస్ట్రో ఎంటరాలజీ, హెపటాలజీ, అంకాలజీ, న్యూరోసైన్సెస్, ఎమర్జెన్సీ అండ్‌ట్రామా, అబ్‌స్టెట్రిక్ అండ్ గైనకాలజీ, నెఫ్రాలజీ, పీడియాట్రిక్స్, యూరాలజీ తదితర ప్రముఖ స్పెషాలిటీల్లో సాధించిన అగ్రశ్రేణి ర్యాంకింగ్స్.. తమ ఆస్పత్రిలో వైద్య నిపుణత, అధునాతన సాంకేతికతకు నిదర్శనమని పేర్కొంది తమ ఆస్పత్రిలో వైద్య నిపుణత, అధునాతన సాంకేతికతకు నిదర్శనమని పేర్కొంది. . ఈ అపూర్వ విజయానికి కారణమైన తమ ఆస్పత్రిలో పనిచేసే గొప్ప వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బందితో పాటు తమపై విశ్వాసం ఉంచిన రోగులు, వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలిపింది. అందరం కలిసి దేశమంతా వైద్య ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్దామని పేర్కొంది.

## దేశంలో రికార్డు స్థాయికి నగదు వినియోగం

### రూ.500 నోట్ల వాడకం మరింత అధికం

- మనకూ వార్నిష్డ్ కరెన్సీ
- ఆర్‌బిఐ వార్షిక నివేదిక



**న్యూఢిల్లీ:**దేశంలో కరెన్సీ నోట్ల వినియోగం భారీగా పెరిగింది. రోజువారీ లావాదేవీల్లో డిజిటల్ చెల్లింపులు శరవేగంగా పెరుగుతున్నా.. సాధారణ ప్రజలు, చిన్న వ్యాపారులు నగదు లావాదేవీలకే మొగ్గుచూపుతున్నారని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వార్షిక నివేదికలో తెలిపింది. దీని వల్ల దేశ కరెన్సీ- జీడీపీ నిష్పత్తి 2024-25 నాటి 11.7% నుంచి 2025-26లో 12.1 శాతానికి పెరిగింది. మార్కెట్‌లో నకిలీ నోట్ల చలామణీ స్వల్పంగా పెరగడంతో, వాటిని అరికట్టేందుకు, నోట్ల మన్నికను పెంచేందుకు ఆర్‌బీఐ నోట్లలో కొత్త సెక్యూరిటీ ఫీచర్లతో పాటు, వార్నిష్డ్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. పలుచని, రక్షిత అల్ట్రా వయొలెట్ క్యూర్డ్ వార్నిష్ పూతపూసిన కాగితపు నోట్లు. నీటిలో తడిచినా, దుమ్ములో పడినా తొందరగా పాడవకుండా ఉంటాయి. తరచు నోట్లు పాడయి, కొత్తవి ముద్రించేందుకు అవుతున్న ఖర్చు తగ్గించేందుకు ఇవి ఉపయోగ పడతాయి. సాధారణ నోట్లతో పోలిస్తే, ఇవి 2-3 రెట్లు అధిక కాలం మన్నుతాయన్నది అంచనా. ఇందుకోసం కర్ణాటకలోని మైసూరులో ఉన్న భారతీయ రిజర్వ్ బ్యాంక్ నోట్ ముద్రణా కేంద్రంలో రూ.100 నోటుపై పరిశోధనలు సాగిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఐరోపాలోని కొన్ని దేశాలు ఇలాంటి నోట్లు వాడుతున్నాయి. 2026 మార్చికి మార్కెట్‌లో ఉన్న కరెన్సీ నోట్ల మొత్తం విలువ 11.9% పెరిగి రూ.41.24 లక్షల కోట్లకు చేరింది. చలామణీలో ఉన్న నోట్ల సంఖ్య 10.5% వృద్ధి 17.13 లక్షల కోట్లకు పెరిగింది. నాణేల విలువ 11.4% అధికమై రూ.40,814 కోట్లుగా ఉంది. మార్కెట్ నుంచి రూ.2000 నోట్లను ఉపసంహరించడంతో, రూ.500 నోటు మన నగదు వ్యవస్థకు ప్రధాన వెన్నెముకగా మారింది. మొత్తం మార్కెట్‌లో ఉన్న నోట్ల సంఖ్యలో రూ.500 నోట్ల వాటా 41.2 శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో వినియోగంలో ఉన్న రూ.500 నోట్ల సంఖ్య 6,34,458 లక్షల నుంచి 11.2% అధికమై 7,05,482 లక్షలకు చేరింది. వీటి విలువ రూ.31.72 లక్షల కోట్ల నుంచి రూ.35.27 లక్షల కోట్లకు పెరిగింది.నకిలీ నోట్లూ అధికం : నగదు చెలామణితో పాటు నకిలీ నోట్ల బెడదా పెరిగింది. దేశంలో పట్టుబడిన మొత్తం నకిలీ నోట్ల సంఖ్య 2024-25లో 2,17,396 కాగా, 2025-26లో 5.7% 2,29,746కు పెరిగింది. ఇందులో ప్రధానంగా రూ.500 నకిలీ నోట్లు 20.5% పెరిగి 1,41,907గా ఉన్నాయి. రూ.20 నకిలీ నోట్లు 253 నుంచి 47.4% అధికమై 373కు చేరాయి. రూ.200 నకిలీ నోట్లు 32,660 నుంచి 30,591కు, రూ.100 నకిలీ నోట్లు 51,069 నుంచి 45,621కు తగ్గాయి. మార్కెట్‌లో మొత్తం నకిలీ నోట్లలో 97.6% నోట్లను బ్యాంకులు విజయవంతంగా గుర్తించాయి.తగ్గిన కరెన్సీ ప్రింటింగ్ ఖర్చులు: ఆర్‌బీఐ నోట్ల ముద్రణ వ్యయాలు 2025-26లో రూ.4,875.2 కోట్లకు తగ్గాయి. 2024-25లో ఈమొత్తం రూ.6,372.8 కోట్లుగా ఉంది. ఆర్‌బీఐ కొత్త నోట్ల ముద్రణ ఆర్డర్ పరిమాణాన్ని 3.03 లక్షల నుంచి 2.81 లక్షలకు తగ్గించడమే ఇందుకు కారణం. సరికొత్త టెక్నాలజీతో కరెన్సీ నోట్లు: కరెన్సీ నోట్లను మరింత సురక్షితంగా, పరిశుభ్రంగా మార్చేందుకు ఆర్‌బీఐ సరికొత్త టెక్నాలజీని తీసుకురాబోతుంది. 2026 మధ్య నుంచి విడతల వారీగా అప్‌గ్రేడ్ చేసిన కొత్త సెక్యూరిటీ ఫీచర్లతో రూపొందించిన నోట్లను ఆర్‌బీఐ విడుదల చేయనుంది. నోట్ల ద్వారా బ్యాక్టీరియా వ్యాపించకుండా ఉండేందుకు, కరెన్సీ పేపర్‌లోనే యాంటీ-మైక్రోబియల్, యాంటీ-బ్యాక్టీరియల్ ట్రీట్‌మెంట్‌ను జోడిస్తున్నారు.
అంతర్జాతీయ లావాదేవీల్లో సీబీడీసీ పరిశీలన
2026-27లో సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) లేదా డిజిటల్ రూపాయిని అంతర్జాతీయ (క్రాస్-బోర్డర్) లావాదేవీల్లో వినియోగించేందుకు ఆర్‌బీఐ ప్రయోగాత్మక ప్రాజెక్టులను చేపట్టనుంది. డిజిటల్ అసెట్ సహకారం కోసం ఇప్పటికే సింగపూర్ మానిటరీ అథారిటీతో ఆర్‌బీఐ అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. సింగపూర్ అథారిటీ, యూఏఈ సెంట్రల్ బ్యాంక్‌లతో ద్వైపాక్షిక క్రాస్ బోర్డర్ సీబీడీసీ పైలట్ ప్రాజెక్టు నిర్వహణపై చర్చలు జరిపింది. గతేడాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డీబీటీ (ప్రత్యక్ష నగదు పంపిణీ) పథకాల్లో సీబీడీసీని విజయవంతంగా పరీక్షించిన ఆర్‌బీఐ, ఈ ఏడాది మరికొన్ని పథకాలకు, దేశీయ రిటెయిల్ రంగానికి విస్తరించనుంది. 2026 మార్చికి దేశంలో చలామణీలో ఉన్న డిజిటల్ రూపాయి విలువ రూ.771.66 కోట్లుగా ఉంది. 2025 మార్చి చివరిలో ఇది రూ.1016.46 కోట్లుగా ఉంది. సవాళ్లు ఉన్నా ఆర్థిక వ్యవస్థ పటిష్ఠం: పశ్చిమాసియా సంక్షోభం, పెరిగిన ఇంధన ధరలు, సరఫరా వ్యవస్థ అంతరాయాలు వంటి అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితులున్నా.. బలమైన ఆర్థిక మూలాలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆర్‌బీఐ నివేదిక స్పష్టం చేసింది. తగినంత ఆహార ధాన్యాల నిల్వలు ఉండటం వల్ల, ఈ ఏడాది ద్రవ్యోల్బణం అదుపులోనే ఉంటుందని అంచనా వేసింది. ఎల్‌నినో వల్ల వ్యవసాయోత్పత్తిపై ప్రభావం పడొచ్చని, అయితే ద్వితీయార్థంలో ఏర్పడే పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్ దీన్ని ప్రభావాన్ని తగ్గిస్తుందని పేర్కొంది.ఎగుమతులు, దిగుమతుల బిల్లింగ్, సెటిల్‌మెంట్ కోసం అంతర్జాతీయంగా రూపాయి వినియోగం గణనీయంగా పెరుగుతోందని ఆర్‌బీఐ వెల్లడించింది. ఇది వాణిజ్య భాగస్వామ్య దేశాలన్నింటికీ పరస్పరం ప్రయోజనకరంగా మారిందని తెలిపింది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 5.40 | ₹ 5.42 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,45,800 | ₹ 1,59,060 |
| --- | --- |
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 2,95,000

## 69% పెరిగిన ఏషియన్ పెయింట్స్ లాభం

**దిల్లీ:** ఏషియన్ పెయింట్స్, మార్చి త్రైమాసికంలో రూ.1185.49 కోట్ల ఏకకృత నికరలాభాన్ని ఆర్జించింది. 2024-25 ఇదేకాల లాభం రూ.700.83 కోట్ల కంటే ఇది 69.15% అధికం. ఇదే సమయంలో విక్రయ ఆదాయం రూ.8329.59 కోట్ల నుంచి రూ.9228.46 కోట్లకు పెరిగింది. రంగుల పరిమాణం, విలువ పరంగా కూడా సమీక్షా త్రైమాసికంలో రెండంకెల వృద్ధి సాధించడం, పారిశ్రామిక - వాహన రంగాల నుంచి గిరాకీ లభించడం ఇందుకు కారణమని సంస్థ పేర్కొంది. దేశీయ అలంకరణ విభాగంలోనూ గిరాకీ అధికంగా ఉన్నట్లు తెలిపింది. శ్రీలంక, ఈజిప్ట్, యూఏఈల్లో వృద్ధి వల్ల, అంతర్జాతీయ విక్రయాలు 11% పెరిగి రూ.888.1 కోట్లుగా నమోదయ్యాయి. వ్యయాలు కూడా 7.6% పెరిగి రూ.7829.17 కోట్లకు చేరాయి. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరంలో సంస్థ లాభం రూ.4394.69 కోట్లుగా, ఆదాయం రూ.36,307.34 కోట్లుగా నమోదయ్యాయి. తుది డివిడెండుగా రూ.23 ఇవ్వాలని కంపెనీ బోర్డు ప్రతిపాదించింది. పశ్చిమాసియా సంక్షోభ పరిణామాలు, సమీప కాల అనిశ్చితులకు కారణమవుతున్నట్లు సంస్థ ఎండీ అమిత్ పేర్కొన్నారు.

## సుకన్య సమృద్ధి యోజనతో రూ.50 లక్షలు సాధ్యమేనా?

**సురక్షితమైన పథకాల్లో అత్యధిక వడ్డీనిస్తూ, వడ్డీ ఆదాయంపై ఎలాంటి పన్నూ లేని పథకం సుకన్య సమృద్ధి యోజన ఆడపిల్లల భవిష్యత్‌కు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఆడపిల్లల భవిష్యత్ అవసరాల కోసం పెద్ద మొత్తంలో నిధి కూడబెట్టాలనుకునే తల్లిదండ్రులకు ఓ విధంగా ఈ పథకం మంచి అవకాశమనే చెప్పాలి. చక్రవడ్డీ ప్రయోజనమే దీనికి కారణం. మరి ఈ పథకం ద్వారా గరిష్ఠంగా ఎంత కార్పస్ కూడబెట్టొచ్చు? మీ లక్ష్యాలకు అనుగుణంగా నెలకు ఎంతెంత జమ చేయాలి?**



**న్యూఢిల్లీ:**అప్పుడే పుట్టిన శిశువు నుంచి పదేళ్లలోపు వయసు గల బాలికల పేరుమీద సుకన్య సమృద్ధి యోజన పథకంలో చేరొచ్చు. ఒక కుటుంబంలోని ఇద్దరు బాలికలకు ఈ పథకం వర్తిస్తుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.250 నుంచి రూ.1.50 లక్షల వరకు జమ చేయొచ్చు. ఖాతా ప్రారంభించిన నాటి నుంచి 15 ఏళ్ల వరకు డబ్బులు చెల్లించాలి. ఆ తర్వాత కూడా మీ నగదుపై వడ్డీ వస్తుంది. బాలికకు 18 ఏళ్లు నిండిన తర్వాత ఉన్నత విద్యాభ్యాసం కోసం జమ అయిన మొత్తంలో 50 శాతం ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. ఖాతా ప్రారంభించి 21 ఏళ్లు పూర్తయిన తర్వాత అసలు+ వడ్డీ మొత్తాన్ని తీసుకోవచ్చు.

**గరిష్ఠంగా ఎంత పొందొచ్చు?**

ఈ పథకంపై ప్రస్తుతం 8.2 శాతం వార్షిక వడ్డీని ప్రభుత్వం చెల్లిస్తోంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు, ఇతర ప్రభుత్వ పథకాలతో పోలిస్తే అత్యధిక వడ్డీ లభిస్తోంది. పథకంలో చేరిన తొలి ఏడాది నుంచే ఏటా నిర్ణయించిన గరిష్ఠ పరిమితి రూ.1.50 లక్షలు చొప్పున 15 ఏళ్ల పాటు జమ చేస్తే 21 ఏళ్లకు ఆ మొత్తం రూ.70 లక్షలు అవుతుంది. ఇందులో వాస్తవంలో కట్టేది రూ.22.5 లక్షలు అయితే, మిగిలిన రూ.40 లక్షలకు పైగా వడ్డీ రూపంలోనే సమకూరుతుంది. కాబట్టి, ఈ పథకంలో వీలైనంత తక్కువ వయసులో చేరడం ఉత్తమం. అప్పుడే బాలికకు యుక్త వయసు వచ్చే సరికి నగదు చేతికందుతుంది.ఏటా రూ.1.50 లక్షలు చొప్పున చెల్లించే స్తోమత అందరి తల్లిదండ్రులకూ ఉండకపోవచ్చు. అందుకే మీ వీలును బట్టి పెట్టుబడులు చేసుకుంటూ వెళ్లడం మంచిది. ఏడాదికోసారి లేదా నెలకోసారి ఈ మొత్తాన్ని ఎస్ఎస్‌వై ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. భవిష్యత్ అవసరాలకు ఎంత నిధి సరిపోతుందో లక్ష్యాన్ని నిర్దేశించుకుని, అందుకు అనుగుణంగా పెట్టుబడులు చేసుకుంటూ వెళ్లాలి. మీ పాప పేరు మీద రూ.10 లక్షలు నిధి కూడబెట్టాలనుకుంటే తొలి ఏడాది నుంచే నెలకు రూ.1800 లేదా ఏడాదికి రూ.20వేలు చొప్పున జమ చేయాలి. రూ.25 లక్షలు కావాలనుకుంటే నెలకు రూ.4,500 లేదా ఏడాదికి రూ.52 వేలు చొప్పున జమ చేసుకుంటూ వెళ్లాలి.సుకన్య సమృద్ధి యోజనతో పాటు ఇతర చిన్న మొత్తాల పొదుపు పథకాలకు ప్రతి 3 నెలలకు ప్రభుత్వం వడ్డీ రేట్లను నిర్ణయిస్తూ ఉంటుంది. పై మొత్తాలు ప్రస్తుత వడ్డీ రేటును అనుసరించి గణించ చినవి. వడ్డీ రేట్లలో మార్పులుంటే లెక్కల్లో మార్పు వస్తుంది.

**ఖాతా ఎలా తెరవాలి?**

సుకన్య సమృద్ధి యోజన ఖాతాను మీకు సమీపంలోని పోస్టాఫీసులో లేదా ప్రభుత్వ/ ప్రైవేటు బ్యాంకుల్లో తెరవొచ్చు.ఆడపిల్ల పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, తల్లిదండ్రులు/సంరక్షకుల గుర్తింపు కార్డు, పాన్ కార్డు అవసరం బాలిక, తల్లిదండ్రుల పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు ఇవ్వాలి. దరఖాస్తుతో పాటు కనీస డిపాజిట్ మొత్తం రూ.250 చెల్లించాలి.ఈ పథకంలో మదుపు చేయడం ద్వారా ఏటా రూ.1.50 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందొచ్చు.మెచ్యూరిటీ మొత్తంపైనా ఎలాంటి ఆదాయపు పన్నూ ఉండదు.

TAJGVK
TAJGVK Hotels & Resorts Limited

## తాజ్ జీవీకే ఆదాయం రూ.161 కోట్లు

**హైదరాబాద్:** ఆతిథ్య రంగంలోని తాజ్ జీవీకే హోటల్స్ అండ్ రిసార్ట్స్, మార్చి త్రైమాసికంలో రూ.161.30 కోట్ల ఆదాయం, రూ.319.75 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గ్రీన్‌వుడ్స్ ప్యాలెసెస్ అండ్ రిసార్ట్స్‌లో సంస్థ అదనంగా 2.01% వాటా కొనుగోలు చేసి, తన మొత్తం వాటాను 51 శాతానికి పెంచుకోవడంతో, సంస్థకు అనుబంధంగా మారింది. ఈ కొనుగోలు ద్వారా రూ.282.64 కోట్ల అసాధారణ లాభం తాజ్ జీవీకే కు కలిసొచ్చింది. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఆదాయం రూ.517.02 కోట్లు, నికర లాభం రూ.410.27 కోట్లుగా ఉన్నాయి. హైదరాబాద్‌లోని తాజ్ దక్కన్, చెన్నైలోని తాజ్ క్లబ్ హౌస్, తాజ్ చండీగఢ్‌లలో రూ.8.01 కోట్లతో పునరుద్ధరణ పనులు పూర్తి చేసినట్లు సంస్థ వెల్లడించింది.

## క్యాప్‌స్టన్ సర్వీసెస్ ఆదాయం రూ.216 కోట్లు

మ్యాన్‌పవర్ సొల్యూషన్ల సంస్థ క్యాప్‌స్టన్ సర్వీసెస్, మార్చి త్రైమాసికంలో రూ.216.47 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. 2024-25 ఇదే కాల ఆదాయం రూ.185.47 కోట్ల కంటే ఇది 16.71% అధికం. ఇదే సమయంలో నికరలాభం రూ. 6.05 కోట్ల నుంచి 24.3% పెరిగి రూ.7.52 కోట్లకు చేరింది. 20256- పూర్తి ఆర్థిక సంవత్సరానికి సంస్థ ఆదాయం రూ. 831.89 కోట్లుగా ఉంది. 2024-25 ఆదాయం రూ.60.23 కోట్ల కంటే ఇది 20.52% ఎక్కువ. నికరలాభం రూ.17.84 కోట్ల నుంచి 57.68% పెరిగి రూ.28.13 కోట్లుగా నమోదైంది. హోమ్ సర్వీసెస్ సేవలను ప్రారంభించినట్లు ఎండీ తెలిపారు.

KAPSTON
SERVICES LIMITED

## పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం మళ్లీ మొదటికి?

ఏ ఒప్పందమైనా అది అమెరికా కు మేలు చేసేదిగా ఉండాలని, టెహ్రాన్‌పై విధించే ఆంక్షలు, నిబంధనలపై ట్రంప్ సంతృప్తి చెందాలన్నారు. ఆ తర్వాతే అధ్యక్షుడు డీల్‌పై సంతకం చేస్తారన్నారు. ఈ సందర్భంగా ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలు కలిగి ఉండకూడదన్నారు. మరోవైపు, డీల్ విషయంపై అమెరికాతో చర్చలు కొనసాగుతున్నాయని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి తెలిపారు. ఇంకా తుది ఒప్పందం ఖరారు కాలేదన్నారు.అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కీలక వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే ఇరాన్‌తో యుద్ధం తిరిగి ప్రారంభించే సత్తా అగ్రరాజ్యానికి ఉందన్నారు. తమ ఆయుధ నిల్వలు నిండుగా ఉన్నాయన్నారు. ఇక, అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా కీలక పోస్టు పెట్టింది. పశ్చిమాసియాలో తమ దళాలు అప్రమత్తంగా ఉన్నాయని తెలిపింది. దీంతో ఏ క్షణాన ఏం జరుగుతుందో అనే ఆందోళన నెలకొంది.

## గ్రీన్‌కార్డు నిబంధనలపై అమెరికా యూటర్న్

**దరఖాస్తు దారులకు ఊరట**

వాషింగ్టన్(జనంసాక్షి):శాశ్వత నివాస హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా తమ స్వదేశాలకు తిరిగి వెళ్లాలని ఇటీవల ప్రకటించిన అమెరికా ప్రభుత్వం తాజాగా వెనక్కి తగ్గింది. ఆ నిబంధన అందరికీ వర్తించదని, దరఖాస్తును బట్టి ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాజాగా ప్రకటించింది. తాత్కాలిక వీసాలపై ఉన్నవారు గ్రీన్ కార్డ్ పొందాలంటే తమ స్వదేశంలోనే దరఖాస్తు చేసుకోవాలని గత వారం అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ప్రకటనతో హెచ్1బీ వీసాదారులు, విదేశీ విద్యార్థులు, తాత్కాలిక ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీనిపై తాజాగా డీహెచ్ఎస్ వివరణ ఇచ్చింది. ఈ నిబంధన ఎప్పట్నుంచో ఉందని, ఇమిగ్రేషన్ అధికారులకు తమ విచక్షణాధికారాన్ని గుర్తు చేయడానికే గత వారం తాము మార్గదర్శకాలు విడుదల చేశామని తెలిపింది. రఖాస్తుదారుడి పరిస్థితులు, ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ ప్రయోజనాల వంటి అంశాలను పరిశీలించి అతడు అమెరికాలో ఉండాలా, స్వదేశానికి వెళ్లాలా అనే విషయంపై ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని డీహెచ్ఎస్ తెలిపింది

## బాల్క సుమన్‌కు 14 రోజుల రిమాండ్

అరెస్ట్ చేశారు. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్‌ను నాంపల్లి కోర్టుకు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేయడానికి ముందు బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. 'నేను ఎక్కడికీ పారిపోలేదు. తెలంగాణ భవన్‌లోనే ఉన్నా. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నాపై 250కి పైగా కేసులు పెట్టారు. క్యాతనపల్లి ఎన్నిక సమయంలోనూ నన్ను జైల్లో పెట్టారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను టార్గెట్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. దానినే ప్రశ్నించా. మరోసారి నన్ను జైలుకు పంపాలని రేవంత్, వివేక్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నన్ను జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం' అని అన్నారు. బాల్క సుమన్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఆనంద్ అనే వ్యక్తి బాల్క సుమన్‌పై నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బొగ్గు గని కార్మికుల సమావేశంలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. 'సింగరేణిని తగలపెట్టండి. మిలిటెంట్ యాక్టివిటీ చేయాలి. ఆఫీస్‌లను తగలబెడదాం. నెల రోజులు జైలుకు పోయి వస్తాము' అని బాల్క సుమన్ కామెంట్లు చేసినట్లు ఆనంద్ తెలిపాడు.

## ఎంపీ అభిషేక్ బెనర్జీపై దాడి

మాట్లాడుతూ.. ఈ ఘటనకు భాజపానే కారణమని ఆరోపించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే దాడి చేశారని.. తనను చంపేందుకు ప్రయత్నించారని అన్నారు. దాడి సమయంలో పోలీసులు ఎక్కడా కనిపించలేదన్నారు. ఈ ఘటనపై న్యాయపోరాటం చేస్తానని తృణమూల్ నేత పేర్కొన్నారు.

## పాలకులే హంతకులుగా మారుతున్నారు

కోల్‌కతా(జనంసాక్షి):తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీపై దాడి జరగడంపై ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'పాలకులు హంతకులుగా మారుతున్నారు. బీజేపీకి ఇది సిగ్గుచేటు' అంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మండిపడ్డారు. 'అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెలరేగిన హింసాత్మక ఘటనల్లో బాధితుడైన సంజు కర్మాకర్ కుటుంబాన్ని పరామర్శిస్తానని ఇచ్చిన మాటకు అభిషేక్ బెనర్జీ కట్టుబట్టారు. సోనార్‌పూర్ వెళ్లారు. బీజేపీ దన్నుతో కొందరు దుండగులు మా జాతీయ ప్రధాన కార్యదర్శిపై అమానుషంగా దాడి చేశారు. అయినప్పటికీ ఆయన బీజేపీ గూండాల దాడిలో నష్టపోయిన కుటుంబానికి అండగా నిలిచారు. కనికరంతో కూడిన రాజకీయాలకూ, విద్వేషంతో కూడిన రాజకీయాలకు ఉన్న తేడా ఇదే. సువేందు హయాంలో చోటుచేసుకుంటున్న బెదిరింపులు, హింస, ప్రతీకార రాజకీయాలు మరోసారి ఇవాళ బహిర్గతమయ్యాయి' అని ఆ ట్వీట్‌లో మమత పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో భాదితులను పరామర్శించేందుకు సోనార్‌పూర్ వెళ్లిన అభిషేక్‌పై స్థానికులు రాళ్లు, కోడిగుడ్లు, చెప్పులు విసిరారు. కొందరు ఆయనపై చేయి చేసుకున్నారు. 'దొంగ' అంటూ నినాదాలు చేస్తూ దాడికి దిగారు. ఆ సమయంలో హెల్మెట్ ధరించిన అభిషేక్‌కు భద్రతా సిబ్బంది రక్షణగా నిలిచారు. కాగా, ముందస్తు ప్రణాళిక ప్రకారమే తనపై దాడి జరిపారని, తనను చంపేందుకు ప్రయత్నించారని అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. దాడి సమయంలో పోలీసులు ఎక్కడా కనిపించలేదన్నారు. తనపై జరిగిన దాడిపై న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఘటన అనంతరం ఆయనను చికిత్స నిమిత్తం కోల్‌కతాలోని ఆపోలో ఆసుపత్రిలో చేరారు.

**అభిషేక్ బెనర్జీపై దాడి హేయం:ఖర్గే**

న్యూఢిల్లీ(జనంసాక్షి):పశ్చిమ బెగాల్ సోనార్‌పూర్‌లో టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీపై శనివారం జరిగిన దాడిని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఖండించారు. రాజకీయ భేదాభిప్రాయాలున్నంత మాత్రాన హింసకు దిగడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన హింసాత్మక ఘటనల బాధితులను పరామర్శించేందుకు టీఎంసీ ఎంపీ శనివారం సోనార్‌పూర్ వెళ్లిన సందర్భంగా కొందరు కోడి గుడ్లు, రాళ్లతో దాడి చేసిన విషయం తెలిసిందే.

# ధాన్యం కొనుగోలులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- ప్రతి పైసా కేంద్రమే ఇస్తున్నా... కొనుగోళ్లలో మీకున్న ఇబ్బంది ఏంటి ?
- మంత్రి పొన్నం ప్రభాకర్ భవిష్యవాణి చెప్తున్నారా? ఎరువుల కొత్త సృష్టిస్తే ఖబర్దార్.
- మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వ్యాఖ్యలు.



**కరీంనగర్ బ్యూరో, మే 30 (జనంసాక్షి) :** ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎన్. రామచందర్ రావు విమర్శించారు. కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణుల ప్రశిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పంట కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు తో పాటు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలకు పైసలన్నీ కేంద్రమే ఇస్తున్నప్పటికీ, వడ్లను సరిగా కొనుగోలు చేయలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. స్వయంగా తానే వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకే "రైతు గోస బీజేపీ భరోసా" పేరుతో యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. అయినా ఇంకా ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండడంతో అకాల వర్షానికి రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం వద్ద పంట సేకరణ విషయంలో నిర్దిష్ట గణాంకాలు లేవని, మంత్రులే తల, తోక లేని సమాధానాలు చెబుతున్నారని, వారి వద్ద ఉన్న లెక్కలన్నీ గందరగోళంగా ఉన్నాయన్నారు. పంట కొనుగోలు చేయకుండా రైతులను గోస పెట్టడం సరికాదన్నారు. అసలు ధాన్యం కొనుగోలు పైసలన్నీ కేంద్రానివా? రాష్ట్రానివా? సమాధానం చెప్పాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుతిలీతాడు మొదలు రవాణా ఖర్చులన్నీ కేంద్రమే ఇస్తోందన్నారు. "వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి మాత్రమే చేస్తుందని, మధ్యవర్తిత్వం చేసినందుకు కేంద్రం, రాష్ట్రానికి కమీషన్ ఇస్తోందన్నారు. చేతకాని ప్రభుత్వంతో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, కొనుగోళ్లలో విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలలో యుద్ద ప్రాతిపదికన మిగిలి ఉన్న ధాన్యంను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని, అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కొనుగోలను వదిలేసి ఎరువుల గురించి ముందే మాట్లాడుతూ... భవిష్యవాణి చెప్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. కొనుగోళ్లలో వైఫల్యం చెందిన రాష్ట్ర ప్రభుత్వం తిరిగి రేపు రాబోయే కాలానికి ఎరువుల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని బదనం చేయాలని ఆలోచనతో అనవసర వ్యాఖ్యలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితులు యూరియా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత లేకుండా అన్ని ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. రైతులకు యూరియాను సక్రమంగా సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలని చూస్తే ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బోడిగే శోభ, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేని 'ర్యాంక్ ఫోర్డ్' అకాడమీని వెంటనే మూసివేయాలి: ఎస్ఎఫ్ఐ

**కరీంనగర్ టౌన్, మే 30 ( జనంసాక్షి) :** ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటర్మీడియట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్న 'ర్యాంక్ ఫోర్డ్ అకాడమీ'ని వెంటనే మూసివేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం రేకుర్తిలోని అకాడమీ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ, అకాడమీల పేరుతో కనీస ఇంటర్మీడియట్ అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా అడ్మిషన్లు చేపడుతూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రకరకాల ఆఫర్లతో విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకర్షిస్తూ, ఒక లాడ్జి కింద గదులను అద్దెకు తీసుకుని అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగిస్తున్నారని విమర్శించారు. జిల్లాలో అనుమతులు లేని ఇంటర్మీడియట్ కళాశాలలు, అకాడమీల వివరాలను వెంటనే బహిర్గతం చేయాలని, మోసపూరిత అడ్మిషన్లు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



# గౌరవ వేతనం వద్దు... జీతాలు కావాలి

**అరుణోద సాంస్కృతిక గౌరవ అధ్యక్షురాలు విమల**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 30 (జనంసాక్షి) :** వేములవాడలోని అర్బన్, రూరల్ మండలాల్లో పనిచేస్తున్న 40 మంది ఐకెపి వివోఏల సమ్మెకు శనివారం అరుణోదయ సాంస్కృతిక సంఘం రెండు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు విమల సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐకెపి వివోఏ లను పర్మినెంట్ ఉద్యోగులుగా చేసి, వారికి కనీస వేతనంగా రూ 20 వేలు ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా గత 12 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనంతో పనిచేస్తు,అధికారుల సూటిపోటి మాటలకు గురి అవుతున్నారని,కనీసం సెల్ ఫోన్ చార్జీలు కూడా ఇవ్వడం లేదన్నారు. మంత్రి సీతక్క గతంలో ప్రతిపక్ష పాత్ర పోషించిన క్రమంలో ఆమె ఐకెపి వివోఏ లకు రూ 26 వేల వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని ఆమె గుర్తు చేశారు. నేడు అధికారంలో ఉన్న సీతక్క ఐకెపి వివోఏ లకు రూ 20 వేల వేతనం చెల్లించాలని కోరారు. ఆమె వెంట రాష్ట్ర బీడీ కార్మిక సంఘ నాయకురాలు రాజేశ్వరి పాల్గొన్నారు.

# వివోఏల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

- న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి
- భారతీయ జనతా పార్టీ సంఘీభావం



**గంభీరావుపేట మే 30 (జనం సాక్షి) :** గంభీరావుపేట మండల తెలంగాణ ఐకెపి వివోఏ జాయింట్ యాక్షన్ కమిటీ సెర్ప్ పిలుపులో భాగంగా మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట మండల వివోఏలు నిరువదిక సమ్మె చేపట్టారు. నేటికీ ఐదవ రోజు చేరుకుంది. వివోఏలకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ కోడె రమేష్ ఆధ్వర్యంలో వివో ఏ లకు మద్దతు తెలిపి నిరవధిక సమ్మెలో కూర్చొని వారికి సంఘీభావం తెలిపారు. వివోఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని గొప్పలు చెప్పుకోవడం తప్ప మహిళలకు చేసింది ఏమీ లేదని అన్నారు వివోఏలకు కనీసం వేతనం 20 వేలు ఇవ్వాలి కోరారు వివోల అధ్యక్షురాలు వాసం మమత మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఎర్ పాలసీ అమలు చెయ్యాలి. అర్హత కలిగిన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలి. సాధారణ ఆరోగ్య భీమా సౌకర్యం 20లక్షలు కల్పించాలి... 58 జీవోను సవరించాలి వారి న్యాయమైన డిమాండ్ పరిష్కరించకపోతే భారతీయ జనతా పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వా న్ని హెచ్చరించారు అనంతరం వివోఏలకు మజ్జిగ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు, నర్సింలు,పత్తి స్వామి, డాక్టర్ సత్యనారాయణ, దేవేందర్, రాజు, సంఘ అధ్యక్షురాలు, వాసం మమత, ఉపాధ్యక్షురాలు, మమత, కార్యదర్శి కీర్తి, కోశాధికారి భారతి, సహాయ కార్యదర్శి ఇసులావత్ పద్మ, మంజుల, రజిత, పద్మా రెడ్డి, సంతోష, నవీన, అనిత, పద్మ వివోల సభ్యులు పాల్గొన్నారు

# శరవేగంగా నల్లచెరువులో ఎస్ఎన్డీపీ పనులు

- వరదల నివారణే లక్ష్యంగా నాలా విస్తరణ పనులు
- ప్రాజెక్టుకు అడ్డుగా 108 నిర్మాణాల గుర్తింపు
- టీడీఆర్ ప్రక్రియ వేగవంతానికి అధికారుల ఆదేశాలు
- ప్రతి శుక్రవారం ప్రత్యేక సమీక్ష నిర్వహణ



**ఉప్పల్, మే 30 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గంలోని నల్లచెరువు ప్రాంతంలో కొనసాగుతున్న స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎస్ఎన్డీపీ) పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. వర్షాకాలంలో నీటి నిల్వలు, ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు పురోగతిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్ష నిర్వహించారు.

పరిశీలన సందర్భంగా నాలా విస్తరణ, పునర్నిర్మాణ పనులకు అడ్డంకిగా మారిన 108 నిర్మాణాలను అధికారులు గుర్తించారు. ప్రాజెక్టు పనులు జాప్యం కాకుండా ఉండేందుకు సంబంధిత ఆస్తి యజమానులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

ప్రాజెక్టు కోసం భూములను కోల్పోతున్న యజమానులకు ప్రభుత్వం అందించే అభివృద్ధి హక్కుల బదిలీ (టీడీఆర్) ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. టీడీఆర్ మంజూరు వేగంగా జరిగితే భూస్వాములకు న్యాయం జరగడంతో పాటు ప్రాజెక్టు అమలులో జాప్యం ఉండదని అధికారులు పేర్కొన్నారు. ఉప్పల్, నల్లచెరువు, పరిసర కాలనీల్లో గత కొన్నేళ్లుగా భారీ వర్షాల సమయంలో నీరు నిలిచిపోవడం, రహదారులు జలమయం కావడం, కాలనీలు ముంపునకు గురికావడం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు తెలిపారు. నాలాల విస్తరణ, ఆధునికీకరణ ద్వారా వర్షపు నీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు.

పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రతి శుక్రవారం ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఆక్రమణల తొలగింపు, భూసేకరణ, టీడీఆర్ మంజూరు, నిర్మాణ పనుల పురోగతి వంటి అంశాలపై వారానికోసారి సమీక్ష చేపట్టి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నారు. ప్రాజెక్టు అమలులో భాగంగా నాలా వెడల్పు పెంపు, నీటి ప్రవాహ సామర్థ్యాన్ని మెరుగుపర్చడం, వర్షపు నీరు వేగంగా వెళ్లేలా ఆధునిక నిర్మాణ పద్ధతులను అనుసరిస్తున్నారు. దీంతో భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసినా నీరు నిల్వ కాకుండా సులభంగా ప్రవహించే అవకాశం ఏర్పడనుంది.

నల్లచెరువు ప్రాంతంలో జరుగుతున్న ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో వరదల ముప్పు గణనీయంగా తగ్గుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో నీరు నిల్వ కావడం, ఇళ్లలోకి వరద నీరు చేరడం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశముందని తెలిపారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, సురక్షిత పట్టణ వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎస్ఎన్డీపీ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. నల్లచెరువు నాలా అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత ఉప్పల్ ప్రాంత మౌలిక వసతుల అభివృద్ధికి కొత్త ఊపు లభించడంతో పాటు నగరాభివృద్ధిలో ఇది కీలక మైలురాయిగా నిలవనుందని తెలిపారు.

## కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లో

# సింగిల్ టెండర్ల రద్దుకు సీపీఐ డిమాండ్

**కరీంనగర్ టౌన్, (జనంసాక్షి):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లో యూఐడీఎఫ్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు దాఖలైన సింగిల్ టెండర్లను వెంటనే రద్దు చేసి, తిరిగి పారదర్శకంగా టెండర్లు నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

శనివారం బద్దం ఎల్లారెడ్డి భవన్లో పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు ముందు మంజూరైన రూ.50 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిర్వహించిన టెండర్లకు ఆమోదం లభించకపోవడంతో, అన్ని డివిజన్లకు ప్రాధాన్యం కల్పిస్తూ మళ్లీ టెండర్లు నిర్వహించారని తెలిపారు.

అయితే మొత్తం 87 టెండర్లలో 69 పనులకు ఒక్క బిడ్ మాత్రమే దాఖలవడం అనేక అనుమానాలకు తావిస్తోందని అన్నారు. నగర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిన నేపథ్యంలో ఇంత పెద్ద మొత్తంలో పనులకు ఒకే టెండర్ రావడం టెండర్ ప్రక్రియ పారదర్శకతపై సందేహాలు కలిగిస్తోందని పేర్కొన్నారు. పోటీ లేకపోవడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక నష్టం జరిగే అవకాశముందని, ప్రజాధనం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణంగా భారీ పనులకు పలువురు కాంట్రాక్టర్లు పోటీ పడే అవకాశం ఉన్నప్పటికీ, ఈసారి ఎక్కువ పనులకు సింగిల్ టెండర్లు మాత్రమే రావడం వెనుక కారణాలను అధికారులు సమగ్రంగా విచారించాలని డిమాండ్ చేశారు. బిడ్ ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలు అంశాలపై కార్పొరేషన్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా పాలక వర్గాలకు అనుకూలంగా కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణ లు వినిపిస్తున్నాయని అన్నారు. వెంటనే సింగిల్ టెండర్లను రద్దు చేసి, మళ్లీ పారదర్శకంగా టెండర్లు నిర్వహించాలని, లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పంజాల శ్రీనివాస్ హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, టేకు మల్ల సమ్మయ్య, న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ టు తెలంగాణ

- అక్రమ గంజాయి వ్యాపారస్తుడిపై కేసు నమోదు
- గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం
- నిందితుడు అరెస్ట్ రిమాండ్కు తరలింపు






**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)** ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని షాద్నగర్ పోలీస్ స్టేషన్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపడుతున్న ప్రత్యేక చర్యలలో భాగంగా, కె.సీతారాం, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, షాద్నగర్ ఆదేశాల మేరకు శనివారం నాడు సాయంత్రం 7 గంటల సమయంలో షాద్నగర్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి ఎలికట్ట చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నా సందర్భంలో ఒక వ్యక్తి పోలీసులను గమనించి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసు సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకొని విచారించారు. అతని వద్ద ఉన్న నీలి రంగు కవర్ను తనిఖీ చేయగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి, అతని వివరాలు సేకరించగా అతని పేరు చోటుకుమార్, తండ్రి పేరు విష్ణు దేవ్ సహాని, వయస్సు సుమారు 21 సంవత్సరాలు, కులం జనరల్, వృత్తి కూలీ పని, ప్రస్తుతం నివాసం ఎలికట్ట గ్రామం, ఫరూఖ్నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, స్వస్థలం వార్డు నెం.10, దమ్గారా పూర్వ్ గ్రామం, మొగలియా పురందహ పంచాయతీ, పూర్ణియా జిల్లా, బీహార్ రాష్ట్రం అని తెలిపాడు. నిందితుడు బ్రతుకుదెరువు మరియు కుటుంబ పోషణ నిమిత్తం సుమారు రెండు నెలల క్రితం బీహార్ రాష్ట్రం నుండి తెలంగాణకు వలస వచ్చి, ఎలికట్ట గ్రామంలో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపాడు. బీహార్లో ఉన్నప్పటి నుంచే గంజాయి సేవించే అలవాటు ఉన్న అతనికి, ఎలికట్ట గ్రామంలో నివసిస్తున్న (స్వస్థలం బీహార్ రాష్ట్రం) కి చెందిన నీరజ్ కుమార్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. నీరజ్ కుమార్ అక్రమంగా గంజాయి వ్యాపారం చేస్తున్నాడని తెలుసుకున్న నిందితుడు, అతని వద్ద నుండి తక్కువ ధరకే గంజాయిని కొనుగోలు చేసి, ఎలికట్ట గ్రామ పరిసర ప్రాంతాలలో మరియు షాద్నగర్ పరిధిలోని ఇతర కూలీలు, గంజాయి వ్యసనపరులకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ ఘటనపై షాద్నగర్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెం. 456/2026, యు/సెక్షన్ 8సి , 20(బి )(ఐఐ)(ఎ )ఎన్డిపిఎస్ యాక్ట్ -1985 కింద కేసు నమోదు చేసి కె సీతారాం, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, షాద్నగర్ ఆదేశాల మేరకు దర్యాప్తు అధికారి శ్రీకాంత్, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచి రిమండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు గంజాయి సరఫరా మూలాలు మరియు ఈ నేరానికి సంబంధించి ఇతర వ్యక్తుల ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోందనీ. ప్రజలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా, నిల్వ లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయల్-112 కు సమాచారం అందించాలని షాద్ నగర్ డీసీపీ శిరీష, ఏసిపి. లక్ష్మీ నారాయణ తెలిపారు..



- ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా స్పందన లేదని ఆవేదన
- అధికారుల తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్న బాధితులు
- క్షేత్రస్థాయి విచారణ జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి

# అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎక్కడ..?

## రోడ్డుపైనే ఇంటి నిర్మాణమంటూ స్థానికుల ఆరోపణలు



**గంభీరావుపేట, మే 30 (జనంసాక్షి):** అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ లోపం, ఫిర్యాదులపై నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు గంభీరావుపేట మండల కేంద్రంలో వినిపిస్తున్నాయి. దోసలగూడెం కాలనీలో నిర్మాణంలో ఉన్న ఓ ఇంటి విషయంలో స్థానికులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది మంజూరైన ఇందిరమ్మ ఇంటిని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, రోడ్డుకు ఆనుకుని ఎలాంటి సెట్బ్యాక్ లేకుండా నిర్మిస్తున్నారని స్థానికులు బరిగేలా నర్సింలు, పత్తిరి సతీష్ ఆరోపించారు. ఇంటి వెనుక తమ ఖాళీ స్థలాలు ఉన్నాయని, భవిష్యత్తులో తాము నిర్మాణాలు చేపట్టాలంటే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఈ విషయమై గత ఏడాది నవంబర్ 19న పంచాయతీ కార్యదర్శికి లిఖితపూర్వకంగా అభ్యంతరం తెలిపామని, నిబంధనల ప్రకారం సెట్బ్యాక్ పాటించిన తర్వాతే అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. అయినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగడంతో మరోసారి ఫిర్యాదు చేయగా తాత్కాలికంగా పనులు నిలిపివేసినట్లు తెలిపారు. తరువాత తమకు తెలియకుండా, ఒత్తిళ్ల మధ్య ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొంటూ తమ సంతకాలు తీసుకున్న పత్రాన్ని చూపించి నిర్మాణ పనులకు మళ్లీ అనుమతి ఇచ్చినట్లు పంచాయతీ అధికారులు చెప్పారని ఆరోపించారు. ఆ పత్రానికి తమకు సంబంధం లేదని పలుమార్లు చెప్పినా అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. దీంతో ఈ నెల 5, 11 తేదీల్లో జిల్లా కలెక్టర్కు ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుపై అధికారులు విచారణకు వచ్చినప్పటికీ తమకు సమాచారం ఇవ్వలేదని, అనంతరం అధికారులను కలిసి వివరణ కోరగా సరైన స్పందన లభించలేదని ఆరోపించారు. అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తమ సమస్యకు పరిష్కారం చూపాల్సిందిపోయి రాజీ ప్రయత్నాలు చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో చివరకు మీడియాను ఆశ్రయించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి, నిర్మాణ అనుమతులు, సెట్బ్యాక్ నిబంధనల అమలుపై సమగ్ర పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# పొగాకు రహిత సమాజమే లక్ష్యం

- టెలి-మానస్ 14416 సేవలను విస్తృతంగా ప్రచారం చేయాలి: కలెక్టర్
- విద్యాసంస్థల్లో టోఫీ మార్గదర్శకాల అమలుకు ఆదేశాలు
- పాఠశాలల వద్ద పొగాకు విక్రయాలపై కఠిన చర్యలు
- గుట్కా, పొగాకు ఉత్పత్తులపై ప్రత్యేక తనిఖీలకు సూచనలు



**కామారెడ్డి ప్రతినిధి, మే 30 (జనంసాక్షి):** పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి పొగాకు రహిత సమాజ నిర్మాణానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం శనివారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆయన అధ్యక్షతన నిర్వహించారు.


సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల నియంత్రణ చట్టం (కోట్పా) అమలును జిల్లాలో కట్టుదిట్టం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై పోలీసు, వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని విద్యాసంస్థల్లో టోఫీ మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయడంతో పాటు పాఠశాలల చుట్టూ 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలను పూర్తిగా నిరోధించాలని పేర్కొన్నారు.

పాఠశాలలు పునఃప్రారంభమైన వెంటనే విద్యార్థులకు పొగాకు వల్ల కలిగే అనర్థాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో 'టొబాకో మార్షల్స్' వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో పొగాకు వినియోగం, ఇతర వ్యసనాల నివారణపై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, ర్యాలీల ద్వారా అవగాహనను మరింత పెంపొందించాలని తెలిపారు.

విద్యార్థులు, యువతలో మానసిక ఒత్తిడి, పరీక్షల సమయంలో ఏర్పడే ఆందోళనలు, వ్యసనాల సమస్యలకు పరిష్కారంగా టెలి-మానస్ టోల్ఫ్రీ నంబర్ 14416 సేవలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ నంబర్ను అన్ని విద్యాసంస్థల్లో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

వ్యవసాయ శాఖ రైతులకు పొగాకు పంటలకు ప్రత్యామ్నాయంగా లాభదాయక పంటల సాగుపై అవగాహన కల్పించాలని, స్వచ్ఛంద సంస్థలు పొగాకు వ్యతిరేక ప్రచార కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ శాఖ గుట్కా, పొగరహిత పొగాకు ఉత్పత్తులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన ర్యాలీలు, ఆరోగ్య విద్యా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

పొగాకు నియంత్రణలో విద్యార్థులు, కుటుంబాలు, సమాజం భాగస్వామ్యం కావడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించవచ్చని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి రవీందర్, జిల్లా విద్యాశాఖాధికారి, పోలీసు, వ్యవసాయ, ఫుడ్ సేఫ్టీ శాఖల అధికారులు, డీపీఆర్వో, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# నర్సింగాపూర్లో ఈతవనం దగ్ధం

**పరిశీలించిన ఎక్సైజ్ ఎస్ఐ ప్రణీత్ గౌడ్**

**బోయినపల్లి, మే 30 (జనం సాక్షి) :** మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి ఈతవనం భారీగా అగ్నికి ఆహుతైంది. దీంతో గౌడ కుటుంబాలకు చెందిన పలువురు గీత కార్మికులు నష్టపోయినట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎస్ ఐ ప్రణీత్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని దగ్ధమైన ఈతవనాన్ని పరిశీలించారు. నష్టాన్ని అంచనా వేసి, ఘటనకు గల కారణాలపై విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మంద చంద్రమౌళి గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, మంద రాములు గౌడ్, మంద కిరణ్, మంద రవి, మంద సాయి తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు నెమ్మదిగా ప్రాణాలు తీసే విషం

- ఒక్కరి అలవాటు...కుటుంబమంతటికీ అనారోగ్యం.
- మెడికవర్‌లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం.
- మెడికవర్ డాక్టర్ల బృందం వెల్లడి



**కరీంనగర్ అర్బన్, మే 30 (జనంసాక్షి) :** పొగాకు వాడకం కేవలం ఒక చెడు అలవాటు మాత్రమే కాదని, అది నెమ్మదిగా మనిషి ఆరోగ్యాన్ని కబళించే ప్రమాదకర విషమని వైద్యులు హెచ్చరించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన సదస్సులో వైద్యులు పొగాకు, బీడీ, గుట్కా, తంబాకు వాడకం వల్ల కలిగే తీవ్ర ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కార్డియాలజిస్టు డాక్టర్ అనీష్ పబ్బ, జనరల్ ఫిజీషియన్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ... పొగాకు వినియోగం నేరుగా గుండె ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. బీడీ, సిగరెట్, గుట్కా వంటి అలవాట్లు రక్తనాళాలను దెబ్బతీసి గుండెపోటు, అధిక రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తాయని వివరించారు. కొంతమంది ఒత్తిడి తగ్గించుకోవడానికి లేదా సరదాగా పొగ తాగడం ప్రారంభిస్తారని, కానీ అదే తర్వాత ప్రాణాంతక అలవాటుగా మారుతుందని చెప్పారు. నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడుతున్న వారిలో అధిక శాతం మంది పొగాకు వినియోగదారులేనని తెలిపారు. ప్రస్తుతం యువతను లక్ష్యంగా చేసుకుని పొగాకు ఉత్పత్తుల తయారీ సంస్థలు ఆకర్షణీయ ప్రచారాలు నిర్వహించడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఫ్లేవర్స్ కలిపిన పొగాకు పదార్థాలు, కొత్త రూపాల్లో అందుబాటులోకి తీసుకురావడం వల్ల యువతతో పాటు చిన్నపిల్లలు కూడా వీటి వైపు ఆకర్షితులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాషన్‌గా మొదలైన పొగతాగే అలవాటు చివరికి వ్యసనంగా మారి ఆరోగ్యాన్ని, ఆర్థిక పరిస్థితిని, కుటుంబ బంధాలను దెబ్బతీస్తోందని పేర్కొన్నారు. ఒక ఇంట్లో ఒక వ్యక్తి పొగతాగితే దాని ప్రభావం అతడికే పరిమితం కాదని, కుటుంబ సభ్యులపై కూడా తీవ్రంగా పడుతుందని హెచ్చరించారు. పొగతాగే వ్యక్తి విడుదల చేసే పొగను పీల్చడం వల్ల పిల్లలు, మహిళలు, వృద్ధులు, గర్భిణులు పరోక్షంగా అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం అధికమని వెల్లడించారు. చిన్నారుల్లో శ్వాసకోశ సమస్యలు, అలెర్జీలు, ఊపిరితిత్తుల ఇబ్బందులు పెరిగే అవకాశం ఉందన్నారు. బీడీ కార్మికులు కూడా అధిక సంఖ్యలో క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడుతున్న పరిస్థితి ఆందోళనకరమని అన్నారు. చెడు అలవాట్లను జీవితంలోకి రానివ్వకుండా యువత జాగ్రత్త పడాలని, ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవాలని వైద్యులు పిలుపునిచ్చారు. మెడికవర్ సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, అబ్దుల్ వకీల్, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# పెద్దల హస్తాల్లో.. పేదల భూములు

- పేదల భూములపై ఒత్తిళ్లు తెస్తున్నారంటూ బాధితుల ఆవేదన
- పోలీసు, రెవెన్యూ వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నారనే విమర్శలు
- ఎమ్మెల్యే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి
- భూ వివాదాలపై సమగ్ర విచారణకు డిమాండ్

## ముగ్గురు కాంగ్రెస్ లీడర్ల దౌర్జన్యంపై మండిపడుతున్న గ్రామస్తులు

**మర్రిగూడ, మే 30 (జనం సాక్షి) :**
మర్రిగూడ మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు కీలక నేతల అనైతిక చర్యలు, అరాచకత్వం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. చట్టబద్ధంగా భూమి కొనుగోలు చేసుకున్న సామాన్యుల పాలిట ఈ నేతలు యమపాశంలా మారారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమకు ఏమాత్రం సంబంధం లేని భూములపై కన్నేసిన ఈ ముగ్గురు నేతలు నిజమైన పట్టాదారులను భయభ్రాంతులకు గురిచేస్తూ దౌర్జన్యపూరిత బేరసారాలకు తెరలేపారు. "ఇంద్ర" సినిమా స్టైల్‌లో భూమిని ముక్కలు చేసి పంచుకునేలా స్కెచ్ వేస్తున్నారని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆగడాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వృద్ధాప్యం, అవిటితనంతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాలను సైతం వదలకుండా ఈ నేతలు వేధిస్తున్నారు. సొంత భూమిని అమ్ముకోలేక, పోలీస్ కేసులు, రెవెన్యూ ఇబ్బందులతో సతమతమవుతున్న ఓ వృద్ధురాలి దీనస్థితి కంటతడి పెట్టిస్తోంది. "చేతులు జోడించి వేడుకుంటున్నా, నా బతుకు నన్ను బతకనివ్వండి" అంటూ ఆమె కన్నీరు పెడుతోంది. కోర్టు పరిధిలో ఉండాల్సిన సివిల్ వ్యవహారాల్లో పోలీస్, రెవెన్యూ యంత్రాంగాలను అనవసరంగా జోక్యం చేసుకునేలా ఈ నేతలు ఒత్తిడి తెస్తున్నారని తెలుస్తోంది. ప్రతినిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అధికారులను విసిగిస్తున్న వీరి తీరు సొంత పార్టీ నేతల్లోనే తీవ్ర అసహనాన్ని కలిగిస్తోంది. పేదల పక్షపాతిగా పేరుగాంచిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. "అధికారం అంటే ప్రజా సేవ అని నమ్మే రాజన్న, తన పార్టీ ముసుగులో చెలరేగుతున్న ఈ ముగ్గురు భూ స్కామ్ లీడర్ల అరాచకాలను అడ్డుకోవాలి. నిజమైన పట్టాదారులకు రక్షణ కల్పించి, అక్రమార్కులను కఠినంగా శిక్షించాలి" అని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

మండలంలో మరో నయీమ్‌గా చెలరేగుతూ, గొడవలు పెడుతూ, రెచ్చిపోతున్న యువ నేతపై బాధితులు దుమ్మెత్తి పోస్తున్నారు. పార్టీ ప్రతిష్టను కాపాడటమే కాకుండా, ప్రజల్లో విశ్వాసాన్ని నిలబెట్టాలంటే ఎమ్మెల్యే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

**ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాలు పోలీస్ స్టేషన్లలో తప్పనిసరిగా నమోదు చేయాలి**

**రౌడీ షీటర్లపై నిరంతర నిఘా.. మాల్ఖానాల క్రమబద్ధీకరణకు ఆదేశం**

**పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్ బ్యూరో, మే 30 (జనంసాక్షి):** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధి నిర్వహణ చేపట్టాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, డిజిటల్ రికార్డుల నిర్వహణ, క్షేత్రస్థాయి భద్రతా చర్యలపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

**నేపాలి, ఇతర రాష్ట్రాల కార్మికుల గుర్తింపు వివరాల నమోదు తప్పనిసరి..**

కరీంనగర్ పరిధిలో దాదాపు 1000 మంది వరకు నేపాలీలు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని, ప్రస్తుతం వారిలో కేవలం 169 మంది వివరాలు మాత్రమే నమోదయ్యాయని సిపి తెలిపారు. ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి ఇక్కడికి వచ్చి కూలీలుగా, కార్మికులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను, వారి అధికారిక గుర్తింపు కార్డుల తో సహా సంబంధిత పోలీస్ స్టేషన్లలో రికార్డు చేయాలని ఆదేశించారు. యజమానులు సైతం తమ వద్ద పనిచేసే వలస కార్మికుల వివరాలను పోలీసులకు అందించాలని సూచించారు.

**సీసీటీఎన్ఎస్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు డేటా అప్‌లోడ్**

భవిష్యత్తులో కేసుల పరిశోధన, ట్రాకింగ్, రికార్డుల పరిశీలన అంతా పూర్తిగా సీసీటీఎన్ఎస్ పైనే ఆధారపడి ఉంటుందని సిపి స్పష్టం చేశారు. అందువల్ల, పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే ప్రతి కేసు పూర్తి వివరాలను నిర్ణీత గడువులోగా ఎలాంటి ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు.

సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులు, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై స్థానిక పోలీసులు 24 గంటలూ నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. పాత నేరస్థుల ప్రవర్తనను నిశితంగా గమనిస్తూ, నగరంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

**మాల్ఖానాల సమర్థవంతమైన నిర్వహణ**

పోలీస్ స్టేషన్లలోని మాల్ఖానా (కేసులకు సంబంధించిన స్వాధీనపరుచుకున్న సొత్తు/వస్తువుల గది) నిర్వహణ అత్యంత పారదర్శకంగా, క్రమపద్ధతిలో ఉండాలని సిపి స్పష్టం చేశారు. మాల్ఖానాలోని ప్రతి వస్తువు రికార్డులలో స్పష్టంగా నమోదు కావాలని, వాటి భద్రత విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో కమిషనరేట్ పరిధిలోని ఏసీపీ, సిసిఆర్బీ శ్రీనివాస్ జి, ఇన్స్పెక్టర్ సరిలాల్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తులో వేగం పెంచాలి

**మహేశ్వరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ సీపీ తరుణ్ జోషి**

మహేశ్వరం, మే30 (జనంసాక్షి): కేసుల దర్యాప్తులో వేగవంతం పెంచాలని ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ సీపీ తరుణ్ జోషి అన్నారు. శనివారం మహేశ్వరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో నమోదు అవుతున్న వివిధ కేసుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ తరుణ్ జోషి మాట్లాడుతూ... ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో స్వీకరించాలన్నారు. నేరాల నియంత్రణతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు మరింత కృషి చేయాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం జోన్ డీసీపీ నారాయణ రెడ్డి, మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్ఐలు ప్రసాద్, రాఘవేందర్, ధనుంజయ్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 30 (జనం సాక్షి) :** వైద్యులు, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శనివారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఐఎంయూ, ఐసీయూ, ఎస్ఎన్‌సీయూ, మెటర్నిటీ వార్డుల్లో పరిశీలించి, రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై ఆరా తీశారు.రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిత్యం సమయానుసారంగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.చిన్నారితో ఉన్న మహిళతో మాట్లాడారు. ఆసుపత్రికి ఎప్పుడు వచ్చారు. పాప ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు.

ఐఎంయూ వార్డులో చికిత్స పొందుతున్న బాలుడు, బాలికతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు.ఏ అనారోగ్య సమస్యతో వచ్చారో ఆరా తీసి ఎక్కడి వరకు చదువుకున్నారు అడిగి తెలుసుకున్నారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఐటీఐలో స్వయం ఉపాధి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు. వారు పూర్తి వివరాలతో వెళ్లి కలవాలని తెలిపారు.కోర్సుల్లో ఉచిత విద్య ఉంటుందని,మంచి ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.ఇట్టి పరిశీలనలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, వైద్యులు సంతోష్, సుమన్ మోహన్ రావు, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా పాల్గొన్నారు.

# మునుగోడు యువనేతకు అంతర్జాతీయ గౌరవం

- మేగవత్ చందు నాయక్‌కు మూడు ప్రతిష్ఠాత్మక అవార్డులు
- వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, ఇంటర్నేషనల్ అవార్డు, గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక
- జూన్ 15న హైదరాబాద్‌లో అవార్డుల ప్రదానోత్సవం
- 9 ఏళ్ల సామాజిక సేవకు గుర్తింపు



**మర్రిగూడ, మే 30 (జనంసాక్షి):**
మునుగోడు నియోజకవర్గానికి చెందిన గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు మేగవత్ చందు నాయక్‌కు అంతర్జాతీ య స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. సామాజిక సేవా రంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు, ఇంటర్నేషనల్ అవార్డు, గౌరవ డాక్టరేట్ అవార్డులకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవోస్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఆకుల రమేష్ శనివారం అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్‌లో జూన్ 15న నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో చందు నాయక్‌కు ఈ మూడు అవార్డులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజకీ య, సామాజిక, సాంస్కృతిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. డాక్టర్ ఆకుల రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, 2017 నుంచి నిరంతరాయంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చందు నాయక్ విద్యార్థుల సంక్షేమం, దివ్యాంగుల సహాయం, నిరుపేద కుటుంబా లకు ఆర్థిక, వైద్య సహకారం అందించడంలో విశేష కృషి చేశారు. ముఖ్యంగా మునుగోడు నియోజకవర్గంలోని గిరిజన విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారు.

సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న చందు నాయక్ సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. ఆయనను ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేయడం గర్వకారణమని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మేగవత్ చందు నాయక్‌కు గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.




# ట్రీట్మెంట్ ప్లాంట్‌లో స్వచ్ఛత ఉద్యమం

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్వచ్ఛత పఠవార భాగంగా తెలంగాణ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో స్వచ్ఛత ఉద్యమం నిర్వహించబడింది. రసాయన శాస్త్ర విభాగం ఉద్యోగులు, అసోసియేట్లు ఈ కార్యక్రమంలో సక్రియంగా పాల్గొన్నారు. రసాయన ఎగ్జిక్యూటివ్స్‌తో పాటు 40 మందికి పైగా కార్మికులు ఈ స్వచ్ఛత ఉద్యమంలో సహకరించారు.ఈ సందర్భంలో, విభాగీయ ఉద్యోగులు మరియు కార్మికులకు స్వచ్ఛత ప్రతిజ్ఞ కూడా నిర్వహించబడింది.ప్రతి రకమైన ఉద్యోగులు వార్షికంగా 100 గంటలు, అంటే ప్రతి వారానికి 2 గంటలు, వారి విభాగీయ పని ప్రాంతాలలో స్వచ్ఛత కోసం స్వచ్ఛందంగా పనిచేయాలని అందరికి ప్రత్యేకంగా సూచించబడింది.

# ఘనంగా సిఐటియు 57వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 30 (జనంసాక్షి) :** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు 57వ ఆవిర్భావం దినోత్సవ వేడుకలలో భాగంగా మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి గుర్రం అశోక్ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఐటియు 1970 లో ఆవిర్భవించి దేశంలో అనేక రంగాల కార్మికులకు హక్కులకై పోరాటాలు చేస్తుందన్నారు. కార్మిక, కర్షకులకు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి ఎంతో మంది కార్మికులకు మేలు చేసిందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటిన తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులకు న్యాయమైన డిమాండ్ నెరవేర్చడంలో విఫలమైందన్నారు. మున్సిపల్ కార్మికులు నేటి నుండి జెండా ఎత్తడంతో తమ నిరసన ప్రారంభించడం జరిగిందని, నెల రోజుల పాటు వివిధ రూపాలలో నిరసనగా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. నెల రోజుల లోపు మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ఆలోచన చేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఆలోపు కనీస వేతనం రూ 26 వేలు, స్కిల్ వేతనాలు ఇవ్వాలని లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెకు కూడా పోవడానికి వెనకాడమన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ యూనియన్ అధ్యక్షులు సరిపెల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి దూబ్బల లచ్చయ్య, నాయకులు కీసరి శ్రీనివాస్, కావళ్ల సత్తయ్య, బొట్టు శీను, పిట్టల శంకర్, బొడ్డు శ్రీనివాస్,సుంకపాక పరశు రాములు,శంకర్, వావిలాల మమత,మనిషా,తోట శంకరవ్వ, ఎల్లవ్వ కార్మికులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

**బోయినపల్లి, మే 30 (జనం సాక్షి)** మండలంలోని దుంద్ర పల్లి గ్రామంలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై వేములవాడ డీఎస్పీ శ్రీనివాస్ శనివారం విస్తృత విచారణ జరిపారు. దుంద్రపల్లి గ్రామా సర్పంచ్ జంగం అంజయ్యను, అదే గ్రామానికి చెందిన గోలి సందీప్ రెడ్డి అనే వ్యక్తి కులం పేరుతో దూషించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సందీప్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా శనివారం సాయంత్రం డీఎస్పీ శ్రీనివాస్ దుంద్రపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఘటనకు గల కారణాలను, వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంట వేములవాడ రూరల్ సీఐ ఎం. శ్రీనివాస్, ఎస్ఐ ఎన్. రమాకాంత్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

- నగరవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు
- సుడా చైర్మన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు
- కేక్ కటింగ్, అన్నదానం, మజ్జిగ, పండ్ల పంపిణీ
- దర్గాలు, దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు



**కరీంనగర్ బ్యూరో, మే 30 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు కరీంనగర్ నగరంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరా చౌక్‌తో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. నగరంలోని దాదాపు 80 ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలు వేడుకలు నిర్వహించి మంత్రి శ్రీధర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన శ్రీధర్ బాబు ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడని అన్నారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా, మూడు పర్యాయాలు మంత్రిగా సేవలందిస్తూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రజా సేవలో తన తండ్రి శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడు శ్రీధర్ బాబని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో కాంగ్రెస్ నాయకుడు వీర దేవేందర్ ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి రాగి జావ పంపిణీ చేశారు. అంబేద్కర్ స్టేడియంలో గుడిపాటి రమణారెడ్డి ఆధ్వర్యంలో వాకర్స్ సభ్యులు వేడుకలు నిర్వహించారు. పాలిటెక్నిక్ వెటర్నరీ కళాశాల మైదానంలో స్థానిక కార్పొరేటర్ వరాల నర్సింగంతో కలిసి వెటర్నరీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టారు.

కార్పొరేటర్ పడిశెట్టి వసంత భూమయ్య ఆధ్వర్యంలో కోతిరాంపూర్ గిద్దెపెరుమాళ్ల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సీ సెల్ నాయకుడు జీడి రమేష్ ఆధ్వర్యంలో కోర్టు సర్కిల్‌లో కేక్ కట్ చేయగా, గాంధీ రోడ్డులోని వృద్ధులు, వికలాంగుల ఆశ్రమంలో అసంపల్లి వాసు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. కరీంనగర్ బస్టాండ్ ఎదుట ఎన్ఎస్‌యూఐ నాయకులు కేక్ కట్ చేసి మజ్జిగ పంపిణీ చేశారు. మైనారిటీ సెల్ నాయకులు తాజోద్దీన్ ఆధ్వర్యంలో కరీముల్లాషా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పూల చాదర్ సమర్పించారు. మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నాగుల సతీష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, మైనారిటీ వైస్ చైర్మన్ కలియుముద్దీన్ ఆధ్వర్యంలో కశ్మీర్‌గడ్డ రైతు బజార్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కూడా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆకారపు భాస్కర్ రెడ్డి, కర్ర రాజశేఖర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, చర్ల పద్మ, కొట్టే ప్రభాకర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, నిహాల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా యూఎస్‌టీ

- 600 ఫ్లడ్ రిలీఫ్ కిట్ల పంపిణీ.. సేవలకు కలెక్టర్ ప్రశంస
- సీఎస్ఆర్ కార్యక్రమాలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం
- విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధిలో భాగస్వామ్యంపై చర్చ
- భవిష్యత్తులోనూ సహకారం కొనసాగించాలని కలెక్టర్ ఆకాంక్ష



**కామారెడ్డి ప్రతినిధి, మే 30 (జనంసాక్షి) :** వరదల విపత్తు సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచి విశేష సేవలు అందించిన హైదరాబాద్‌కు చెందిన యూఎస్‌టీ సాఫ్ట్‌వేర్ సంస్థను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అభినందించారు. 2025లో కామారెడ్డి జిల్లాలో సంభవించిన వరదల సమయంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమాల కింద సంస్థ చేపట్టిన సహాయక చర్యలను గుర్తిస్తూ శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో యూఎస్‌టీ ప్రతినిధులను సన్మానించారు.

వరదల ప్రభావానికి గురైన కుటుంబాలకు యూఎస్‌టీ సంస్థ 600 డిజాస్టర్ ఫ్లడ్ రిలీఫ్ కిట్లను పంపిణీ చేసి సకాలంలో మానవతా సహాయాన్ని అందించిందని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సంస్థ స్పందించిన తీరు అనేక కుటుంబాలకు ఊరటనిచ్చిందని, సమాజ సేవ పట్ల యూఎస్‌టీకి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా యూఎస్‌టీ సీఎస్ఆర్ అంబాసడర్ తిరుమల విజయ్ కుమార్‌తో పాటు వాలంటీర్ బృంద సభ్యులు రాధికా పెరుమాళ్, షాహుల్ సయ్యద్, సురేంద్రనాథ్ తిరునగరం, బిక్షపతి ఎండ్లా చేసిన సేవలను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో సహాయక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి బాధిత కుటుంబాలకు అండగా నిలిచినందుకు వారికి ప్రశంసలు తెలిపారు. జిల్లా ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా యూఎస్‌టీ ప్రతినిధులకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

అనంతరం జరిగిన సమావేశంలో విద్య, వైద్య రంగం, డిజిటల్ మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి తదితర రంగాల్లో భవిష్యత్తులో సీఎస్ఆర్ కార్యక్రమాలను విస్తరించే అవకాశాలపై చర్చించారు. జిల్లా అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాల్లో రాబోయే సంవత్సరాల్లో కూడా యూఎస్‌టీ సంస్థ తన సహకారాన్ని కొనసాగించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కోరారు. సమాజాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి తోడ్పడే కార్యక్రమాల్లో జిల్లా పరిపాలనతో కలిసి పనిచేయాలనే ఆకాంక్షను కూడా వ్యక్తం చేశారు.

## గ్రేటర్ పరిధిలో ముగిసిన ప్రత్యేక సమ్మర్ డిస్కౌంట్ ఆఫర్

- జూన్ 1 నుంచి మెట్రో, డీలక్స్, ఏసీ బస్సుల్లో పాత చార్జీలు
- టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం వెల్లడి



హైదరాబాద్ (జనంసాక్షి) : వేసవి కాలంలో ప్రయాణికులకు ఉపశమనం కలిగించేందుకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రవేశపెట్టిన ప్రత్యేక సమ్మర్ డిస్కౌంట్ ఆఫర్ ముగిసిందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రకటించింది. మూడు నెలల (మార్చి, ఏప్రిల్, మే)పాటు ఇచ్చిన రాయితీ గడువు ముగియడంతో, జూన్ 1 నుండి మెట్రో డీలక్స్, ఏసీ బస్సుల్లో పాత చార్జీలను యథావిధిగా పునరుద్ధరిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. ఈ మార్పుపై ప్రయాణికుల్లో ఎలాంటి గందరగోళం లేకుండా టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఒక ముఖ్యమైన స్పష్టతనిచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో కొత్తగా ఎలాంటి ఛార్జీలను పెంచలేదని, కేవలం వేసవి కాలం కోసం ప్రత్యేకంగా అందించిన సమ్మర్ డిస్కౌంట్ గడువు మాత్రమే ముగిసిందని పేర్కొంది. కాబట్టి ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి సంస్థకు సహకరించాలని అధికారులు కోరారు.

తీవ్రమైన ఎండల దృష్ట్యా సామాన్య ప్రయాణికులకు సుఖవంతమైన, ఏసీ ప్రయాణాన్ని అందుబాటు ధరల్లో అందించాలనే ఉద్దేశ్యంతో టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి ఆదేశాల మేరకు ఈ సమ్మర్ ఆఫర్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మెట్రో డీలక్స్ మరియు ఈ-మెట్రో ఏసీ బస్సుల్లో ప్రయాణించే వారికి మార్చి 2026 నుండి మే 31, 2026 వరకు ఈ రాయితీలు అందుబాటులో ఉన్నాయి. మూడు నెలల పాటు కొనసాగిన సాగిన ఈ ఆఫర్ గడువు ముగియడంతో జూన్ మొదటి తేదీ నుండి రాయితీకి ముందు ఉన్న పాత టికెట్ ధరలే అమలులోకి వస్తాయి. తీవ్ర వేసవి దృష్ట్యా సామాన్య ప్రయాణికులకు సౌకర్యవంతమైన ఏసీ ప్రయాణాన్ని అందుబాటు ధరల్లో అందించాలనే ఉద్దేశ్యంతో టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి ఆదేశాల మేరకు ఈ సమ్మర్ ఆఫర్‌ను నిర్వహించడం జరిగింది. ఈ మూడు నెలల పాటు ఆఫర్‌ను సద్వినియోగం చేసుకొని ఆర్టీసీకి సహకరించిన ప్రయాణికులకు సంస్థ యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేసింది.


## డీజీపీ కార్యాలయంలో వీల్ చైర్ ర్యాంప్ ప్రారంభం



హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం (డిజిపి ఆఫీస్)కు వచ్చే దివ్యాంగుల సౌకర్యార్థం 'ఆల్ ఇండియా డిసేబుల్డ్ రైట్స్ ఫోరమ్' అధ్యక్షులు చేసిన విజ్ఞప్తి మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్ "వీల్ చైర్ ర్యాంప్" ఏర్పాటు చేపించారు. ఫోరం అధ్యక్షులు శ్రీ కొల్లి నాగేశ్వరరావు ఇటీవల డిజిపి శ్రీ సివి ఆనంద్ ను కలిసి కార్యాలయానికి వచ్చే దివ్యాంగుల కోసం వీల్ చైర్ ర్యాంప్ ను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. డిజిపి కార్యాలయంలో ర్యాంప్ లేకపోవడం వల్ల వీల్ ఛైర్లపై వచ్చే దివ్యాంగులు ఉన్నతాధికారులను కలవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆయన డిజిపి దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగుల సమస్యపై సానుకూలంగా స్పందించిన డిజిపి సి.వి. ఆనంద్.. వెంటనే కార్యాలయంలో" వీల్ చైర్ ర్యాంప్ నిర్మించాలని" సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిపి సివి ఆనంద్ ఆదేశాల మేరకు అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. కార్యాలయంలోని స్టాఫ్ లిఫ్ట్ సమీపంలో దివ్యాంగులకు అనుకూలంగా ఉండేలా నూతనంగా "వీల్ చైర్ ర్యాంప్" ను నిర్మించారు.

## కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు

- ప్రాజెక్టు మరమ్మతులపై ఎందుకీ తాత్సారం
- ప్రభుత్వం తీరుపై బండరు దత్తాత్రేయ విమర్శలు



పెద్దపల్లి, మే30 (జనంసాక్షి) : లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విమర్శించారు. ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దత్తాత్రేయ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం నీరు లేకపోవడం ఆందోళనకర విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన సాగునీటిని అందించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

# గోవా, సిక్కిం రాష్ట్రాలు భారత వైవిధ్యానికి ప్రతీకలు

- రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా
- లోక్‌భవన్‌లో ఘనంగా గోవా, సిక్కిం రాష్ట్రాలు ఆవిర్భావ వేడుకలు



హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : గోవా, సిక్కిం రాష్ట్రాలు భారత వైవిధ్యానికి ప్రతీకలనీ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. గోవా, సిక్కిం రాష్ట్రాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం లోక్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణలో నివాసముంటున్న సిక్కిం, గోవా రాష్ట్రాల ప్రజలు ఈ వేడుకలకు హాజరయ్యారు. రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, తన సతీమణి జానకి శుక్లాతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ, 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమం దేశ సమైక్యతను బలోపేతం చేస్తోందన్నారు. గోవా తన సహజ సౌందర్యం, విశిష్ట సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందగా, సిక్కిం శాంతి, ఆధ్యాత్మికత, ప్రకృతి వైభవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. దేశంలోని సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ రెండు రాష్ట్రాలు జాతీయ గౌరవాన్ని మరింత పెంచుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో నివసిస్తున్న గోవా, సిక్కిం రాష్ట్రాల ప్రజలకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రత, సామాజిక సామరస్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిక్కిం గవర్నర్ శ్రీ ఓం ప్రకాష్ మాతూర్, గోవా గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజుల సందేశాలను డిజిటల్ స్క్రీన్ పై ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి శ్రీ శశికిరణా చారి తదితరులు పాల్గొన్నారు.

### గవర్నర్‌ను కలిసిన వివిధ రంగాల ప్రముఖులు

శాసనమండలి ప్రతిపక్ష నేత శ్రీ మధుసూదనాచారి శ్రీ సిరికొండ మధుసూదనాచారి శనివారం లోక్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై గవర్నర్‌తో ఆయన చర్చించారు. అంతకుముందు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనిబాలా దేవి శనివారం లోక్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి, యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలపై గవర్నర్‌తో ఆమె చర్చించారు. కేంద్ర చలనచిత్ర ధ్రువీకరణ మండలి (సీబీఎఫ్‌సీ) సలహా మండలి సభ్యుడు డా. మొగులపల్లి ఉపేందర్ లోక్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను కలిశారు. ఈ సందర్భంగా సినీ, సాంస్కృతిక రంగాలకు సంబంధించిన అంశాలపై గవర్నర్‌తో ఆయన చర్చించారు.

## కిశోర బాలికల సాధికారతే సమాజాభివృద్ధి

- మంత్రి దనసరి సీతక్క



రంగారెడ్డి ప్రతినిధి (జనంసాక్షి) : కిశోర బాలికల సాధికారతే సమాజాభివృద్ధికి పునాది విద్య, ఆరోగ్యం, సంస్కారం జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమం శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా వారోత్స వాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బాలల మాక్ పార్లమెంట్ – స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అమ్మ మాట– అంగన్వాడీ బాటా కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లలకు యునిఫామ్ లు విధ్యారాంబ సర్టిఫికేట్లను మంత్రి చిన్నారులకు అందజేశారు. బాలల మాక్ పార్లమెంట్ – స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల బాలికలను చిన్న వయస్సు నుంచే గుర్తించి వారికి సరైన దిశానిర్దేశం చేయడం ద్వారా భవిష్యత్తులో వారు ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలు వంటి ఉన్నత స్థానాలను అధిరోహించే అవకాశాలు మెరుగుపడ తాయని తెలిపారు. సెల్‌ఫోన్‌ను వినోదం కోసమే కాకుండా జ్ఞానాన్ని పెంపొందించు కునేందుకు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేందుకు ఉపయోగించు కోవాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది కిశోర బాలికలు "స్నేహ" కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారని, వారికి సైకిల్ శిక్షణ, నాయకత్వ వికాసం, వ్యక్తిత్వాభివృద్ధి, ఆరోగ్యం, విద్య తదితర అంశాల్లో ప్రత్యేక శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాలు గత రెండు దశాబ్దాలుగా గ్రామీణాభివృద్ధి, ఆర్థిక స్వావలంబనలో విశేష సేవలందిస్తు న్నాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు బ్యాంకు రుణాలు పొంది వివిధ జీవనోపాధి కార్యక్రమాలను విజయవం తంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, సెర్ప్ సీఈఓ దివ్యదేవ రాజన్, మహిళా, శిశు, దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా, జిల్లా అదనపు కలెక్టర్ కె.కిరణ్మయి, విమెన్ కమిషన్ మెంబర్ సదాలక్ష్మి, పిడి డీఆర్డీఏ శ్రీలత, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేశ్ మోహన్, పిడి మెప్మా వెంకట నారాయణ, అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ అనిత, డిపిఎంలు, ఏపీఎంలు, జిల్లా సమాఖ్య పాలకవర్గం సభ్యులు, స్నేహ సంఘం సభ్యులు, సిడిపిఒలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారానికి తగ్గుతున్న డిమాండ్

- మరోమారు స్వల్పంగా తగ్గిన ధరలు

ముంబయి, మే 30 (జనంసాక్షి) : దేశంలో బంగారానికి డిమాండ్ భారీగా పడిపోయింది. పసిడి విక్రయాలు 70 శాతం తగ్గిపోయాయి. ఈ నేపథ్యంలో ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,57,640 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,44,500 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,18,230 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. శనివారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ. 600.. 22 క్యారెట్ల బంగారంపై రూ. 550 .. 18 క్యారెట్ల బంగారంపై రూ. 450 తగ్గింది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం 11 గంటల సమయంలో హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,57,040 రూపాయల వద్ద.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,43,950 రూపాయల వద్ద.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,17,780 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

## బాల్క సుమన్ వ్యాఖ్యలు దుర్మార్గం

- మీడియాతో ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్




హైదరాబాద్, మే30 (జనంసాక్షి) : బాల్క సుమన్ అరెస్ట్ కావడానికి కారణం ఆయన మాటలేనని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. గాంధీభవన్ లో ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడుతూ... బాల్క సుమన్ అరెస్ట్ కావడానికి ఆయన మాటలే కారణం. సుమన్ వ్యాఖ్యల వెనక కేసీఆర్ కుట్ర ఉంది. మీకు కోపం ఉంటే మాపై దాడి చేయండి. సామాన్య ప్రజలు తిరిగే రైళ్లపై మీకు ఎందుకు అంత అక్కసు. రైళ్లలో తిరిగేది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదలే. మీకు ఓట్లేయలేదని పేదలపై కోపమా?. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేనూ నిరసన కార్యక్రమాలు చేశాను. మేం ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేశాము' అని వెంకట్ అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారని బాల్క సుమన్ ఆరోపించారు. ఆయన మాటలకు కౌంటర్ గా ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ స్పందించారు. కేసీఆర్ ఒకయానికి డ్రగ్ శాఖ ఇచ్చాడు. మరొకరికి పిచ్చోడిలా వాగే శాఖ ఇచ్చాడు. సుమన్‌కి రైలు పట్టాలు కోసే శాఖ ఇచ్చాడు. బీఆర్‌ఎస్ పార్టీని ఎవరూ పట్టించుకోవడం లేదు. తెలంగాణలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించాలని కేసీఆర్ కుట్ర చేస్తున్నారు. సుమన్ లాంటి వ్యక్తులపై పీడీ యాక్ట్ పెట్టాలి' అంటూ బల్మూరి వెంకట్ ఫైర్ అయ్యారు.

## హైబ్రిడ్ విధానంలో మహానాడు విజయవంతం

### నేతలను అభినందించిన చంద్రబాబు



అమరావతి, మే30 (జనంసాక్షి) : తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించిందని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహానాడును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు విజయంపై టీడీపీ జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో మహానాడు కార్యక్రమం నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

## బిఆర్‌ఎస్ నేతలవి దుర్మార్గపు ఆలోచనలు

- అందులో భాగంగానే బాల్క వ్యాఖ్యలు
- మండిపడ్డ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

హైదరాబాద్, మే30 (జనంసాక్షి) : బీఆర్‌ఎస్ పొలిటికల్ డ్రామాలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బలయ్యాడని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. ఇటీవల కాలంలో బీఆర్‌ఎస్ నాయకులు వాడుతున్న భాష, చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. బీఆర్‌ఎస్ అగ్రనాయకత్వం అనుసరిస్తున్న రాజకీయ శైలిపై, వారి అణచివేత ధోరణిపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ.. 'బాల్క సుమన్‌తో ఎవరు మాట్లాడించారో కూడా తెలియాలి. పట్టాలు కోయాలని, దాడులు చేయాలని పిలుపునివ్వడం పూర్తిగా బీఆర్‌ఎస్ సంస్కృతి. ఇది ముమ్మాటికీ కేసీఆర్ నైజం. ఆయనకు తెలిసిన రాజకీయ నీతి ఇదే. కేసీఆర్ తనకు తెలిసిన కుటిల రాజకీయాన్నే కొడుకు కేటీఆర్‌కు నేర్పించారు. కేటీఆర్ తనకు తెలిసిన ఆ నీతినే బాల్క సుమన్‌కు నూరిపోశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ తప్పులు చేసి, దాన్ని ప్రశ్నిస్తే జై తెలంగాణ అంటారు. ఫార్ములా రేస్ నిధుల దుర్వినియోగంపై విచారణకు వెళ్తూ కూడా కేటీఆర్ జై తెలంగాణ అంటారు. తప్పులు చేసి వాటిని గొప్పగా చెప్పుకోవడం బీఆర్‌ఎస్ నేతలకే చెల్లింది. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగ సంఘాలు, చివరకు రైతులను కూడా రెచ్చగొట్టడమే ఏకైక ఎజెండాగా పెట్టుకున్న బీఆర్‌ఎస్ నాయకులు.. అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారు. సుమన్‌తో మాట్లాడించింది ఎవరో పోలీస్ అధికారులు విచారణ చేయాలని అన్నారు.

## ఉద్యమకారుల అర్హుల జాబితాను పారదర్శకంగా రూపొందిస్తాం

- జూన్ 4న అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం
- ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని సముచితంగా గౌరవించాలని నిర్ణయం



హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఛైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది. కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డిలు సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15న జీఓ జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ సచివాలయంలో మొదటి సారి నేడు సమావేశమైంది. జూన్ 4న అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని కమిటీ ఛైర్మన్ డా. కె. కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశ లలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది. ఉద్యమకారుల గుర్తింపు ప్రమాణాలు, జైలు శిక్షలు అనుభవించిన వారు, పలు పోలీస్ కేసుల నమోదు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, అడ్వకేట్లు, విద్యార్థులు, ఆర్.టి.సి కార్మికులు, సింగరేణి కార్మికులు, వారందరిని గుర్తించి, సముచితంగా గౌరవించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం, అలాగే వారి సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరఫున తగిన గౌరవం, గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాచార సేకరణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జి.ఎ.డి కార్యదర్శి రఘునందన్ రావు, జి.ఎ.డి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370